

**భోగాపురం**
**ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు**

భోగాపురంలో రూ. 4,592 కోట్ల వ్యయంతో నిర్మించనున్న "అంతర్జాతీయ విమానాశ్రయానికి" నేడు శంకుస్థాపన చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త





**భోగాపురం**
**ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు**

విశాఖపట్నంలో రూ. 21,844 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వైజాగ్ టెక్ పార్క్ లిమిటెడ్ (అదానీ గ్రూప్), విజయనగరం జిల్లాలో రూ.194.40 కోట్ల వ్యయంతో చేపట్టనున్న తారక రామ తీర్థ సాగరం ప్రాజెక్టు పనులకు, చింతపల్లి వద్ద రూ. 23.73 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు కూడా నేడు శంకుస్థాపన..



epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 92, పేజీలు : 12 వెల : 6.50


" విశాఖపట్నం, రాష్ట్రంలో అతి పెద్ద నగరమే కాకుండా అందరికీ ఆమోదయోగ్యమైన నగరం.. ఉత్తరాంధ్ర రూపు రేఖలు మార్చాలని మన ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోంది.. ఒక్క ఉత్తరాంధ్రలోనే కాదు, ఈరోజు రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసినా, ఏ గ్రామం తీసుకున్నా గతంలో ఎన్నడూ చూడని విధంగా అభివృద్ధి కనిపిస్తోంది.. - మీ ముఖ్యమంత్రి

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ..

# భోగాపురం
# ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**

విజయ నగరం జిల్లా "భోగాపురం వద్ద రూ. 4,592 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి" నేడు శంకుస్థాపన చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చి, సమగ్రాభివృద్ధికి బాటలు వేసే విధంగా..
విశాఖపట్నంలో రూ. 21,844 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వైజాగ్ టెక్ పార్కు లిమిటెడ్ (అదానీ గ్రూప్), విజయనగరం జిల్లాలో రూ.194.40 కోట్ల వ్యయంతో చేపట్టనున్న తారక రామ తీర్థ సాగరం ప్రాజెక్టు పనులకు, చింతపల్లి వద్ద రూ. 23.73 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు కూడా నేడు శంకుస్థాపన..

### భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం

రూ. 4,592 కోట్ల వ్యయంతో 2,203 ఎకరాల విస్తీర్ణంలో 36 నెలల్లో నిర్మాణం.. ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణించేందుకు వీలు.. పెరుగుతున్న ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా ఏడాదికి 1.8 కోట్ల మంది ప్రయాణించే విధంగా దశల వారీగా సౌకర్యాల విస్తరణ..

### రూ. 21,844 కోట్లతో వైజాగ్ టెక్ పార్కు లిమిటెడ్ (అదానీ గ్రూప్)

అదానీ గ్రూపు ఆధ్వర్యంలో రూ. 14,634 కోట్లతో మధురవాడలో 200 మెగావాట్ల ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్, టెక్నాలజీ/బిజినెస్ పార్కు ఏర్పాటు.. త్వరలో రూ. 7,210 కోట్లతో కాపులుప్పాడలో మరో 100 మెగావాట్ల ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్, టెక్నాలజీ/బిజినెస్ పార్కుల అభివృద్ధి.. తద్వారా 39,815 మందికి ప్రత్యక్షంగా, 10,610 మందికి పరోక్షంగా ఉపాధి..

### తారక రామ తీర్థ సాగరం ప్రాజెక్టు

విజయనగరం జిల్లా పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండలాల్లోని 49 గ్రామాల ప్రజలకు త్రాగునీరు.. 24,710 ఎకరాలకు సాగునీటితో పాటు భోగాపురం ఎయిర్‌పోర్టుకు అవసరమైన నీరు అందించడమే లక్ష్యంగా రూ. 194.40 కోట్ల వ్యయంతో తారక రామ తీర్థ సాగరం ప్రాజెక్టు పనులు.. డిసెంబరు 2024 నాటికి పనులు పూర్తి చేసేలా చర్యలు..

### చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్

విజయనగరం జిల్లాలోని వేలాది మంది మత్స్యకారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మేలు చేస్తూ పూసపాటిరేగ మండలం చింతపల్లి సముద్ర తీరంలో రూ. 23.73 కోట్ల వ్యయంతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం.. అన్ని కాలాల్లో సముద్రంలో సులువుగా చేపలు వేటాడేందుకు వెసులుబాటు, తుఫాను/విపత్తు సమయాల్లో సురక్షితంగా ఒడ్డుకు చేరేందుకు, అలల తాకిడికి పడవలు దెబ్బతినకుండా లంగరు వేసే సదుపాయం.. పెరగనున్న మత్స్యకారుల ఆదాయం..

## భోగాపురం ఎయిర్‌పోర్టు విశేషాలు..

- భూ సేకరణ, టెండరు ప్రక్రియ పూర్తి చేసి ఎన్‌వోసీ, పర్మిషన్‌లు తీసుకొచ్చి ఎన్‌జీటీ, హైకోర్టు, సుప్రీంకోర్టులలో న్యాయ వివాదాలు పరిష్కరించి భోగాపురం ఎయిర్ పోర్టు పనుల ప్రారంభానికి సర్వం సిద్ధం..
- పీపీపీ విధానంలో నిర్మించే విధంగా జీఎంఆర్ గ్రూపుతో ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపీఏడీసీఎల్) ఒప్పందం..
- ప్రయాణీకుల సౌకర్యార్థం అత్యంత ఆధునికంగా ట్రంపెట్ నిర్మాణం.. ఇటు విశాఖ, అటు శ్రీకాకుళం నుంచి వచ్చే ప్రయాణీకులు రోడ్డు దాటే అవసరం లేకుండా నేరుగా విమానాశ్రయ టెర్మినల్‌కు చేరుకునేలా అనుసంధానం..
- అంతర్జాతీయ ఎగ్జిమ్ గేట్ వే ఏర్పాటుకు వీలుగా కార్గో టెర్మినల్, లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్.. తొలి దశలో 5,000 చ.మీ. విస్తీర్ణంలో దేశీయ, అంతర్జాతీయ కార్గో టెర్మినల్ అభివృద్ధి..
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రన్‌వే, కమర్షియల్ ఎయిర్ క్రాఫ్ట్ అప్రాన్, ప్యాసింజర్ టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అండ్ టెక్నికల్ బిల్డింగ్, కార్గో బిల్డింగ్, మురుగు నీటి శుద్ధి ప్లాంట్..
- 16వ నంబర్ జాతీయ రహదారిని అనుసంధానిస్తూ రోడ్డు నిర్మాణం, కమర్షియల్ డెవలప్‌మెంట్ ఏరియా, కమర్షియల్ అప్రోచ్ రోడ్, సోలార్ ప్యానెల్స్ ఏరియా, ఏవియేషన్ అకాడమీ, మెయింటెనెన్స్ రిపేర్ అండ్ ఓవర్ హాలింగ్ సౌకర్యాలు..
- విశాఖపట్నం-భోగాపురం మధ్య రూ. 6,300 కోట్లతో 55 కిలోమీటర్ల మేర 6 లేన్ల రహదారి నిర్మాణం.. రెండువైపులా సర్వీసు రోడ్లు..
- ఎయిర్ పోర్టుకు నీటి వసతి కల్పించడానికి రూ.194.40 కోట్ల వ్యయంతో తారక రామ తీర్థ సాగరం..
- రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌గా మారనున్న భోగాపురం విమానాశ్రయం.. ఉత్తరాంధ్ర పర్యాటక అభివృద్ధిలో కీలక పాత్ర..
- ఎయిర్ పోర్టు నిర్మాణ సమయంలో 5 వేల మందికి, సేవలు ప్రారంభం అయిన తర్వాత 10 వేల మందికి ప్రత్యక్షంగా, 80 వేల మందికి పరోక్షంగా ఉపాధి.. పర్యాటక అభివృద్ధి, ఇతర పెట్టుబడుల ద్వారా మరో 5 లక్షల మందికి ఉపాధి..
- ఉత్తరాంధ్రకు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలతో రవాణా సౌకర్యాలు పెరిగి ఈ ప్రాంతంలోని పరిశ్రమలు, సేవా రంగాల అభివృద్ధికి మేలు.. తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి లబ్ధి..

**ఎయిర్ పోర్టు నిర్వాసితులకు పునరావాసం:**

- విమానాశ్రయం కోసం స్వచ్ఛందంగా ఇళ్ళను ఖాళీ చేసిన 4 గ్రామాల్లోని నిర్వాసిత కుటుంబాలకు రూ.77 కోట్లతో పునరావాసం.. మన ప్రభుత్వ హయాంలోనే ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసి వసతి కల్పించడం కూడా ఇప్పటికే జరిగింది..



## అదానీ డేటా సెంటర్..

- డేటా హబ్‌తో గణనీయంగా పెరగనున్న డేటా స్పీడ్.. సింగపూరు నుండి విశాఖపట్నం వరకు సముద్ర సబ్ మెరైన్ కేబుల్ ఏర్పాటు.. తద్వారా ఇంటర్నెట్ బ్యాండ్ విడ్త్ 5 రెట్లు పెరిగి భవిష్యత్తులో ఈ ప్రాంతంలో మరిన్ని ఐటి సంస్థలు ఏర్పాటు చేసేందుకు అవకాశం..
- విశాఖలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఐటీ, ఐటీ అనుబంధ సేవల వృద్ధి, భారీ స్థాయిలో హైటెక్ ఉద్యోగాల కల్పనకు సానుకూల వాతావరణం, విశ్వసనీయమైన డేటా భద్రత, సేవల ఖర్చులలో తగ్గుదల..
- అధునాతన టెక్ కంపెనీలు విశాఖపట్నంను ఎంచుకునే వీలు.. తద్వారా ఐటీ రంగంలో పెరగనున్న ఆర్థిక కార్యకలాపాలు..
- డేటా సెంటర్‌కు అనుబంధంగా ఏర్పాటు కానున్న స్కిల్ యూనివర్సిటీ, స్కిల్ సెంటర్‌ల ద్వారా యువతలో నైపుణ్యాల పెంపుకు మరింత ఊతం.. బిజినెస్ పార్క్, రిక్రియేషన్ సెంటర్ల ద్వారా మారనున్న ఉద్యోగుల జీవన శైలి..

శ్రీ. గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమలు, మౌలిక వసతులు, పెట్టుబడులు, వాణిజ్యం మరియు ఐటీ శాఖా మాత్యులు

గమనిక: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 3 మే, 2023 నాడు ఉదయం 10 గంటలకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి, మధ్యాహ్నం 2 గంటలకు వైజాగ్ టెక్ పార్క్ లిమిటెడ్‌కు శంకుస్థాపన చేస్తారు.. ఈ కార్యక్రమాలను అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



మంగళవారం మాల్దీవులలో అధ్యక్షుడు ఇబ్రహీం మహమ్మద్‌సోలికి గస్తీ నౌకలను అందజేసిన కార్యక్రమంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్

# ఉత్తరాంధ్రను 'ఉత్తమ ఆంధ్ర' చేస్తాం

>> కొద్ది రోజుల కిందట స్థాపన చేశారు దీనివలన పారాదీప్ నుంచి విశాఖపట్నం వరకు ఉన్న తీరం అంతా అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు ఈ పోర్టు వలన వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని ఆయన తెలియజేశారు. రెండున్నర సంవత్సరాలలో మూలపేట పోర్టు ను పూర్తి చేయగలిగితే శ్రీకాకుళం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. 3,500 కోట్ల రూపాయలతో నిర్మించనున్న భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ 2025 సెప్టెంబర్ నాటికి పూర్తి అవుతుందని వీటి వలన వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అమర్నాథ్ పేర్కొన్నారు. అదేవిధంగా విశాఖపట్నం నుంచి భోగాపురం వరకు 6500కోట్ల రూపాయలతో అరులైన్ల రహదారిగాని నిర్మించడానికి నితిన్ గట్కరి అంగీకరించారని దీనికి సంబంధించి 1200 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని అమర్నాథ్ చెప్పారు.ఈరోడ్డు నిర్మాణం పూర్తయితే విశాఖపట్నం విజయనగరం, ట్విన్ సిటీలుగా మారనున్నాయని ఆయన చెప్పారు. కాగా విశాఖ ఐటీ సెజ్‌లోని వైజాగ్ టెక్ పార్కు ఐటీ పార్క్, రిక్రియేషన్ సెంటర్, స్కిల్ యూనివర్సిటీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేయనున్నారని ఇవన్నీ అందుబాటులోకి వస్తే విశాఖ నగరం దేశంలోనే ఆర్థికంగా అగ్రస్థానంలో నిలుస్తుందని అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు ఎలక్ట్రానిక్ మనుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో ఉన్న మన రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ అండ్ ఐటీ క్లస్టర్లలో 64సంస్థలు ఎంఒయూలు జరిగాయని అని చెప్పారు. త్వరలోనే రానున్న వివిధ పరిశ్రమల ద్వారా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అమర్నాథ్ వివరించారు.

**సినిమాలో సూపర్‌స్టార్ అయినా రాజకీయాల్లోకి వస్తే విమర్శలు ఎదుర్కోవాలి:** సూపర్‌స్టార్ రజనీకాంత్ చంద్రబాబు నాయుడు కలయిక నేపథ్యంలో వస్తున్న విమర్శలు ప్రతి విమర్శలపై అమర్నాథ్ స్పందిస్తూ సినిమాల్లో సూపర్ స్టార్ అయినా రాజకీయాలకు వస్తే విమర్శలు భరించాలని అది సాధ్యంకాకనే రజనీకాంత్ రాజకీయాల్లోంచి వెనక్కి వెళ్లారన్నారు. 1995వైస్రాయ్ ఘటనలో రజనీకాంత్ పాత్ర ఉంది కాబట్టే అతనిపై చర్చ జరుగుతోందని ఈ విషయంలో వైసీపీ నాయకులు మాట్లాడినవన్నీ వాస్తవాలేనని స్పష్టం చేశారు.

# గిరిజన సంక్షేమమే లక్ష్యం

>> ఇచ్చినట్లు తెలిపారు.గ్రామ వాలంటీర్లుగా అవకాశం కల్పించామన్నారు.36 షెడ్యూల్డు మండలాల్లో పాఠశాలలు,హాస్టళ్ళను నాడు,నేడు కింద అంశాల్లో 10 అంశాల్లో మెరుగుపరుస్తున్నామన్నారు.నాడు,నేడు కార్యక్రమాలకు తగిన సహకారాన్ని అందించవలసిందిగా కేంద్రాన్ని కోరామన్నారు,గిరిజన ప్రాంతాల్లో టవర్ల మ్యాపింగ్ జాగ్రత్తగా చేయాలని సమావేశానికి హాజరైన టెలికాం అధికారులకు సీఎం ఆదేశాలు తెలిపారు,గిరిజన ప్రాంతాల్లో సమాచార సాంకేతిక వ్యవస్థ బాగా మెరుగుపడాలన్నారు. దాదాపు 400వందల టవర్లు ద్వారా 900 గ్రామాలకు టెలికాం సౌకర్యం కల్పిస్తున్నామని అధికారులు ఈ సమావేశంలో సీఎంకు తెలిపారు.సమగ్రంగా ఇంటర్నెట్, మొబైల్ టెలికాం సదుపాయం సౌకర్యం కల్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు.దీనిపై ఒక ప్రణాళిక రూపొందించి,ఆ మేరకు కేంద్ర సహకారాన్ని కోరాలని సీఎం జగన్ అన్నారు.గిరిజన గ్రామాలన్నింటికి ఇంటర్నెట్, మొబైల్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామ సచివాలయాలు ఉన్న ప్రతి చోట కుడా పోస్టాఫీసు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, ఆ మేరకు మ్యాపింగ్ చేసుకుని, మిగిలిన పోస్ట్ ఆఫీసులు తెరచేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలన్నారు.గిరిజనుల్లో చాలా మంది పిల్లలకు ఆధార్ లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకుని వచ్చారు.ట్రైబల్ ప్రాంతాల్లోని అన్ని గ్రామ సచివాలయాలను ఆధార్ కేంద్రాలుగా గుర్తించే విధంగా కేంద్రాన్ని కోరాలన్నారు. అందుకు అనుగుణంగా కేంద్రంతో సంప్రదింపులు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మావోయిస్టు కార్యకలపాలు,ఇతరంశాలపై సీఎం జగన్మోహనరెడ్డి ప్రత్యేక డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి నుంచి సమాచారాన్ని తీసుకుంటున్నారు. రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలపాలు తగ్గినట్లు డీజీపీ సీఎం జగన్‌కు వివరించినట్లు సమాచారం. సాయుధ మావోయిస్టుల బలం సుమారు 50కి పరిమితమైందని వివరించినట్లు సమాచారం. మావోయిస్టు దళాల వైపు గిరిజనులు ప్రభావితం కాకుండా వారికి అన్ని మౌలిక వసతులు కల్పించాలని సీఎం సూచించారు. ప్రస్తుతం శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్టణం,తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి జిల్లాలకే పరిమితమైందని పోలీసు వర్గాల ద్వారా సీఎం జగన్ తెలుసుకున్నారు.గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నట్లు వివరించారు.వారికి అవసరమైన సేవలు గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా గడప వద్దకే సేవలు అందుతున్నాయన్నారు.ప్రభుత్వం అందజేసిన ఆర్వోఎఫ్‌ఆర్ పట్టాల కార్యక్రమం గిరిజనులను విశేషంగా ప్రభావితం చేసిందని పోలీసు వర్గాలు సీఎంకు తెలిపారు. దీంతో మావోయిస్టు రిక్రూట్‌మెంట్లు తగ్గాయన్నారు.గిరిజన యువత మావోయిస్టు ప్రభావితం కావడం లేదన్నారు.ప్రజలకు మనం సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను కచ్చితంగా అందిస్తే మంచి ఫలితాలను సాధిస్తామని సీఎం తెలిపారు.గిరిజన శివారు ప్రాంతాలకు వరకు పటిష్టమైన రోడ్ల నిర్మాణం జరగాలన్నారు. పటిష్టమైన రవాణా సదుపాయం అందుబాటులోకి రావాలన్నారు.గిరిజన ప్రాంతాల్లో పౌష్టికాహారలోపం ఉన్న పిల్లలకు,తల్లులకు కచ్చితంగా సంపూర్ణ పోషణ్ కార్యక్రమంతో పాటు ఎంపిక చేసిన ప్రాంతాల్లో సంపూర్ణ ప్లస్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు.గిరిజన ప్రాంతాల ప్రయోజనాలతో ప్రత్యేక గిరిజన విశ్వ విద్యాలయం,అత్యాధునీక ఆస్పత్రులు అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.



న్యూఢిల్లీలో స్పీకర్ ఓంబిర్లాకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేస్తున్న ఎంపి విజయసాయిరెడ్డి

# స్పీకర్ ఓంబిర్లాతో ఎంపి విజయసాయి భేటీ

**విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త:** లోకసభ స్పీకర్ ఓంబిర్లాను వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు వి.విజయసాయిరెడ్డి పార్లమెంట్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రతిమను స్పీకర్‌కు అందజేశారు.

# గుజరాత్ హైకోర్టు షాక్

>>మాత్రమే తుది ఉత్తర్వులు జారీచేస్తామని చెపుతూ వేసవి సెలవుల అనంతరం విచారణచేస్తామని, మే 8 నుంచి జూన్‌మూడో తేదీలోపు విచారణ జరుపుతామని వెల్లడించారు. వాయనాడు పార్లమెంటరీ నియోజకవర్గంఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్‌గాంధీ కోలార్‌లోని ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతూ దొంగలందరూ మోడీ ఇంటిపేరుతోనే ఉంటారేమో నాకు అర్థం కావడంలేదని చేసిన వ్యాఖ్యలపై పూర్ణేష్‌మోడీ అనే గుజరాత్ నేత సూరత్‌కోర్టులో దాఖలుచేసారు. ఐపిసి 499, 500 సెక్షన్ల ప్రకారం క్రిమినల్‌పరువునష్టం కింద కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడింది. రెండేళ్ల జైలుశిక్ష తీర్పుతో ఆయన పార్లమెంటు సభ్యుడిగా అనర్హత పొందారు. అలాగే రాహుల్ గాంధీ ఢిల్లీలోని తన అధికారిక నివాసాన్ని కూడా ఖాళీచేసారు. అంతకుముందు విచారణలో గాంధీ తరపు న్యాయవాది రెండేళ్ల జైలుశిక్ష అనేది బెయిలబుల్ కేసు అని వాదించారు. పిటిషనర్‌వాదనలు తీవ్రస్థాయినేరం ఉన్నవి కావని, నైతికవిలువలను దిగజార్చేదిగాఎంతమాత్రం లేదని, స్టే ఉత్తర్వులు ఇవ్వకపోవడం వల్లనే గాంధీపై అనర్హత వేటువేసారని వాదించారు. దిగువకోర్టు శిక్షతీర్పుపై జిల్లాకోర్టులో అప్పీలుచేసిన రాహుల్ తరపు న్యాయవాది వాదనలు విన్న జిల్లాకోర్టు బెయిల్ మంజూరుచేస్తూ శిక్షపై స్టే మంజూరుకు తిరస్కరించింది.గత బుధవారంరోజు ఈ బెంచ్‌పై పిటిషన్ విచారణకు రావడంతో గుజరాత్ హైకోర్టు జస్టిస్ గీతాగోపి ఈ కేసు విచారణనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అత్యవసర విచారణకోసం ఆమె బెంచ్‌ముందుకురాగా ఆమె విచారణనుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఈ కేసును జస్టిస్ ప్రచ్ఛక్‌కు బదలీ చేసారు.

# సిఎం జగన్‌తో బాలినేని భేటీ

>>సమాచారం. తాను పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించేది లేదని, మీతోనే ఉంటానని బాలినేని సీఎంతో చెప్పినట్లు సమాచారం.ఆయన ప్రాంతీయ కోఆర్డినేటర్ బాధ్య తల్లో కొనసాగాలని సీఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం.గంట వరకు బాలినేనితో సీఎం జగన్ మాట్లాడినట్లు సమాచారం. సీఎం జగన్‌తో భేటీ అనంతరం బాలినేని మీడియాను కలవకుండానే వెళ్లిపోయారు.

# పవార్ గుడ్‌బై

>> సిద్ధమవుతున్నారన్న ఊహాగానాల మధ్య అధినేత ఈ ప్రకటన చేయడం గమనార్హం. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌లో కొనసాగిన శరద్‌పవార్, ఆ పార్టీకి సోనియా నాయకురాలిగా ఎన్నిక కావడాన్ని నిరసిస్తూ 1999లో రాజీనామా చేశారు. సోనియా విదేశీయతను ఆ సందర్భంగా పవార్ ప్రస్తావించారు. ఓ విదేశీయురాలు పార్టీకి ఎలా నాయకత్వం వహిస్తారని ఆయన విమర్శించారు. తనతో ఏకీభవించిన పిఎ సంగ్మా, తారీఖ్ అన్వర్లతో కలిసి అదే యేడాది ఎన్‌సిపిని స్థాపించారు. ఎన్‌సిపికి ఆయన వ్యవస్థాపక అధ్యక్షుడు. ప్రస్తుతం మహారాష్ట్ర రాజకీయాల్లో 'మహా వికాస్ అఘాడీ కూటమి'ని నడపడంలో పవార్‌దే కీలకపాత్ర. అయితే, ఇటీవల అదానీ విషయంలో పవార్‌చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షాల్లో ఆయన పట్ల అనుమానాలను పెంచాయి. అదానీకి మేలు చేసేలా కేంద్రం వ్యవహరిస్తోందన్న అంశంలో ప్రతిపక్షాలపోరాటాన్ని నీరుకార్చే విధంగా పవార్ వ్యాఖ్యలున్నాయన్న విమర్శలొచ్చాయి.

# భద్రతపై అనుమానాలేనా!?

>> : ప్రపంచప్రఖ్యాతి గాంచిన తిరుమల హిందూ పుణ్యక్షేత్రం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతకు,భక్తుల రక్షణకు సంబంధించి పోలీసులు, నిఘాభద్రత సిబ్బంది, ఆక్టోపస్ బలగాలు అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. లక్షమందివరకు రోజు వారీగా కొండకు వస్తున్న భక్తులు వీరి రక్షణకు మూడువేలమంది వరకు భద్రత సిబ్బంది ఉన్నారు. కొండపై దాదాపు 1500వరకు సిసి కెమెరాలు నిఘా పర్యవేక్షిస్తున్నాయి. దేశవిదేశాల నుంచి తరలివస్తున్న భక్తుల్లో ఎవరు ఏమిటనేది పసిగట్టలేని సాంకేతిక పరిజ్ఞానం అందు బాటులోకి రాలేదు. అలిపిరి తనిఖీ కేంద్రంలో భద్రత సిబ్బందికి నేరస్తులు, ఉగ్రవాదులును గుర్తించే అధునాతన (ఫేస్ రికగ్నేషన్ )శిక్షణ, పరికరాలు లేకపోవడం కూడా కొంత వరకు అనుమానాలకు తావిస్తోంది. దేశంలో ఏ మూల చిన్నపాటి సంఘటన జరిగినా దానిప్రభావం తిరుమలక్షేత్రానికి కూడా ఉంటుందనే కోణంలో తక్షణం నిఘాను మరింత కట్టుదిట్టం చేసి మూడంచెల తనిఖీలు చేస్తుంటారు. ప్రస్తుతం సులభ్ కాంట్రాక్టు కార్మికులు నిరవధిక సమ్మెచేయడంతో తొలగించిన కార్మికుల స్థానంలో కొత్తవారిని తీసుకునే దిశగాచర్యలు చేపడుతున్నారు. ఈ సమయంలో పోలీసులకు ఉగ్రవాదుల పేరుతో నకిలీ సమాచారం అందడంతో దానిపై మరింత అలర్టుఅయ్యారు. చివరకు ఇదంతా ఉత్తుత్తేనని తేల్చడంతో పోలీసులు టెన్షన్‌నుంచి బయటపడ్డారు.

**నకిలీ మెయిల్‌పై దర్యాప్తు చేస్తున్నాం: డిఐజి అమ్మిరెడ్డి:** తిరుమలపుణ్యక్షేత్రం భద్రతకు ఎలాంటి ఢోకాలేదు.పోలీసు,నిఘాభద్రత విభాగం,ఆక్టోపస్ దళాలు అనుక్షణం అప్రమత్తంగానే ఉంటున్నాయి. ఇటీవల భద్రతను మరింత కట్టుదిట్టం చేశాం. తిరుపతి జిల్లా పోలీసు మెయిల్‌కు వచ్చిన సమాచారంపై నిశితంగా దర్యాప్తు చేయిస్తున్నాం. ఎక్కడ నుంచి వచ్చింది, పంపిన వ్యక్తి ఎవరనే కోణంలో పూర్తిస్థాయిలో విచారణకు ఆదేశించినట్లు అనంతపురం రేంజ్ డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి 'వార్త' కు తెలిపారు. తిరుపతి, తిరుమల భద్రతకు అనుక్షణం పోలీసుశాఖ అప్రమత్తంగానే వ్యవహరిస్తుందన్నారు.

# నేడు ముఖ్యమంత్రి భోగాపురం పర్యటన

>> బొత్స సత్యనారాయణ, ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త తలశిల రఘురామ్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు సిఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా ఎస్‌పి దీపిక ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని జి.ఎం.ఆర్.గ్రూప్ 2,203 ఎకరాల్లో నిర్మించనుంది. ఇందులో రూ.4,592 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టు తొలిదశ నిర్మాణాన్ని ఆ సంస్థ చేపట్టనుంది. పనులు ప్రారంభించిన నాటి నుంచి గరిష్టంగా మూడేళ్ల వ్యవధిలో నిర్మాణాన్ని పూర్తిచేసి ఎయిర్‌పోర్టు కార్యకలాపాలను ఆ సంస్థ ప్రారంభిస్తుంది. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య విధానం (పిపిపి)లో జి.ఎం.ఆర్. విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ దీనిని నిర్మిస్తోంది. తొలిదశలో ఏటా 60 లక్షల మంది(ఆరు మిలియన్ల) ప్రయాణీకులు ఈ ఎయిర్‌పోర్టు ద్వారా ప్రయాణాలు సాగించేలా డిజైన్ చేశారు.

**తారకరామ ప్రాజెక్టు :** జిల్లాలో వ్యవసాయాన్ని వృద్ధి చేయడమే కాకుండా, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుంది తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు. సుమారు 24,710 ఎకరాలకు సాగు నీరు అందించే ఈ ప్రాజెక్టు పెండింగ్ పనులను రూ.194.40 కోట్లతో పూర్తి చేసేందుకు, ముఖ్యమంత్రి నేడు శంకుస్థాపన చేయనున్నారు.

**ఫిష్ ల్యాండింగ్ సెంటర్**

చింతపల్లివద్ద నిర్మించే ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపనుంది. సుమారు రూ.23.73 కోట్లతో, ఆరు ఎకరాల స్థలంలో నిర్మించే ఫిష్ ల్యాండింగ్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి నేడు ప్రారంభిస్తారు.

**సీఎం పర్యటన షెడ్యూల్ ఇలా..**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఉదయం 8 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10 గంటలకు భోగాపురం మండలం ఎ.రావివలస గ్రామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.25 గంటలకు సవరవిల్లి వద్ద ఏర్పాటు చేసిన జీఎంఆర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌కు చేరుకొని, ఆ సెంటర్‌ను సందర్శిస్తారు. భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం, తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ మిగులు పనులకు సంబంధించిన శిలాఫలకాలను అక్కడే ఆవిష్కరిస్తారు. 10.55 గంటలకు సమీపంలోని బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకొని ప్రసంగిస్తారు. సభ అనంతరం 1.20 గంటలకు అక్కడి నుంచి విశాఖ పర్యటనకు బయలుదేరుతారు.



పట్టుబడిన ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న ఎస్ఇబి ఎఎస్పీ శ్రీలక్ష్మి

# ఎర్రస్మగ్లర్లు అరెస్టు

>> వెళ్తుండటంతో ఆ వాహనంను అనుమానంతో పోలీసులు నిలిపి తనిఖీ చేశారు. ఈ వాహనంలో పోలీసులకు 5 ఎర్రచందనం దుంగలు పట్టుబడ్డాయి. దుంగలను స్వాధీనం చేసుకొని కారులో వున్న ఆరు మందిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. ఇంతలోనే మరో వాహనం వేగంగా అటువైపు రావడంతో ఆ వాహనంను నిలుపుదల చేసి తనిఖీ చేస్తే 3 ఎర్రచందనం దుంగలు పట్టుబడ్డాయి. ఈ వాహనంలో ఐదు మంది నిందితులను పోలీసులు పట్టుకొన్నారు. ఇక్కడ పట్టుబడిన 8 మంది ఎర్రదొంగలు, ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని గుడిపాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలాగే పూతలపట్టు ఎస్ఐ శ్రీహరిప్రసాద్‌కు వచ్చిన సమాచారం మేరకు పీలేరు-చిత్తూరు- కడప రోడ్డులో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా నాలుగువాహనాల్లో నాలుగు ఎర్రచందనం దుంగలుపట్టుబడ్డాయి. పోలీసులకు పట్టుబడిన ఎర్రచం దనం దొంగల్లో చిత్తూరు గిరింపేటకు చెందిన రాజశేఖర్(30),పాత ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందినవి.విజయ్(26), చిత్తూరుజిల్లా గంగవరం మండలానికిచెందిన టి.హిమగిరి(46), తమిళనాడు తిరుణ్ణామలైకు చెందిన విజయ కుమార్ (30), ఏలుమలై(40), వేలూరు జిల్లాకు చెందినమహేంద్రన్‌ముత్తు(29), దక్షినాథన్(29), వేలూరుజిల్లాకు చెంది శేఖర్ దురై(28), జయరాం (50'), కార్తీక్(21), టి.వెంకటేశన్(23), ఎ.అనిల్‌కుమార్, కృష్ణన్‌రామ్‌రాజ్, పి.అజగేషన్, గోవిందన్, చిన్నస్వామిలు వున్నారు.

# పొత్తు ఖాయమే!

>>ఈ క్రమంలో రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరినట్టుగా స్పష్టం అవుతుంది. అయితే, సీట్ల పంపకం విషయంలో రెండు పార్టీలు ఏకాభిప్రాయినికి వస్తే పొత్తుకథ ముగింపునకు చేరుకున్నట్టే..

జనసేన, టిడిపి వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు, టిడిపిలో పొత్తువిషయంలో జనసేన 50శాతం సీట్లు అడుగుతున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. బిజెపి కలిసి వస్తే ఆ పార్టీకి ఇచ్చే సీట్ల బట్టి ఈ లెక్కలుమారుతాయి. ఒకవేళ బిజెపి రాకపోతే...సిపిఐ, సిపిఎంలను కూడా కలుపుకొని వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. వీరికి కూడా ఒకటి రెండు సీట్లు కేటాయించనున్నట్టు చెబుతున్నారు. మొత్తంగా ఉన్న సీట్లలో మెజారిటి భాగం టిడిపికి ఉంచుకున్నా, జనసేనకు కేటాయించిన సీట్లు ప్రభుత్వ ఏర్పాటులో కీలకం కానున్నాయనేది స్పష్టమవుతుంది. జనసేన, టిడిపి పొత్తు అన్నది దాదాపు ఫిక్స్ అయినా...అధికారిక ప్రకటన మాత్రం ..జూన్ తర్వాతే వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. పొత్తు విషయంపై ఎలాంటి ప్రకటన చేయకపోయినా, సీట్లవిషయంలో ముందే క్లారిటీ తీసుకుని... ఆ తర్వాతే పవన్ వారాహి యాత్ర ఉంటుందని తెలుస్తుంది. మూడు పార్టీలు కలిసి ముందుకు రాబోయే ఎన్నికల్లో బిజెపి, టిడిపి, జనసేన కలిసి పోటీ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని, మాజీ మంత్రి బిజెపి నేత ఆదినారాయణరెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు.వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీచేసే క్రమంలోనే పవన్-చంద్రబాబు, పవన్-ప్రధాని మోడీల భేటి ముఖ్య ఉద్దేశ్యమని చెప్పుకొచ్చారు. తాను కూడా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటానని వెల్లడించారు. తాజాగా చంద్రబాబు-పవన్ మధ్య జరిగిన సమావేశంలోను బిజెపితో కలిసి ముందుకు వెళ్ళాలనే వ్యూహంపై చర్చ చేసినటుట చెబుతున్నారు. ఈ ఇద్దరు నేతల ప్రతిపాదనకు బిజెపి అధినాయకత్వం నిర్ణయం ఆధారంగా ఎపిలో రాజకీయాల్లో కొత్త సమీకరణాలు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది.

## వారం - వర్జ్యం

3-5-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, శార్తి భరణి

త్రయోదశి రా.10-33; హస్త రా.07-56

వర్జ్యం తె.04-16 ల

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తికరం ఉంటుంది.

**వృషభం:** ఉద్యోగులకు, వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో విజయం. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**తుల:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృశ్చికం:** వృథా ఖర్చులుంటాయి. కుటుంబ సౌఖ్యం. వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** దూర దేశ ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థిక సమస్యలు.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆలోచనలను అమలు పరుస్తారు.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. శుభ వార్తలు వింటారు.

**మీనం:** పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగులకు స్థాన చలనం/పదోన్నతి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:02/05/23

| DAY - SINGAM SERIES Dr No:185 | DAY - KUIL SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.100000/- 332887 | 1st Prize Rs.100000/- 482969 |
| 2nd Prize Rs.7000/- 10769 | 2nd Prize Rs.7000/- 89513 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08927 09660 23983 27838 33762 | 04547 09387 10182 10568 31087 |
| 46582 49426 52931 63691 84678 | 46025 57857 62995 65586 95388 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0245 1850 2220 2265 2344 2653 3797 | 0020 1451 2428 3659 4221 4769 6827 |
| 4270 4332 4773 | 6932 8301 9140 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0182 1355 2086 2178 2376 4945 5175 | 0140 1782 1314 3548 4067 5102 5745 |
| 6299 7254 7284 | 8114 8387 9671 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1792 3478 5496 6878 8092 9279 | 0037 0918 2395 4604 6108 7627 9340 |
| 0142 1977 3530 5518 6888 8115 9419 | 0096 1078 2641 4645 6141 7710 9383 |
| 0192 2139 3618 5590 7026 8167 9552 | 0168 1091 2660 4678 6178 7951 9418 |
| 0299 2153 3681 5670 7041 8196 9594 | 0179 1096 2767 4831 6262 7982 9473 |
| 0413 2222 3783 5690 7120 8234 9637 | 0248 1165 2806 4980 6267 7999 9783 |
| 0454 2232 3997 5771 7141 8368 9795 | 0255 1300 2825 5065 6383 8018 9854 |
| 0657 2295 4001 5975 7143 8586 9810 | 0419 1419 2906 5103 6413 8311 9868 |
| 0747 2464 4076 6074 7379 8654 9921 | 0538 1711 3159 5182 6539 8365 9919 |
| 1025 2527 4331 6187 7399 8705 9926 | 0647 1764 3210 5249 6604 8835 9954 |
| 1026 2591 4432 6287 7402 8722 9970 | 0688 1844 3926 5502 6617 8920 9964 |
| 1038 3003 4547 6292 7443 8832 | 0716 1921 3986 5579 6675 8959 |
| 1064 3203 5035 6396 7731 8836 | 0759 2069 3988 5609 6717 9124 |
| 1173 3295 5075 6498 7767 8986 | 0797 2102 4199 5673 7247 9156 |
| 1304 3393 5236 6551 7858 9021 | 0868 2318 4234 5730 7348 9201 |
| 1548 3414 5276 6775 7991 9067 | 0899 2355 4367 5856 7593 9252 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:02/05/23

| DAY - ROSA SERIES Dr No:185 | DAY - DEAR SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.100000/- 261824 | 1st Prize Rs.100000/- 815368 |
| 2nd Prize Rs.7000/- 10586 | 2nd Prize Rs.7000/- 97142 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00010 01737 07546 09615 47247 | 03387 16853 31074 31492 54699 |
| 48485 51325 66795 73139 98291 | 71465 77700 78562 87367 94861 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1110 1899 2669 2677 3724 4999 5165 | 1106 1934 3502 3553 4180 5490 5739 |
| 5170 8915 9427 | 6866 7675 9323 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0407 1689 3097 4412 5987 7096 8897 | 0014 1203 1265 3835 6017 7273 8398 |
| 8960 9457 9605 | 8618 9015 9951 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0310 1826 3454 5111 6251 7782 9045 | 0039 0992 3087 4621 6261 7510 9049 |
| 0432 2176 3676 5247 6336 7790 9128 | 0048 1200 3314 4691 6352 7571 9084 |
| 0445 2248 3714 5326 6420 8051 9129 | 0065 1621 3516 5075 6532 7704 9179 |
| 0644 2262 3715 5354 6454 8063 9238 | 0091 1689 3583 5152 6571 7872 9321 |
| 0738 2317 3881 5477 6491 8095 9250 | 0222 2008 3608 5219 6613 8166 9449 |
| 0766 2321 3933 5504 6724 8099 9515 | 0418 2092 3633 5223 6964 8294 9478 |
| 0931 2333 3941 5814 6987 8112 9554 | 0567 2233 3790 5448 7079 8389 9768 |
| 1040 2404 4273 5872 7009 8218 9631 | 0607 2247 3854 5471 7091 8585 9810 |
| 1227 2461 4302 5896 7012 8283 9830 | 0632 2268 3961 5529 7093 8649 9925 |
| 1255 2473 4308 5969 7217 8425 9903 | 0728 2292 4001 5569 7104 8662 9982 |
| 1365 2477 4572 6048 7409 8539 | 0753 2474 4052 5694 7225 8848 |
| 1409 2539 4602 6066 7430 8561 | 0755 2513 4389 5760 7256 8851 |
| 1533 2760 4767 6156 7482 8614 | 0788 2636 4444 5761 7287 8990 |
| 1631 2942 5074 6192 7594 8797 | 0839 2765 4554 5793 7347 9009 |
| 1788 3318 5103 6195 7707 8879 | 0863 2770 4573 5813 7456 9039 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:02/05/23

| DAY - THANGAM SERIES Dr No:185 | DAY - VAIRAM SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.100000/- 156931 | 1st Prize Rs.50000/- 725853 |
| 2nd Prize Rs.7000/- 89107 | 2nd Prize Rs.7000/- 60190 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05060 27691 52374 60375 70237 | 03415 14027 26139 34711 41269 |
| 71253 81332 83725 93763 99529 | 48710 56334 65490 90471 92899 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2148 2555 2747 3985 4980 5967 6636 | 1360 1558 1630 1953 2595 5674 7469 |
| 6641 6718 9666 | 7786 8759 8843 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3430 3465 3841 4508 6735 7348 7471 | 0725 2588 5415 5530 5707 8206 8366 |
| 8720 9387 9920 | 8396 9321 9633 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1983 3715 4658 6677 7400 8888 | 0005 1314 2656 4330 5798 7426 9234 |
| 0152 1992 3827 4715 6708 7581 8928 | 0096 1507 2678 4344 5954 7471 9341 |
| 0190 2161 3874 4751 6819 7840 9033 | 0215 1518 2756 4533 5965 7524 9390 |
| 0201 2208 3884 4854 6913 8010 9166 | 0242 1544 3243 4666 5989 7577 9402 |
| 0302 2255 4004 4976 6978 8033 9442 | 0399 1624 3569 4726 6064 7933 9505 |
| 0387 2287 4035 5072 7028 8168 9477 | 0558 1678 3591 4891 6075 8391 9512 |
| 0457 2328 4038 5398 7064 8285 9589 | 0703 1879 3616 4914 6084 8506 9564 |
| 0642 2539 4113 5597 7080 8305 9695 | 0732 1888 3859 4964 6101 8689 9576 |
| 0842 2917 4141 5769 7091 8377 9828 | 0769 1921 3866 4978 6135 8794 9706 |
| 0846 2969 4183 5819 7139 8404 9848 | 0869 1949 3922 5161 6678 8852 9796 |
| 0870 3294 4206 5840 7145 8522 | 0961 2127 4100 5172 6706 8857 |
| 1455 3360 4339 6355 7278 8597 | 0975 2341 4138 5292 6778 8982 |
| 1612 3407 4425 6570 7328 8768 | 1025 2369 4151 5322 6848 9087 |
| 1848 3623 4497 6577 7356 8838 | 1150 2403 4227 5575 7214 9099 |
| 1926 3628 4561 6672 7372 8840 | 1302 2467 4300 5624 7339 9202 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:02/05/23

| DAY - NALLANERAM SERIES Dr No:185 | DAY - MANI SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.50000/- 517393 | 1st Prize Rs.50000/- 454982 |
| 2nd Prize Rs.7000/- 81212 | 2nd Prize Rs.7000/- 50242 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01100 04566 05075 08377 19705 | 03062 03486 16715 34246 37727 |
| 24885 56020 80186 90386 96723 | 65319 84681 85674 96819 97277 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0786 0926 1869 1990 4089 4552 5453 | 0428 0525 1594 2521 3287 3382 4189 |
| 5483 7740 7833 | 5162 5460 6952 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2025 2049 2631 5033 5908 7383 8251 | 0148 0974 2455 2599 3112 4670 4941 |
| 9424 9542 9864 | 5830 6955 7362 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1219 2275 3940 6349 7735 9062 | 0338 1986 3615 4680 5965 7372 8548 |
| 0031 1228 2281 4290 6370 7752 9085 | 0417 2095 3754 4710 6011 7503 8551 |
| 0099 1334 2429 4424 6578 7779 9277 | 0572 2226 3796 4734 6042 7641 8598 |
| 0109 1366 2483 4488 6600 7847 9336 | 0649 2293 3829 4768 6483 7651 8609 |
| 0122 1481 2537 4547 6612 7898 9432 | 0675 2327 3859 4819 6496 7716 8647 |
| 0286 1604 2824 4651 6656 7992 9454 | 0886 2586 3931 4838 6534 7865 8821 |
| 0358 1611 2842 4729 6718 8180 9550 | 1407 2649 3997 5158 6597 7940 8962 |
| 0392 1718 2923 4827 6735 8203 9870 | 1428 2726 4060 5324 6714 8188 8996 |
| 0584 1733 3354 5012 6784 8285 9905 | 1459 2879 4140 5430 6724 8238 9228 |
| 0673 1801 3369 5204 6827 8467 9926 | 1492 2892 4175 5672 6800 8306 9234 |
| 0821 1874 3475 5487 6843 8525 | 1515 2894 4177 5703 6911 8364 |
| 0852 1900 3491 5649 6866 8538 | 1671 3072 4200 5727 6930 8386 |
| 0947 2007 3766 5676 7151 8729 | 1679 3087 4319 5816 6938 8466 |
| 0967 2010 3797 6187 7282 8946 | 1802 3246 4375 5863 7105 8485 |
| 1034 2236 3824 6208 7294 9045 | 1818 3492 4676 5878 7303 8537 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:02/05/23

| DAY - KUMARAN SERIES Dr No:185 | DAY - VISHNU SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.50000/- 132734 | 1st Prize Rs.50000/- 962336 |
| 2nd Prize Rs.7000/- 25521 | 2nd Prize Rs.7000/- 36293 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03565 09515 43827 49149 71375 | 25518 36442 41981 42068 48903 |
| 72733 78048 81873 94723 95391 | 77063 81063 83146 90131 98144 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0698 1204 1484 1995 4097 5644 6971 | 0447 0677 0883 4165 4618 5555 6580 |
| 7111 7451 9021 | 6889 8260 8540 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1129 3607 3682 4575 5855 7032 7394 | 0983 1660 2258 2511 3608 5701 8529 |
| 7735 8384 9145 | 9747 9954 9991 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0136 1854 3591 5191 6408 7493 8979 | 0031 1437 2991 4822 6102 7111 8606 |
| 0212 1928 3592 5219 6517 7829 8994 | 0089 1519 3101 4858 6113 7134 8611 |
| 0346 2081 3644 5240 6670 7959 9057 | 0288 1858 3128 4883 6119 7279 8654 |
| 0354 2099 3672 5255 6673 8109 9293 | 0323 2093 3270 4980 6226 7329 8813 |
| 0385 2172 4180 5311 6914 8173 9460 | 0417 2200 3674 5071 6240 7374 8818 |
| 0396 2351 4383 5359 6920 8204 9643 | 0582 2277 3680 5144 6298 7649 8977 |
| 0564 2373 4479 5413 6939 8217 9764 | 0619 2406 3706 5156 6317 7777 8993 |
| 0655 2430 4655 5419 7006 8386 9844 | 0649 2510 3885 5259 6379 7828 9326 |
| 0868 2451 4663 5503 7086 8563 9868 | 0758 2586 4082 5327 6408 7833 9450 |
| 0933 2968 4774 5544 7088 8599 9901 | 0811 2685 4293 5401 6487 8186 9700 |
| 0994 2994 4900 5847 7199 8610 | 0913 2687 4348 5580 6565 8202 |
| 1057 3263 4984 5858 7209 8707 | 1109 2768 4529 5840 6647 8204 |
| 1452 3422 5055 5902 7289 8845 | 1186 2818 4541 5921 6790 8282 |
| 1592 3502 5070 5952 7311 8900 | 1253 2935 4585 5976 6966 8427 |
| 1699 3549 5133 6257 7358 8968 | 1266 2937 4795 6089 6981 8452 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:02/05/23

| SWARNALAXMI SERIES Dr No:185 | DAY - LION SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.50000/- 929890 | 1st Prize Rs.50000/- 139626 |
| 2nd Prize Rs.7000/- 64302 | 2nd Prize Rs.7000/- 85132 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18505 29413 31307 42208 53510 | 17610 28106 28408 39274 41444 |
| 64908 75748 86611 86827 97107 | 52917 63671 74352 96286 96842 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0077 0100 2569 3138 3540 3576 4483 | 1508 2280 4185 5277 5562 6375 6814 |
| 7170 8226 9719 | 6992 7228 8585 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0309 1557 1580 1676 2956 5894 6557 | 0694 2053 4439 4823 5203 5924 7632 |
| 6972 7161 8838 | 7955 8074 9346 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0046 1073 2449 4287 5165 6384 8842 | 0138 1948 4134 5354 6983 8216 9359 |
| 0335 1127 2552 4296 5208 6463 8957 | 0184 2023 4265 5628 7026 8234 9412 |
| 0382 1162 2585 4312 5242 6476 8999 | 0205 2174 4359 5928 7033 8240 9427 |
| 0419 1252 2680 4433 5302 6640 9326 | 0234 2179 4379 5962 7056 8327 9562 |
| 0440 1321 2702 4445 5346 6786 9407 | 0462 2357 4432 6150 7181 8431 9570 |
| 0504 1346 2782 4544 5541 7054 9474 | 0533 2467 4512 6249 7287 8462 9644 |
| 0521 1423 2843 4587 5556 7469 9760 | 0646 2540 4709 6296 7303 8465 9663 |
| 0637 1446 2960 4685 5663 7516 9773 | 0671 2732 4743 6316 7346 8509 9761 |
| 0641 1849 2981 4862 5723 8033 9780 | 0782 3095 4832 6391 7354 8548 9915 |
| 0644 1916 3082 4883 5755 8241 9982 | 0864 3140 4884 6430 7570 8628 9969 |
| 0705 2033 3141 4916 5799 8353 | 0926 3171 4968 6471 7666 8682 |
| 0772 2084 3378 4923 5807 8417 | 1046 3281 5094 6773 7746 8895 |
| 0823 2221 3407 4937 5850 8491 | 1050 3316 5107 6811 7920 8985 |
| 0997 2259 3661 4967 6198 8550 | 1109 3775 5218 6883 8028 9195 |
| 1021 2441 3957 5062 6378 8722 | 1476 4008 5250 6922 8152 9217 |

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 92, పేజీలు : 12 వెల : 6.50

మహాత్మాగాంధీ మనవడు అరుణ్ గాంధీ కన్నుమూత 5లో

తీహార్ జైలులో గ్యాంగ్‌స్టర్ టిల్లూ హత్య

## టిడిపి-జనసేన పొత్తు ఖాయమే!



ఏపి రాజకీయాల్లో మారుతున్న సమీకరణాలు

బిజెపి దారి ఎటో మరి!



**విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తెలుగుదేశం-జనసేన మధ్య పొత్తు ఫిక్స్ అయ్యింది. ఇటీవల చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ భేటీ అయిన తర్వాత దీనిపై పూర్తి క్లారిటీ వచ్చేసింది. అందులో భాగంగానే నారాలోకేష్ పాదయాత్రలో జనసేన జెండాలు కనిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు తేలాల్సింది కేవలం బిజెపి కలిసి వస్తుందా లేదా అన్నదే ఇప్పుడు తేలాల్సి ఉంది. ఒకవేళ బిజెపి కలిసి వస్తే...ఆ పార్టీకి కొన్ని సీట్లు ఇవ్వాల్సి వస్తుంది. బిజెపితో సంబంధం లేకుండా? జనసేన తనకు కావాల్సిన సీట్లవిషయంలో గట్టిగానే పట్టుపట్టినట్టు సమాచారం. అలాగే త్వరలోనే రెండు పార్టీలు కలిసి వైసిపి ప్రభుత్వం స్వయంకృతాపరాధాలు, వైఫల్యాలపై పోరాడడానికి నిర్ణయం తీసుకున్నట్టు రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా కానరావడంలేదని, దుబారాగా చేస్తున్న ఖర్చులు చేస్తున్నారనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం ఉంది. ఈ అంశాలను ఉమ్మడిగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని నిర్ణయం తీసుకున్నట్టుచెబుతున్నారు. టిడిపి, జనసేన కలుసుకోకూడదని వైసిపి భావిస్తోంది. ఆమేరకు ఢిల్లీస్థాయిలో జగన్ చేసిన మంతనాలు ఫలించినట్టుగా కనబడటంలేదు. ఇటీవల చంద్రబాబు బిజెపిని ఆశానికెత్తుకున్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూడా చంద్రబాబును ఎన్డీఎ ప్రభుత్వానికి దగ్గర చేసేందుకు ప్రయత్నాలు చేశారు. ≫2

# గిరిజన సంక్షేమమే లక్ష్యం



### గిరిజనుల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పన

### గిరిజన గ్రామాలకు ఇంటర్నెట్

### శివారు ప్రాంతాలకు సైతం రోడ్లు, రవాణా సదుపాయం: సిఎం జగన్

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో గిరిజన సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తోంది. వారిలో ఆత్మస్థయిర్యాన్ని కలిగించేందుకు చేపట్టిన చర్యలన్ని పకడ్బందిగా అమలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ప్రత్యేక ఆదేశాలను అనుసరించి. గిరిజన ప్రాంతాల్లో విద్యా, వైద్య వసతులతో పాటుగా అనేక మౌలిక సదుపాయాలు కల్పినకు నిర్దేశించిన పథకాల అమలుకు ప్రత్యేక కార్యచరణ చేపట్టారు. మావోయిస్టు ప్రభావం పూర్తిగా అదుపుచేసి గిరిజనులకు అండగా ఉండే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆయా శాఖల అధికారులకు ప్రత్యేకాదేశాలు జారీ చేసారు. ఆర్వోఎఫ్ఆర్‌పట్టాలు ఉన్న గిరిజనలకు రైతు భరోసా వర్తింపును ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోంది. ప్రతి గిరిజన గ్రామానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తుంది. రైతు భరోసా కేంద్రాల ద్వారా గిరిజనులకు యంత్రసేవలు, విత్తనాలు, ఎరువులు అందజేత, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల కల్పించేందుకు చర్యలు తీసుకుంది. అటవీ ప్రాంతాల్లోని గిరిజనులకు అన్ని అంశాల్లోను ప్రభుత్వం ఆత్మస్థయిర్యం కలిగిస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు విశేష ప్రభావం చూపుతున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్యసదుపాయాలను మెరుగుపరిచే క్రమంలో పాడేరులో నిర్మిస్తున్న వైద్య కళాశాల ఏర్పాటు పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ విషయంలో అధికారులు పూర్తి దృష్టి పెట్టి పని చేయాలన్నారు. ట్రైబుల్ యూనివర్శిటీని త్వరగా ప్రారంభిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో మావోయిస్టు కార్యకలపాలు అదుపులోకి వచ్చినట్లు హోంశాఖ నివే దికలు తెలుపుతున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ట్రైబల్ ప్రాంతాల్లో గిరిజనులకు పూర్తి రిజర్వేషన్‌ను ఇచ్చినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో గిరిజనులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు, వారి జీవన ప్రమాణాలకు ప్రభుత్వం కచ్చితంగా పెంచుతుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, పాఠశాలలు, ఇతర మౌలిక వసతుల కల్పనపై కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్ళాల్సిన అంశాలపై సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నామన్నారు. ఇందుకు అధికారులు బాధ్యతాయుతమైన సహకారాన్ని అందివ్వాలన్నారు.. ఆర్వోఎఫ్ఆర్‌పట్టాలు ఉన్న గిరిజన రైతులకు రైతు భరోసా వర్తింపచేసామన్నారు. వ్యవసాయానికి సాగు బడికి గిరిజనులకు ఏడాది రూ.13500లు అందిస్తున్నా మన్నారు. దీని ద్వారా వారు సంప్రదాయక పంటల సాగుతో పాటుగా, మార్కెట్ డిమాండ్ వున్న పంటలను ఉత్పత్తి చేసుకోవచ్చునన్నారు. గిరిజన ప్రాంతాల్లో రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు, విత్తనాన్ని అందించడంతో పాటుగా ఎరువులు, పురుగుమందులు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులోకి వస్తాయన్నారు, గిరిజనుల ఉత్పత్తులతో పాటుగా, పంటలకు గిట్టుబాటు ధరను కల్పిస్తున్నామన్నారు. మార్కెటింగ్ సదుపాయాన్ని పెంచుతున్నామన్నారు. గిరిజన భూముల్లో సాగునీటి వసతిని కల్పిస్తున్నామన్నారు. వారి భూముల్లో బోర్లు వేసి, పంటల సాగుకోసం కార్యచరణకుడా రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఆసరా, చేయూత, అమ్మఒడి, విద్యాదీవెన తదితర పథకాలతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామన్నారు. 31,155 ఎకరాల డీకెటీ పట్టాలను 19,99మంది ఆదివాసీలకు అందజేసినట్లు వివరించారు. గిరిజనులకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాల కల్పన చేసామన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉద్యోగాలు ≫2



### ఎన్‌సిపి అధ్యక్ష పదవికి

## పవార్ గుడ్‌బై

**ముంబయి, మే 2:** ఎన్‌సిపి అధ్యక్ష పదవికి శరద్‌పవార్ రాజీనామా చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ తాను పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నానని పవార్ స్పష్టం చేశారు. దీంతో, ఆపార్టీ కార్యకర్తలు పవార్‌కు మద్దతుగా పెద్ద పెట్టున నినాదాలుచేశారు. పవార్ రాజీనామా పట్ల ఎన్‌సిపి కార్యకర్తల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాజీనామాను వెనక్కి తీసుకోవాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ దశలో తాను అధ్యక్ష పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నానని, రాజకీయాల నుంచి తప్పుకోవడంలేదని పవార్ వివరణ ఇచ్చారు. 82 యేళ్ల శరద్‌పవార్ తన జీవిత చరిత్ర పుస్తకం రెండో ఎడిషన్ విడుదల సందర్భంగా ఈ ప్రకటన చేశారు.

ఇటీవల ఎన్‌సిపిలో అంతర్గత కుమ్ములాటలు ఎక్కువయ్యాయన్న ప్రచారం జరుగుతోంది. శరద్‌పవార్ సోదరుడి కుమారుడు అజిత్‌పవార్ పార్టీపై తిరుగుబాటుకు ≫2

# ఉత్తరాంధ్రను 'ఉత్తమ ఆంధ్ర'గా మారుస్తాం



### చంద్రబాబువి రాజకీయ శంకుస్థాపనలు : రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్

### రజనీ-చంద్రబాబు విషయంలో చేసిన వ్యాఖ్యలు సబబేనన్న మంత్రి

**విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త :** ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దుతాం, చంద్రబాబు నాయుడు 14యేళ్ల తన పాలనలో ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిద్దానన్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామాయపట్నం పోర్టుకి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు తానే శంకుస్థాపన చేశానని డబ్బాలు కొట్టుకుంటున్న చంద్రబాబు ఇవైనా అసత్యాలు మానుకోవాలి అని మంత్రి హితవు పలికారు. 2019లో ఎన్నికల నోటిఫికేషన్‌కు కేవలం నెల రోజులు ముందు శంకుస్థాపన చేసి బాబు చేతులు దులుపుకున్నాడు. భోగా పురం ఎయిర్పోర్ట్‌లోని సర్వేకి సంబందించిన 40ఎకరాల భూమి కోర్టు వివాదాల్లో ఉండగా ఆయన ఏవిధంగా శంకుస్థాపన చేశాడని అమర్నాథ్ ప్రశ్నించారు. అలాగే రామాయపట్నం పోర్టుకు ఎటువంటి క్లియరెన్సు రాకపోయినా 40 ఇయర్స్ ఇండస్ట్రీఅని చెప్పుకుంటున్న చంద్రబాబు ఏ విధంగా శిలాఫలకం వేశారని ఆయన ప్రశ్నించారు. శిలాఫలకం, తాపీ మేస్త్రీ ఉంటే పోర్టు నిర్మాణం జరిగిపోతుందా అని అమర్నాథ్ ఎద్దేవా చేశారు భోగాపురం ఎయిర్‌పోర్టు రన్వేకి సంబంధించిన స్థల వివాదాలు అన్నింటిని పరిష్కరించి శంకుస్థాపన చేసిన మరుసటి రోజు నుంచే పనులు ప్రారంభించే విధంగా జగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారంటే ఆయన వాస్తవికతకు ఎంత దగ్గరగా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవాలని అమర్నాథ్ అన్నారు. 14ఏళ్లలో ఉత్తరాంధ్రకు ఏ మేలు చేయని చంద్రబాబునాయుడు జరుగుతున్న అభివృద్ధిని చూసి కడుపు మండి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ కన్నా ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలు వెనకబడి ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయాలని శ్రీకృష్ణ కమిషన్ చెప్పింది ఆ సమయంలో ముఖ్యమంత్రి ఆయన చంద్రబాబు ఉత్తరాంధ్రను ఎందుకు పట్టించుకోలేదని అమర్నాథ్ ప్రశ్నించారు.

**చేసేదే చెప్తాం...చెప్పేదే చేస్తాం:** జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రామాయపట్నం పోర్టు భోగాపురం ఎయిర్పోర్ట్ మూలపేట పోర్టు ఆదానీ డేటా సెంటర్ వంటి అనేక బృహత్తర ప్రాజెక్టులను ప్రారంభిస్తామని చెప్పారు. ఆ ప్రకటనలకు జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు వాస్తవ రూపం కల్పిస్తున్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులను మానవ వనరులను సద్వినియోగంచేసుకుంటూ, 4,265 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మూలపేట పోర్టుకు ≫2

# సిఎం జగన్‌తో బాలినేని భేటీ

### తిరిగి కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం

**విజయవాడ,మే2,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీలో కీలకమైన పదవికి రాజీనామా చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని సీఎం జగన్ తన కార్యాలయానికి పిలిపించారు. బాలినేనికి రెండవ దశ మంత్రివర్గంలో చోటు దక్కని దగ్గర నుంచి అసంతృప్తితో ఉంటున్నారు. అయితే సీఎం జగన్ ఆయనతో సంప్రదింపుల అనంతరం తిరుపతి, కడప, నెల్లూరు జిల్లాల వైకాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ కోఆర్డినేటర్ బాధ్యతలను అప్పగించారు. ఆ తరువాత ఆయన మిన్నకున్నా పార్టీలో తనపై కొన్ని ప్రతికూలశక్తులు పనిచేస్తున్నాయనే అసహనంతో ఉన్నారు. ఇటీవల సీఎం జగన్ మార్కాపురం పర్యటన సందర్భంలో స్వాగతం చెప్పేందుకు వచ్చిన ఆయన వాహనాన్ని సెక్యూర్టీ సిబ్బంది నిలిపివేసి, నడిచి వెళ్లాలని సూచించారు. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తి వెనుదిరిగి వెళ్లిపోయారు. దీంతో సీఎం జగన్ ఆయనను తిరిగి సభకు రప్పించారు. ఈ క్రమంలో బాలినేని ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలపై బహిరంగంగానే మండిపడుతున్నారు. ఉన్నట్లుండి మూడు రోజుల కితం బాలినేని ప్రాంతీయ కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేసారు. ఆయనను తాడేపల్లి రావాలని పార్టీ వర్గాలు రావాలని పిలిచినా స్పందించలేదు. ఈ నేపథ్యంలో స్వయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిలుపు మేరకు ఆయనతో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. పార్టీలో తన ప్రాధాన్యతను తగ్గించే రీతిలో కొందరు చేస్తున్న ప్రయత్నాల పట్ల బాలినేని ఈ సమావేశంలో సీఎం జగన్ వద్ద తీవ్రఆవేదనతో చెప్పినట్లు సమాచారం.



ఉమ్మడి ప్రకాశంజిల్లాల్లో, పార్టీలో తన ప్రాధాన్యతను తగ్గించే విధంగా ఎవరు చేస్తున్నారనే అంశంపై సీఎం జగన్‌కు బాలినేని ఫిర్యాదు చేసారంటున్నారు. ఈ ప్రయత్నాలన్ని మీకు తెలిసి జరుగుతున్నాయా? మీ దృష్టిలో ఉండి పట్టంచుకోవడం లేదా? అని బాలినేని సీఎం జగన్‌తో వ్యాఖ్యానించినట్లు సమాచారం. వ్యతిరేక వర్గాలను ప్రోత్సహిస్తున్నారనే బాలినేనిపై వ్యతిరేక వర్గాలు ఫిర్యాదు చేయడం వెనుక ఎవ్వరు ఉన్నారని ఆయన సీఎంతో జగన్ దగ్గర ప్రస్తావించినట్లు సమాచారం. అయితే బాలినేని సీఎంజగన్ సముదాయించి, మీరు ఈ నిర్ణయం తీసుకోవడం సరికాదని, పరిస్థితులు చక్కదిద్దుతానని ఆయనకు నచ్చచెప్పినట్లు ≫2



## రాహుల్‌కు గుజరాత్ హైకోర్టు షాక్

### పరువు నష్టం కేసులో తాత్కాలిక స్టేకు తిరస్కృతి

**న్యూఢిల్లీ, మే 2:**రాహుల్‌గాంధీకి క్రిమినల్ పరువు నష్టంకేసులో గుజరాత్ హైకోర్టు షాక్ ఇచ్చింది. మోడీ ఇంటిపేరుతో చేసిన వ్యాఖ్యలపై నమోదయిన పరువునష్టంకేసులో రెండేళ్ల జైలుశిక్ష తీర్పుపై స్టేవిధించాలని కోరుతూ దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు తాత్కాలిక స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. సూరత్‌లోని దిగువకోర్టు రాహుల్‌పై పూర్ణేష్ మోడీ అనే బిజెపినేత దాఖలుచేసిన క్రిమినల్ పరువునష్టంకేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన సంగతి తెలిసిందే. దీనిపై జిల్లాకోర్టు, ఆపై హైకోర్టులో అప్పీలు దాఖలుచేసిన రాహుల్ గాంధీకి హైకోర్టు తాత్కాలిక స్టే మంజూరుకు నిరాకరించింది. గాంధీ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి మాట్లాడుతూ అత్యవసర విచారణ జరిపి తుది ఉత్తర్వులు జారీచేయాలని లేదా తాత్కాలిక స్టే ఉత్తర్వులు అయినా మంజూరుచేయాలని కోరారు. అయితే జస్టిస్ హేమంత్‌ప్రచ్ఛక్ తన ఉత్తర్వుల్లో ఈపరిస్థితుల్లో ఎలాంటి తాత్కాలిక ఉత్తర్వులు జారీచేయలేమన్నారు. రికార్డులు, ప్రొసీడింగ్స్ పరిశీలన తర్వాత ≫2

### మూడంచెల తనిఖీలు ఉన్నా..

## భద్రతపై అనుమానాలేనా!?

### తిరుమలకొండపై ఉగ్రవాదుల కదలిక పుకార్లు మాత్రమే!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల క్షేత్రంపై దేవదేవుడు వేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతతో బాటు, ప్రతిరోజూ కొండపైకి వస్తున్న లక్షమంది భక్తుల రక్షణకు మూడంచెల తనిఖీలు చేస్తున్నా అనుమానితుల కదలికలపై వచ్చే పుకార్లు భద్రత విభాగాలను ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. మన భద్రతపై మనవాళ్ళల్లోనే ఉన్న అనుమానం వీడటంలేదు. తిరుపతి అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రం నుంచి జిఎన్‌సి టోల్‌గేట్, ఆనందనిలయం పరిసరాల వరకు వేలసంఖ్యలో ఉన్న నిఘా నేత్రాలు, అదనంగా వేలసంఖ్యలో ఉన్న పోలీసు, నిఘాభద్రత విభాగం, ఆక్టోపస్ బలగాలు, ఎస్‌పిఎఫ్ సిబ్బందితోబాటు టిటిడి సెక్యూరిటీ సిబ్బంది అనుక్షణం అడుగడుగునా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నా చిన్నపాటి అలజడి జరిగితే హడావిడి కనిపిస్తుంటుంది. సోమవారం రాత్రి తిరుపతి జిల్లా పోలీసువిభాగానికి చేరిన మెయిల్‌కు తిరుమలలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో ఉన్నఫళంగా భద్రత విభాగాలు మరింత అప్రమత్తమయ్యాయి. భక్తులు బసచేసే యాత్రికుల వసతి సముదాయాలు(పిఎసి 1,2,3) చోట్ల, సిఆర్‌ఒ, ఆలయం పరిసరాలు, ఆలయానికి సమీపంలోని అర్చకనిలయం పరిసరాలను జల్లెడపట్టారు. కొండపై 24గంటలూ అప్రమత్తంగా వ్యవహరించే కమాండ్ కంట్రోల్ కేంద్రంలో కెమెరాల పనితీరును గమనించారు. ఏకధాటిగా ఏప్రిల్ 30వతేదీ ఆదివారం రాత్రి నుంచి మే 1వతేదీ సోమవారంరాత్రి వరకు జిఎన్‌సి టోల్‌గేట్ ,సిఆర్‌ఒ, ఆలయం ముందు భాగం, మాఢవీధుల్లోని పరిసరాలు, అన్నప్రసాద భవనం ప్రాంతాల్లోని సిసికెమెరాల పుటేజీలను మరోసారి



డిఐజి అమ్మిరెడ్డి

వెనక్కుతీసి నిశితంగా గమనించారు. అయితే ఎక్కడా కూడా అనుమానితుల కదలికలు లేరనే నిర్ధారణకు వచ్చి భద్రత దళాలు బెదిరింపు మెయిల్ సమాచారంగా ధృవీకరించారు. కొంతసేపటికే తిరుమలలోని భక్తులు, భద్రత బలగాలు ఉత్కంఠ నుంచి తేరుకున్నారు. ఈ నకిలీ మెయిల్ ఉత్తరభారతదేశం నుంచి పోలీ సులకు అందినట్లు తెలుస్తోంది. అయితే ఈ మెయిల్ ఎవరు, ఎందుకు పంపారనేకోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. 2018లో శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో తమిళనాడు చెన్నై నుంచి తీసుకువచ్చిన గొడుగులఊరేగింపులో ఉగ్రవాదులు కదలికలుండటం, అప్రమత్తమైన తమిళనాడు, చిత్తూరుజిల్లా పోలీసులు పుత్తూరులో ఉగ్రవాదులను పట్టుకోవడం జరిగిన విషయం తెలిసిందే.

**అనుక్షణం అప్రమత్తంగా ఉంటున్నా...** ≫2

## 16 మంది అంతర్‌రాష్ట్ర ఎర్రస్మగ్లర్లు అరెస్టు

### రూ.40లక్షల విలువైన ఎర్రదుంగలు స్వాధీనం

**చిత్తూరు, మే 2 ప్రభాతవార్త:** చిత్తూరు వెస్ట్ సర్కిల్ పోలీసులు సోమవారం అక్రమంగా తరలివెళ్తున్న 40 లక్షల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలను పట్టుకొని 16 మంది అంతర్‌రాష్ట్ర ఎర్రచందనం స్మగింగ్ ముఠా సభ్యులను అరెస్టు చేశారు. తిరుపతి శేషాచలం అడవుల నుండి భారీ ఎత్తున ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని వచ్చిన సమాచారంతో ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఎస్ఐబి ఎఎస్పీ శ్రీలక్ష్మీ పర్యవేక్షణలో చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తి నేతృత్వంలో చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్‌ఛార్జ్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్, గుడిపాల ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది ఎర్రదుంగలు, దొంగలను పట్టుకొన్నారు. చెన్నై-బెంగళూరు రోడ్డులో ఎంసిఆర్ క్రాస్ వద్ద పోలీసులు వాహ నాలు తనిఖీ చేస్తుండగా చిత్తూరు నుండి చెన్నై వైపుకు అతివేగంగా ఒక వాహనం ≫2



మంగళవారం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న వైవి సుబ్బారెడ్డి, అధికారులు

# నేడు ముఖ్యమంత్రి భోగాపురం పర్యటన

### అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన

**విజయనగరం (భోగాపురం), మే2 ప్రభాతవార్త:** జిల్లా చరిత్రలో మరుపురాని రోజు ఇది. జిల్లాను ప్రగతి పథాన పరుగులు పెట్టించే, అత్యంత ప్రతిష్టాత్మకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి బుధవారం ఉదయం శంకుస్థాపన చేయనున్నారు. దీంతో పాటుగా తారకరామ తీర్థసాగర్ జలాశయ ప్రాజెక్టు పెండింగ్ పనులకు, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు. వీటికి సంభందించి భోగాపురం సమీపంలోని సవరవల్లి వద్ద శిలాఫలకాల ఆవిష్కరణ అనంతరం, అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి పర్యటనకోసం జిల్లాయంత్రాంగం విస్తృత ఏర్పాట్లుచేసింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ≫2



మీడియాకు స్వీయ నియంత్రణ అవసరం
మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు 6లో

వార్త

వ్యక్తి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు, హృదయం.

-గాంధీజీ

# భాగ్యనగర వాసుల బాధలు!

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని పాలకులు శక్తివంచన లేకుండా కృషిచేస్తుంటే మరొక పక్క కొందరు రాజకీయనేతలు మరికొందరు దళారులు, ఇంకొందరు అవినీతి అధికారులవల్ల పరిస్థితి రాను రాను దారుణంగా తయారవుతున్నది. దక్షిణభారతదేశంలోనే స్థానికసంస్థలకు ఆదర్శంగా ఉండాల్సి నకార్పొరేషన్ పరిస్థితి రానురాను దిగజారుతున్నదనే ఆవేదన వ్యక్తమవుతున్నది. ఒకపక్క రోడ్ల వెడల్పు పేరుతో ఇళ్లు కూలగొడుతుంటే మరొకపక్క రోడ్లను ఆక్రమించుకుంటూ ఇష్టానుసారంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. కార్పొరేషన్ నుంచి అనుమతి పొందిన ప్లాన్‌లలో నిబంధనలకు విరుద్ధంగా మార్పులుచేసి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఎన్నో చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లుచేసి అమ్ముకున్నారు. చివరకు మురికికాల్వలను కూడా వదిలిపెట్టలేదు. డ్రైనేజీల సైజులు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇస్తున్నారు. దీంతో మురుగునీరు పట్టక పైపులుపగిలి రోడ్లపైకి ప్రవహిస్తుంది. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, ఫ్లూవంటి జ్వరాలేకాక డెంగ్యూలాంటి విషజ్వరాలు కూడా పెరిగిపోతున్నాయి. వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు చెప్తున్ననిధుల్లో ఏమేరకు క్షేత్రస్థాయిలో చేరుకుంటున్నాయో ఒక్కసారి నగరపరిస్థితి పరిశీలిస్తే చెప్పకనే చెబుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా మారిన వాతావరణ పరిస్థితుల్లో ఒకేసారి ఒకే ప్రాంతంలో కొన్ని నిమిషాల్లోనే కుండపోత వర్షంకురవడం, జలమయం కావడం, చకచకగా జరిగిపోతున్నది. ఈ పరిస్థితికి అను గుణంగా అధికారులు తమప్రణాళికను మార్చుకొనిఅమలు చేయలేకపోతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా మ్యాన్‌హోల్స్ సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. మొన్న, నిన్న పదినవర్షాలకు ఇద్దరుప్రాణాలు కోల్పోయారు. పాలకోసం వెళ్లినపదకొండేళ్ల చిన్నారి మ్యాన్‌హోల్‌లోపడి ప్రాణాలు వదిలింది. అలాగే మరొక కానిస్టేబుల్ విద్యుత్ స్తంభానికిఢీకొని కరెంట్ షాక్‌తో అసువులు బాశారు. మ్యాన్‌హోళ్లలో ఇలాప్రాణాలు కోల్పోవడం మొదటిసారికాదు. వర్షంపడుతుందంటేనే మ్యాన్‌హోళ్ల సమస్యలతో నగరవాసులు బెంబేలెత్తుతున్నారు. మురుగునీరు నిర్వహణకు యేటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. ప్రత్యేకంగా మ్యాన్‌హోల్స్ శుభ్రంచేసేందుకు మిని, భారీ ఎయిర్‌టెక్ యంత్రాలను అద్దెకు తీసుకొని నడుపుతున్నారు. వీటికి దాదాపు యేడాదికి పదికోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నట్లు అధికార వర్గాలే చెబుతున్నాయి. ఇక నాలాలపై ఆక్రమణల గూర్చి ఎంత తక్కువగా చర్చిస్తే అంతమంచిదేమో. ఈ నాలాలపై దాదాపు పదిహేనువేల ఆక్రమణ నిర్మాణాలు జరిగినట్లు అధికారవర్గాలే గుర్తించాయి. వీటిని తొలగించడం కంటే కొత్తగా నాలాలను నిర్మించడం మంచిదని అనేక తర్జన భర్జనల అనంతరం నిర్ణయానికివచ్చారు. నిధుల కొరతతో అది ఏమాత్రం ముందుకు సాగడంలేదు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు కూడాపెరిగిపోతున్నాయి. నగరంలో ప్రస్తుతందాదాపు రెండువేల ఎమ్‌ఎల్‌డీ మురుగునీరు ఉత్పత్తి అవుతున్నది. ఇందులో ప్రస్తుతం యాభైశాతం కూడా తరలించలేకపోతున్నట్లు అనధికార సమాచారం. నగరంలో అనేకప్రాంతాల్లో నాలాలు, డ్రైనేజీలు కలిసిపోయాయి. ఫలితంగా చిన్నచిన్నవర్షాలకే నగరవాసుల జీవనం అస్తవ్యస్తమవుతున్నది. హైదరాబాద్ నగరపాలన సంస్థకు సుదీర్ఘ చరిత్రఉంది. 1859వరకు హైదరాబాద్‌కు ప్రత్యేక పరిపాలనసంస్థ అంటూ ఏమీలేదు. మొదటిసారిగా మహ్మద్ కులీకుతుబ్ షాహీ కాలంలో పదిచదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చార్మినార్‌ప్రాంతంలో పన్నెండు మహల్లాలు (మండలాలు) విభజించారు. ఒక్కొక్క మహల్లాలో వీధికి ఇరువైపులా వెయ్యి ఇళ్లచొప్పున పన్నెండువేల ఇళ్ల నిర్మించారు. నగరపౌరులకు అవసరమైన ఆస్పత్రులు, పాఠశాలలు, ప్రార్థనా మందిరాల నిర్మాణంఆనాడే ప్రారంభమైంది. నగరపోలీసు కమిషనర్‌కు చీఫ్‌మెజిస్ట్రేట్ మున్సిపల్ కమిషన్ అధికారాలు అప్పగించారు. 1934లోప్రజలు పాలకమండలిని ఎన్నుకునే అవకాశం కల్పించారు. దీంతో సిటిజన్ కౌన్సిల్ ఆవిర్భవించింది. కానీ 1942లో ప్రభుత్వ అధికారులకు, పాలకమండలికి మధ్య వివాదం ఏర్పడడంతో కౌన్సిల్‌ను రద్దుచేసిపాలనా బాధ్యతలను అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత 1957లో సికింద్రాబాద్‌ను హైదరాబాద్‌లో కలిపి వందమున్సిపల్ డివిజన్‌తో కార్పొరేషన్ అవతరించింది. అలా అంచెలంచెలుగా ఎదుగుతూ 150 డివిజన్‌లతో నేడు అతిపెద్ద కార్పొరేషన్‌గా గుర్తింపు తెచ్చుకున్నది. అయితే భాగ్యనగర అభివృద్ధికి ఆదినుంచి ఎప్పటికప్పుడు కొందరు దళారులు మోకాలొడ్డుతూనే ఉన్నారు. సమర్థులైన అధికారులను పాలకులు నియమించినా వారిని క్షణాలమీద బదలీ చేయించగలిగిన సందర్భాలున్నాయి. అక్రమ నిర్మాణాలు, నాలాల ఆక్రమణలు ఒక్క రోజులో మూడోకంటికి తెలియకుండా జరిగేవికావు. కళ్లెదుట అంతంత భవనాల నిర్మాణం అవుతుంటే వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏంచేస్తున్నట్లు? వారిపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకంజవేస్తున్నారో అర్థంకాదు. ఇప్పటికైనా పాలకులు ఉపన్యాసాలు, హెచ్చరికలతో కాకుండా ఈ అక్రమాలకు అడ్డుకట్టవేసేందుకు చర్యలుచేపట్టాలి. గ్రామాల్లో నెలకొన్నపరిస్థితుల దృష్ట్యాహైదరాబాద్‌కు వలసబాటలు పెరిగిపోతున్నాయి. 2011జనాభా లెక్కలప్రకారందెబ్బై రెండు లక్షలవరకు ఉంది. ఇప్పుడది అనధికారికంగా కోటి యాభై లక్షలవరకు ఉండవచ్చని అంచనా. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



హైసెన్‌బర్గ్

## ప్రజావాక్కు



### సున్నితత్వం చూపిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రభుత్వానికిసమస్యపట్ల అవగాహన, పరిష్కారంపట్ల చిత్తశుద్ధి, స్పందించేగుణంలో సున్నితత్వంఉంటేనే సుపరిపాలనసాధ్యం. నేడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఒక నూతన విధానం ఎంతో ప్రశంసనీయం. పదవ తరగతి దాటిన విద్యార్థులకు దరఖాస్తుతో సంబంధం లేకుండానే కులధ్రువీకరణ పత్రాలు అందచేయడం ఒకమంచి ప్రయత్నం. సున్నితమైన స్పందనకు నిదర్శనం. పైకిచిన్నవిషయంగా కనబడుతున్నా, కులధ్రువీకరణ పత్రాలుసంపాదించడానికి ఆయా వర్గాలు, ప్రత్యేకించి పేదలు, ఆదివాసీలు, దళితులు ఎంత కష్టపడాల్సి వస్తుందో చెప్పనలవి కాదు. పదవ తరగతి, ఇంటర్మీడియేట్, డిగ్రీ పూర్తి చేసి పై చదువు కోసం దరఖాస్తు చేస్తే కులధ్రువీకరణ పత్రం జత చేయడం తప్పనిసరి. ఒకవైపు జాయిన్ అవ్వాల్సిన సమయం దాటిపోతోంది. మరోవైపు ఎప్పటికీ సంబంధిత కార్యాలయం నుండి ఉలుకూపలుకు ఉండదు. ఫైల్ సులభంగా కదలదు. కదలించుకోగల శక్తిపేద కుటుంబానికి ఉండదు. వెరసి పాస్ అవ్వడం కన్నా ఆయా పత్రాలు పొందడం పెద్ద గగనం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఉద్యోగాల రోస్టర్ జాబితాల్లో వ్యత్యాసాలు!

గురుకుల నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించి 9210 పోస్టులకు9రకాలపరీక్షలకు గురుకులనోటిఫికేషన్ జారీ చేశారు. గత సంవత్సరం నుండి జాప్యం చేసి ఏప్రిల్ ఐదో తేదీన ప్రకటనలు జారీచేశారు. ఏప్రిల్ 12నుండి వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ 17నుండి గురుకుల డిగ్రీకళాశాల, జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులకు, 24నుండి ఆర్ట్, క్రాఫ్ట్, లైబ్రరీ, మ్యూజిక్, పి.డి, పి.జి టిపోస్టులకు 28 నుండి టి.జి.టి పోస్టులకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది. అన్ని రకాల ఉద్యోగ పరీక్షలకి భిన్నంగా బాలికల గురుకుల బాలుర గురుకుల అని వేర్వేరు కళాశాలలు, పాఠశాలలు ఉండడం వల్ల సర్వీస్ సబార్డినేట్ రూల్స్ 22ఏ ప్రకారం బాలిక గురుకులాల్లో స్పెషల్ కోటాలో కేవలం మహిళా అభ్యర్థులకు అవకాశం కల్పించారు.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### తస్మాత్ జాగ్రత్త

ఏఆదాయం లేని వారికి, వయోవృద్ధులకు, ఒంటరి మహిళలకు కెసిఆర్ పెన్షన్ రూపంలో డబ్బులు ఇస్తుంటే నిత్యావసర ధరలను పెంచుతూ కెసిఆర్ ఇస్తున్న డబ్బులని మోడీ తీసేసుకుంటున్నారు. కెసిఆర్ ఇచ్చేవారయితేమోడీ తీసుకునే వారు. తీసుకునే వారికి ఓటువేస్తే కెసిఆర్ పథకాలన్నీ రద్దు అవుతాయి. ప్రజలు మళ్లీ పేదరికంలోకి వెళిపోతారు.

-మిథునం, హైదరాబాద్

### పిల్లలకు విలువలు నేర్పండి

వేసవి సెలవుల్లో పిల్లలందరూ సేద తీరేందుకు బావులు, చెరువులలో ఈతకు వెళ్లేటప్పుడు ప్రమాదాలు జరిగేఅవకాశం ఉండడంవలన తల్లిదండ్రులందరూ అప్రమత్తంగా ఉండండి. అలాగే మైనర్ పిల్లలకి వాహనాలు ఇవ్వకండి. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంచండి. సెల్‌ఫోన్లలో ఆటలు కాకుండా, శారీరక శ్రమకలిగించే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వం డి. తద్వారా క్రీడాస్ఫూర్తి పెరిగి ఒత్తిడికి దూరంగా ఉండేటట్లు నేర్పండి. సంబంధాలుతెలియచేయడానికి నాన్నమ్మ, అమ్మమ్మలుఉండేగ్రామాలకు తీసుకువెళ్లండి. మంచి విలువలు తెలి యచేసే పుస్తకాలు చదివించండి. విహార యాత్రలకు తీసుకు వెళ్లండి. వీలైనంత వరకు పిల్లలతో గడపడానికి ప్రయత్నించండి. జీవితం అంటే కేవలం డాక్టర్లు, ఇంజినీర్లు అనే భావననుండి ముందు తల్లిదండ్రులు గ్రహించి పిల్లలకి మంచి వ్యక్తిత్వం నేర్పండి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### పడకేసిన పురపాలన!

చేసిన పనులకు బిల్లులు రాక కొన్ని పట్టణాల్లో అసలు పనులే చేయక కొన్ని పట్టణాల్లో పురపాలక మండలి సమావేశాలు రసాభసగా మారుతున్నాయి. ప్రజలకు మొహం చూపించలేకపోతున్నామని వార్డ్ కౌన్సిలర్లు సమావేశాల్లో వాపోతున్నారు. పాలక పక్షం సభ్యులే గళంవిప్పితే మీడియా ద్వారా వాస్తవాలు తెలుస్తున్నాయి. అదే ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నిస్తే నిబంధనలకు వ్యతిరేకంగాపోలీసుల చేతబయటకు గెంటేస్తున్నారు. గ్రామపంచాయతీల్లో పరిస్థితి మరింత అధ్వానంగాఉంది. నిధులు లేక చాలా గ్రామాల్లో వీధి దీపాలు కూడా వెలగని దుస్థితి నెలకొంది. తాగునీటి సరఫరావ్యవస్థకూడా అస్తవ్యస్తంగా మారింది. ఎమ్మెల్యేలు గ్రామాలకు వస్తే ప్రజలు ఛీ కొడుతున్నారు. అంటించిన స్టిక్కర్లు కుక్కలు పీకుతున్న ఘటనలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. పరిస్థితి చేయిదాటిపోవడంతో మంత్రులు బెదిరింపులకు దిగుతున్నారు. బాధ్యతలేని పాలకులతో ప్రజలకు నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కల్వర్ట్‌ల నిర్మాణాలు చేపట్టాలి

చాలాచోట్ల కల్వర్ట్‌ల నిర్మాణాలు నత్తనడకన కొనసాగుతున్నాయి. కల్వర్ట్‌ల నిర్మాణం ఆలస్యంగా జరగడం వల్ల ఇలాంటి మార్గాలగుండా ప్రయాణం చేసేవారు అవస్థలకు గురవుతున్నారు. నిదానంగా పనులు జరుగుతున్న కల్వర్ట్‌ల పనులు వేగంగా జరిగేటట్లు గుత్తేదారులను ఆదేశించాలి. ప్రజలకు జరుగుతున్న అసౌకర్యాన్ని సంబంధిత అధికారులు గ్రహించి, కల్వర్ట్‌ల పనులలో నాణ్యతతో శరవేగంగా జరిగేటట్లు చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అలంకార ప్రాయంగా బిసి కమిషన్‌లు!

*బిసి సంక్షేమం, అభివృద్ధిపై బేరీజు వేయడానికి జనాభా లెక్కల సేకరణలో భాగంగా ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి బిసి జనాభా గణన నిర్వహించాలి. బిసిలపై దాడులు జరిగినప్పుడు బిసి కమిషన్‌లు సుమోటోగా కేసు నమోదు చేసి విచారించి, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. రిజర్వేషన్ ఫలాలు బిసిలలోని అన్ని కులాలవారికి సమానంగా అందించడానికి గాను బిసికులాల కేటగిరిల విభజనకు నియమించిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను త్వరితంగా తెప్పించి అమలు చేయాలి.*



అన్నవరపు బ్రహ్మయ్య

కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలలో ఏర్పాటు చేసిన బిసి కమిషన్‌లు అలంకారప్రాయంగా, అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు బిసిలను మోసగించడానికి ఉపయోగపడే కేంద్రాలుగా పనికి వస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు మేరకు కేంద్రప్రభుత్వంతోపాటు రాష్ట్రాలలో శాశ్వత బిసి కమిషన్‌లు ఏర్పడినా ఆచరణలో ఆయా కమిషన్లు బిసిలకు ఎటువంటి ప్రయోజనాన్ని కలిగించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం బిసి కమిషన్‌లు బిసిల సంక్షేమానికి సంబంధించి చేసే సిఫార్సులకు చట్టబద్ధత లేకపోవడమే. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బిసిల సంక్షేమానికి సంబంధించి 1950లో కాకా కలేల్కర్ కమిషన్, 1970లలో బి.పి మండల్ కమిషన్ అనే రెండు వెనుకబడిన తరగతుల కమిషన్‌లు ఏర్పాటయ్యాయి. మొదటి బిసి కమిషన్ కాకా కలేల్కర్ కమిషన్‌ను 1953లో కాకా కలేల్కర్ అధ్యక్షతన ఏర్పడింది. ఈకమిషన్ 1955, మార్చి 30వ తేదీన నివేదిక అందచేసింది. దేశవ్యాప్తంగా 2,399వెనుకబడిన కులాలుండగా, అందులో జనజీవన స్రవంతిలో సంప్రదాయ వృత్తులు నిర్వహించే కులాలు 837 ఉన్నట్లు పేర్కొంది. బిసి సంక్షేమానికి సంబంధించి అనేక సూచనలు చేసింది. ప్రధానంగా అన్నిరకాల వృత్తి, ఉద్యోగాలలో బిసిలకు 70రిజర్వేషన్లు కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వపరమైన ఉన్నత ఉద్యోగాలలో అంటే క్లాస్-1ఉద్యోగాలలో 25శాతం, క్లాస్-2లో 33.5 శాతం, క్లాస్ 3-4 ఉద్యోగాలలో 40 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నివేదికను అందచేసింది. అయితే ఆ నివేదికలో కనీసం ఒక్కసిఫార్సును కూడా అమలు చేయకుండా ఆ కమిషన్ నివేదికను ప్రభుత్వాలు బుట్టదాఖలు చేశాయి. రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ 1979లో బి.పి మండల్ అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది. ఈ కమిషన్ ఒబిసిలకు ఉద్యోగాలు, విద్యలో 27శాతం రిజర్వేషన్‌తోపాటు రాజకీయంగా కూడా చట్టసభలలో ఒబిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని, ప్రమోషన్లలో బిసిలకు రిజర్వేషన్ అమలు చేయాలనే తరహా అనేక సూచనలు చేసింది. 1990లో కేంద్రప్రభుత్వం కమిషన్ ప్రతిపాదనలను అమలు చేయాలని నిర్ణయించింది. మండల్‌కమిషన్‌ను అమలు చేయాలనే నిర్ణయంపై భారతదేశం అంతటా నిరసనలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత ఈ అంశాన్ని సుప్రీంకోర్టులో లేవనెత్తారు. ఈ కేసును తరచుగా ఇందిరా సాహ్నీ తీర్పు అని పిలుస్తారు. ఈ తీర్పులో సుప్రీంకోర్టు ఒబిసిలకు 27 శాతం రిజర్వేషన్‌ను సమర్థించింది. మండల్ కమిషన్ చేసిన సూచనల్లో కేవలం విద్యా, ఉద్యోగాల్లో మాత్రమే అమలు చేస్తూ మిగిలిన సూచలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బిసిలకు రక్షణ, సంక్షేమానికి సంబంధించి భారత రాజ్యాంగంలో నిర్దిష్టంగా ప్రస్తావించలేదు. కానీ దేశవ్యాప్తంగా వివిధ కులాలకు చెందిన నాయకులు, ప్రజలు తమను బిసి కులాల జాబితాలో చేర్చాలని, తమ విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేయడం, ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎటువంటి నిబంధనలు పాటించకుండానే ఆయా కులాల విజ్ఞప్తులను అంగీకరించడం చేస్తున్నాయి. ఆ తర్వాత బిసి కులాలకు చెందిన నేతలు ప్రభుత్వాల నిర్ణయాలను కోర్టులో సవాలు చేయడం, ఆ తర్వాత ఆయా కులాలను బిసిలుగా పరిగణించవచ్చునా? లేదా అనే విషయాన్ని నిర్ధారించడానికి కమిషన్‌లు నియమించడం ఆనవాయితీగా మారింది. ఇటువంటి స్థితిలో 1992లో సుప్రీంకోర్టులో దాఖలైన ఇంద్ర సాహ్నీ కేసు తీర్పు సందర్భంగా వెనుకబడిన తరగతుల ప్రయోజనాలు, రక్షణ, సంక్షేమం కోసం శాశ్వత సంస్థను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. వెనుకబడిన తరగతుల జాబితాలో కొత్త కులాలను చేర్చడం, తొలగించడం వంటి అంశాలను కూడా ఈ సంస్థ పరిశీలించాలని కోర్టుపేర్కొంది. ఈ ఆదేశాలకు అనుగుణంగా పార్లమెంటు 1993లో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చట్టాన్ని ఆమోదించింది. నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌ని ఏర్పాటు చేసింది. వెనుకబడిన తరగతుల ప్రయోజనాలను




మరింత ప్రభావవంతంగా కాపాడేందుకు 2017లో 123వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టారు. రాజ్యాంగం (102, సవరణ చట్టం), 2018 ఎన్‌సిబిసిని రాజ్యాంగబద్ధం చేసింది. రాజ్యాంగంలోని కొత్త ఆర్టికల్ 338-బిని చేర్చింది. ఈ బిల్లు ఆగస్టు 2018లో రాష్ట్రపతి ఆమోదం పొంది నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి రాజ్యాంగ హోదాను అందించింది. ఈ కమిషన్ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేస్తుంది. నేషనల్ కమిషన్ ఫర్‌బ్యాక్‌వర్డ్ క్లాసెస్ రాజ్యాంగపరమైన విధుల విషయానికివస్తే సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడం, వారివెనుకబాటు పరిస్థితులను అర్థంచేసుకోవడం, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి సిఫార్సులు చేయడం వంటి అంశాలను ఆర్టికల్ 340లో ప్రస్తావించారు. 102వ రాజ్యాంగ సవరణ చట్టం కొత్త ఆర్టికల్ 338బి-342ఎలను చొప్పించింది. సవరణ ఆర్టికల్ 366లో కూడా మార్పులను తీసుకువస్తుంది. ఎన్‌సిబిసికి రాజ్యాంగపరంగా విస్తృత అధికారులు ఉన్నప్పటికీ అవి రికార్డులకే పరిమితం అవుతున్నాయి. చట్టం ప్రకారం సామాజికంగా భద్రతపరంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల వారికి సంబంధించిన అన్ని విషయాలలో కమిషన్‌కు దర్యాప్తు చేసే అధికారం ఉంది. పాత కాకా కలేల్కర్, బి.పి మండల్ బిసి కమిషన్‌కు బిసిలకు సంబంధించిన కేసులను విచారించే అధికారంలేదు. కానీ కొత్త కమిషన్ బిసిలకు సంబంధించి రిజర్వేషన్లతోపాటు అభివృద్ధి, ఇతర అంశాలకే సంబంధించి విచారించే అధికారం ఉంది. కొత్త ఎన్‌సిబిసికి వెనుకబడిన తరగతుల ఫిర్యాదుల విచారణ, పరిష్కారం చేయగల అదనపు విధిని అప్పగించారు. కమిషన్ బిసిల బాగోగులకు సంబంధించి రాష్ట్రపతికి ప్రతియేటా లేదా అవసరమైన సమయాలలో కమిషన్ నివేదికలను అందచేయాలి. రాష్ట్రపతి అటువంటి నివేదికలను పార్లమెంటు ముందు ఉంచుతారు. అటువంటి నివేదిక లేదా దానిలోని ఏదైనా భాగం, ఏదైనా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఏదైనా విషయానికి సంబంధించిఉంటే అటువంటి నివేదిక కాపీని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలి. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి, పురోగతికి సంబంధించిన విధులను ఎన్‌సిబిసికి నిర్వర్తించాలి. ఆయా అంశాలకు సంబంధించిన కేసులకు కమిషన్ విచారించాల్సి ఉంటుంది. కేసులను విచారిస్తున్నప్పుడు కమిషన్‌సివిల్ కోర్టుకున్న అన్ని అధికారాలను కలిగి ఉంటుంది. కాని ఇప్పటివరకు ఆయా అంశాలకు సంబంధించిన కేసులను కమిషన్ విచారించడంలో శ్రద్ధ చూపడం లేదు. ఆర్టికల్ 342-ఎ ప్రకారం ఏదైనకులం వెనుకబడిన జాబితాలో చేర్చడానికి లేదా తొలగించడానికి కమిషన్ సిఫార్సు చేయవచ్చు. అయితే ఆ సిఫార్సులకు పార్లమెంటు సమ్మతిని తీసుకోవడం తప్పనిసరి. దాంతో ఈ అంశానికి సంబంధించి కమిషన్ నిర్ణయం చేసినా, పార్లమెంటు ఆమోదం లభించకపోతే కమిషన్ నిర్ణయంవల్ల ప్రయోజనం లేకుండాపోతున్నది. చట్టసభల అనుమతి తీసుకోవాలనే నిబంధన వల్లే రిజర్వేషన్లు అనేవి రాజకీయ పార్టీల ఎత్తుగడలకు వేదికగా మారాయి. కొత్త ఎన్‌సిబిసి చట్టంలో వెనుకబడిన తరగతులకు సంబంధించిన సామాజిక న్యాయం, విద్యా, ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలపై కమిషన్ చేసే సిఫార్సులను ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాలనే నిబంధన లేదు. దాంతో కమిషన్ ఎంతో ఉన్నతంగా సిఫార్సులు చేసినప్పటికీ ప్రభుత్వాలు అమలు చేయకపోతే ఆ సిఫార్సులన్నీ బూడిదలో పోసిన పన్నీరు మాదిరి అవుతుంది. అంతేకాకుండా కమిషన్‌లో కూడా నిరాశ ఏర్పడుతుంది. ఎన్‌సిబిసి పేరుకు మాత్రమేరాజ్యాంగ హోదా. ఈహోదా కారణంగా కమిషన్ ఛైర్మన్, సభ్యులకు మర్యాదలు లభించడం మినహా ఆచరణలో బిసిలకు ఎటువంటి ప్రయోజనం లేదు. సుప్రీంకోర్టు తీర్పుతో ఏర్పడిన నేషనల్ బిసి కమిషన్‌తోపాటు వివిధరాష్ట్రప్రభుత్వాలు కూడా రాష్ట్రస్థాయి బిసి కమిషన్‌లను ఏర్పాటు చేశాయి. వివిధ రాష్ట్రాలలో ఏర్పడిన కమిషన్‌లు ఆయా రాష్ట్రాలలోని బిసిల సంక్షేమం, విద్యా, ఉద్యోగ, ఉపాధి అభివృద్ధికి కృషి చేయాలి. ఆయా రాష్ట్రాలలో ఏదైన కులం బిసి జాబితాలో చేర్చాలన్నా లేదా తొలగించాలన్నా రాష్ట్రాలలోని బిసి కమిషన్‌ల సూచనలు చేయవచ్చు. అయితే కమిషన్‌లు చేసే సిఫార్సులను కచ్చితంగా అమలు చేయాలన్న నిబంధన లేకపోవడం వల్ల రాష్ట్రాలలోని బిసి కమిషన్‌లు కూడా అలంకారప్రాయంగానే ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో బిసి కులాలకు నిజమైన ప్రయోజనం కలగాలంటే బిసికమిషన్లు చేసే సిఫార్సులను అధికారపార్టీల దయపై ఆధారపడి కాకుండా స్వేచ్ఛగా అమలు చేయాలి. బిసి కమిషన్‌ల సిఫార్సులకు చట్టసభల ఆమోదం పొందాలనే నిబంధన తొలగించాలి. బిసి కమిషన్‌లు అలంకారప్రాయంగా లేదా అధికారంలో ఉన్నరాజకీయ పార్టీలకుఆయుధంగా మారకూడదు. ●

# ప్రజల సమస్యలను పరిష్కరించే పాలనాక్షేత్రం!

డాక్టర్ తిరునహరి శేషు

హుస్సేన్‌సాగర్ తీరాన ఒకవైపు బుద్ధుడు మరొకవైపు అంబేద్కర్ మధ్యలో ఇండోపర్షియన్ శైలితో నిర్మాణమైన తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయం ఏప్రిల్ 30న కొలువు తీరింది. చార్మినార్, బిర్లామందిర్, గోల్కొండ తర్వాత హైదరాబాద్ శిఖలో రాష్ట్ర సచివాలయం మరొక మణిహారంగా కనువిందు చేయబోతోంది. 28 ఎకరాల ప్రాంగణంలో 635 గదులు 30 సమావేశ మందిరాలు 24 చాంబర్‌లు ఆరు బ్లాక్స్‌తో దేశ పార్లమెంటు భవనానికి (సెంట్రల్ విస్టా) దీటుగా కొలువుతీరనున్న శ్వేతసౌధం తెలంగాణ ఆత్మగౌరవ కీర్తిపతాకంగా రాష్ట్ర సచివాలయం నిలవబోతుంది. పాత సచివాలయాన్ని కూల్చివేసి 617 కోట్ల రూపాయల వ్యయంతో అదే ప్రదేశంలో కొత్త సచివాలయాన్ని నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించిన సమయంలో వచ్చిన విమర్శలను తోసిరాజని విమర్శలకు వెరవక 26నెలల్లోనే నిర్మాణం పూర్తిచేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరుతో రాష్ట్ర సచివాలయాన్ని అందుబాటులోకి తెచ్చి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు కృషికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయి. 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాత సచివాలయంలోకి సమతా బ్లాక్‌కి హైదరాబాద్‌లో ఉన్న ప్రతిరోజు వచ్చి తన విధులు నిర్వర్తించేవారు. సచివాలయానికి రావడం తన విధి బాధ్యతగా వైఎస్ భావించేవారు. రాజశేఖర్ రెడ్డితోపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు సచివాలయానికి వచ్చే తమ విధులను నిర్వర్తించేవారు. కానీ ఇందుకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కె.చంద్రశేఖర్ రావు మాత్రం సచివాలయానికి రాకుండా ముఖ్యమంత్రి అధికారిక నివాసం ప్రగతిభవన్ నుండే ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం ప్రభుత్వ అధికారులను ప్రగతిభవనకే పిలిపించుకోవడం ప్రగతి భవన్ నుండి ఫైళ్లక్లియరెన్స్ చేయడం విమర్శలకు గురైంది. ఒక ప్రధాన



ఉపాధ్యాయుడు పాఠశాలకి ఒక ప్రిన్సిపాల్ కళాశాలకి రాకపోతే పాఠశాల కళాశాల నిర్వహణ ఎలాఉంటుందో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయానికి రాకపోతే అది అధికారుల ఉద్యోగుల పనితీరుపై ప్రభావం చూపెడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమైనాయి. సచివాలయానికి వెళ్లకపోవడంపై తనపై వస్తున్న విమర్శలకు సమాధానంగా ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే సచివాలయం అని చెప్పిన ముఖ్యమంత్రి మరి ఇప్పుడు ప్రారంభమైన కొత్త సచివాలయానికైనా వస్తారా లేదా తన అధికారిక నివాసమైన ప్రగతి భవన్ నుండే విధులు నిర్వర్తిస్తారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వందలాది మంది సామాన్య ప్రజలు తమ సమస్యలను మంత్రులకి అధికారులకి విన్నవించుకోవడానికి ప్రతిరోజుసచివాలయం గడప తొక్కేవారే. కానీ రాష్ట్రవిభజన తరువాత గతంతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రసచివాలయానికి సామాన్య ప్రజలరాక గణనీయంగా తగ్గిపోయిందనే చెప్పాలి. దీనికి ప్రధాన కారణం మంత్రులు, అధికారులు అందుబాటులో ఉండకపోవడం. ఉన్నా ఆ సమస్యల వినతులపట్ల సరిగా స్పందించకపోవడం రాజప్రసాదాన్ని తలపిస్తున్న కొత్త సచివాలయం అయినా ప్రజాక్షేత్రంగా పనిచేయబోతుందా, ప్రజల సమస్యలకి వినతులకు పరిష్కారం చూపిస్తుందని వచ్చే ప్రజల ఆశల సౌదంగా పనిచేస్తుందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కోట్ల రూపాయల ప్రజాధనంతో చాలా వేగంగా ప్రగతి భవన్ రాష్ట్రసచివాలయం సమీకృత జిల్లాకలెక్టరేట్లు ఎంఎల్‌ఏల క్యాంపు కార్యాలయాలు నిర్మించిన ప్రభుత్వం అంతేవేగంగా పేదప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేకపోయిందనే ప్రశ్నలు సాధారణ ప్రజల నుండి ఎదురవుతున్నాయి. కాబట్టి ప్రభుత్వాల ప్రాధాన్యతాక్రమంలో ప్రజల సమస్యలు అవసరాలు ప్రధాన అజెండగా ఉండాలనేదే తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష. ఆ ఆకాంక్షల మేరకు తెలంగాణ ప్రభుత్వం పనిచేయడమే కాదు సచివులు ఉండే సచివాలయం ప్రజల సమస్యలను పరిష్కరించే ఆలయంగా ప్రజాక్షేత్రంగా పనిచేస్తే అది తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రభుత్వ భవనంగా కాకుండా ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే ఒక సౌదంగా మిగిలిపోతుంది. ●

# జనాభానిధితోనే దేశ ఆర్థికాభివృద్ధి



డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

మనదేశం జనాభా నిధితో లేదా డెమోగ్రాఫిక్ డివిడెండ్‌తో ఆర్థికాభివృద్ధి జరిగితే దేశం సంక్షేమ రాజ్యంగా ఉంటుంది. వయసుపరంగా శ్రామిక జనాభా 15 నుంచి 64సంవత్సరాల మధ్య ఉన్నవారి శాతం మొత్తం జనాభాలో ఎక్కువగా ఉంటే పిల్లలు, వృద్ధుల శాతం తక్కువగా ఉంటే దానినే జనాభా నిధి లేదా డెమోగ్రాఫిక్డివిడెండ్ అనిఅంటారు. మనదేశంలో శ్రామికజనాభా 15నుంచి 64సంవత్సరాల వయస్సువారు జనాభాలో 68 శాతంగా ఉంది. అందుకే మన దేశాన్ని యంగ్ ఇండియా అని కూడా అంటారు. అంతేకాకుండా ఈ శ్రామిక జనాభా ఇంకా మనదేశంలో 35 సంవత్సరాల వరకు ఇదే శాతంలో ఉంటుందని ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన అభివృద్ధి నిధిగా ఉంటుందని నిపుణుల అభిప్రాయం. ఆర్థికాభివృద్ధికి శ్రామికులే మూలాధారమని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తులు పెరిగినా ఉద్యోగితఉపాధి లేనిదే వస్తూత్పత్తికి డిమాండ్ ఉండదు. అప్పుడు దేశంలో ఆర్థిక వృద్ధి ఉంటుంది కానీ ఆర్థికాభివృద్ధి ఉండదని మన అందరికి తెలిసిందే. శ్రామిక జనాభాకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించగలిగితే వీరు తక్కువవేతనాలకే ఉత్పత్తిప్రక్రియలో ఉన్నందువలన మన శ్రామికుల ద్వారా రాబోయే 30 సంవత్సరాలలో దేశంలో స్థూల జాతీయోత్పత్తిని రెండు రెట్లు చేయవచ్చునని ఒక అంచనా. అందుకే జనాభానిధిని ఆర్థికాభివృద్ధిలో మమేకం చేయాలి. వారికి ఉపాధి కల్పించాలి. అంతేగాని ఉచితాలవైపు వీరు ఎగబడేలా చేయకూడదు. నేడు దేశంలో 85కోట్ల మంది ఉచితాలు పొందుతున్నారనేది మరువరాదు. వీరిని ఆర్థికాభివృద్ధిలో మమేకం చేయనందు వలన ఉచితాలవైపు పరుగులు తీస్తున్నారు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2023లో మనదేశ జనాభా 142.86 కోట్లతో చైనా కన్నా 2.9 మిలియన్ల జనాభా ఎక్కువగా ఉంటుంది. అయితే ప్రపంచంలో మొదటిస్థానంలోకి వస్తున్నజనాభాను జనాభా నిధిగా మార్చుకోగలమా? దేశానికి భారంగా ఉంటుందా? అనేది మన ఆర్థికాభివృద్ధిలో ఉపాధి కల్పన విధానాలపై ఆధారపడి ఉంటుంది. వారి విద్యనైపుణ్యాలలో ఆరోగ్య, ఉపాధి అవకాశాలు జనాభాను నిధిగా మార్చుకునే విధంగా కల్పించాలి. ఉచితాలపై ఆధారపడి బతికే విధంగా ప్రభుత్వ విధానాలు ఉంటాయనేది ముఖ్యమా? మానవాభివృద్ధి రీత్యా దేశం 191దేశాలలో 132గా ఉన్నదంటే మనదేశ పౌరులు విద్యా వైద్యం ఉపాధి అవకాశాల రీత్యా వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడంలేదని తెలుస్తున్నది. హ్యాపీనెస్ ఇండెక్స్ రీత్యా భారత ప్రజలు 153 దేశాలలో 144వ స్థానంలో ఉన్నారు. లోపభూయిష్టమైన ఆర్థిక వృద్ధి ఫలితం ఇది. 122 దేశాలలో మంచినీళ్లు లభించిన వాటిలో 120వ దేశం మనదే అంటే ఆశ్చర్యమేస్తుంది. పరిశుభ్రమైన ఆహారం స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యం లేకపోవడం వలన ప్రజల ఉత్పాదకతను ఆరోగ్యాన్ని వారి అభివృద్ధిని ప్రభుత్వాలు కుంటుపరుస్తున్నాయని చెప్పకతప్పదు. ఆరోగ్య సంరక్షణలో 66వ స్థానంలో మనదేశం ఉన్నది. అయితే మూడవ అతిపెద్ద మందుల తయారీ దేశం మనదే. ఇదే ఆర్థికపరమైన వైపరీత్యం. పేరుకేమో స్థూల జాతీయ ఉత్పతిరీత్యా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మనది. ఈ పెరుగుతున్నదాయాలు ఎవరి జేబుల్లోకి పోతున్నాయో పాలకులకు తెలియదా? అంతర్జాతీయ శ్రామిక సంస్థప్రకారం 2016-17లో 22.58 శాతం యువత నిరుద్యోగంలో ఉండగా 2020-21 నాటికి 28.26 శాతానికి పెరిగి ఆగస్టు 2021లో 32.03 శాతానికి పెరిగింది. ఇది నేడు 37 శాతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రకారం 13-35 మధ్య వయసు ఉన్నవారు యువత. వీరే దేశానికి వెన్నెముక. అటు ప్రభుత్వాలు ఇటు పెట్టుబడిదారులు మన యువశక్తిని ఉపయోగించుకోలేక జనాభా నిధిని దుర్వినియోగం చేస్తున్నారని ఇప్పటికైనా గ్రహించాలి. ప్రభుత్వం ప్రజల నుండి గడిస్తున్న ఆదాయాలు ఎవరి ప్రయోజనాల కోసం ఖర్చు చేస్తున్నారు. 2014లో స్థూల జాతీయోత్పత్తిలో కేవలం 1.2 శాతం ఆరోగ్యంపైన ఖర్చుపెట్టగా 2022 నాటికి 2.1 శాతానికి మాత్రమే పెరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో విద్యపైన మన ప్రభుత్వాలు ఖర్చు పెట్టేది మూడు శాతం కన్నా తక్కువ. ప్రపంచ దేశాలలో విద్యపైన ఆరోగ్యంపైన అతి తక్కువగా ఖర్చుపెట్టుతున్నది మనదేశంలో మాత్రమే. సెంటర్ ఆఫ్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం 2024 సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగిత ఉన్నది. పనిచేసే వయసులో ఉన్నవారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలు పంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేది వారు. అటువంటి వారే నిరాశనిస్పృహలతో ఉంటే ఇక దేశానికి దిక్కెవరు? మన పాలకులు నమ్మినట్లుగా ఆర్థికాభివృద్ధి జరిగితే చాలదు. మనదేశ జనాభా ఉత్పత్తికారకంగానో వినియోగకారకంగాను సంపూర్ణంగా వినియోగించలేకపోవడం వలన జనాభా నిధిని దుర్వినియోగం చేస్తున్నాం. అసంఘటిత రంగంలోనే 94 శాతం శ్రామికులు జీవనోపాధి పొందుతున్నారు. వీళ్లందరూ తాత్కాలిక శ్రామికులు వీరికి ఉద్యోగ భద్రతగాని కనీస వేతన సదుపాయాలు గాని లేనందువలన తక్కువ జీవన ప్రమాణాలతో వస్తుసేవల వినియోగం ఆశించిన మేరకు చేయలేని వారిగా మిగిలారు. వీరి వినియోగం తక్కువగా ఉన్నప్పుడు వస్తు సేవలను డిమాండ్ లేనప్పుడు ఇంకా ఉత్పత్తి జరిగే అవకాశాలు తక్కువ. ఇది మరలా నిరుద్యోగానికి దారితీస్తుంది. కావున మనం జనాభా నిధిని దేశ భవిష్యత్తు కోసం సద్వినియోగం చేసుకోవాలి. ●

## రైతులకు ఎల్లవేళలా సహాయక చర్యలు అందించాలి

**కాకినాడజిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**



**కాకినాడ బ్యూరో మే2 (ప్రభాతవార్త):** రైతులకు ఎల్లవేళలా సహాయక చర్యలు అందించాలని కాకినాడ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎస్.ఇలాక్కియ అధికారులను ఆదేశించారు.మంగళవారం కాజులూరు మండలంలో పర్యటించారు. ఉపరితల ద్రోణి ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున రబీ సీజన్‌కు సంబంధించి

తరువాయి 6లో..





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# సి.ఎం. కొవ్వూరు పర్యటన మే 24కి వాయిదా

- వాతావరణ పరిస్థితులు దృష్ట్యా వాయిదా
- హెూంమంత్రి తానేటి వనిత ప్రకటన

**రాజమండ్రి బ్యూరో మే2 (ప్రభాతవార్త):** తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో ఈ నెల 5న జరగాల్సిన ముఖ్యమంత్రి పర్యటన మే 24కు వాయిదా పడినట్లు రాష్ట్ర హెూం మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, వర్షాలు కారణంగా సిఎం పర్యటన వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం కొవ్వూరు క్యాంపు కార్యాలయం నుండి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'వాలంటీర్లకు

- తరువాయి 6లో..





# భూములు స్వాధీనం

- ఆర్డీఓ చైత్ర వర్షిణి

**రాజమండ్రి బ్యూరో మే2 (ప్రభాతవార్త) :** ఎల్ ఆర్టి ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారం రాజమండ్రి డివిజన్ పరిధిలో సీతానగరం , కోరుకొండ మండలం పరిధిలో మధురపూడి, మునగాల, మిర్తిపాడు ఎ 75. 36 సెంట్ల భూమిని 2023 మే 1 వ తేదీన సంబంధిత మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ద్వారా స్వాధీనం చేసుకున్నామని రెవెన్యూ డివిజన్ అధికారిణి ఏ. చైత్ర

తరువాయి 6లో..

# రైతు సంక్షేమం వైసిపి ప్రభుత్వంతోనే

- మంత్రి వేణుగోపాలకృష్ణ



**అంబాజీపేట, మే 02, ప్రభాతవార్త :** రైతు సంక్షేమం వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని, వైసీపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు.అంబాజీపేట సొసైటీ త్రిసభ్య కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం సొసైటీ మాజీ చైర్మన్ కొర్లపాటి కోటబాబు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు నిత్యం వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉంటారని వారు సొసైటీకి వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా వారి పనులు పూర్తి చేయాలన్నారు. సమాజంలో అందరూ గర్వించేలా మన్ననలు పొందుతూ పదవీ బాధ్యతలను ఎంతో బాధ్యతాహితంగా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా సామాజిక వర్గాల సమీకరణలో బీసీ,ఎస్సీ, ఎస్టీలకు ఎంతో న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ

తరువాయి 6లో..



# ఉద్దేశపూర్వకంగానే ఆదిరెడ్డి అక్రమ అరెస్టులు

- ఆదిరెడ్డి కుటుంబీకులకు అండగా ఉంటామన్న టిడిపి నేతలు

**రాజమండ్రి బ్యూరో మే2 (ప్రభాతవార్త):** వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అక్రమ అరెస్టులు, దాడులు చేయిస్తోందని టిడిపి నేతలు మండిపడ్డారు. ఇటీవల రాజమండ్రిలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఆయన తనయుడు ఆదిరెడ్డి వాసులను సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. దీంతో టిడిపి నేతలు దేవినేని ఉమా మహేశ్వరరావు, కె.రామ్మోహన్ నాయుడు, రెడ్డి సుబ్రహ్మణ్యం, బండారు సత్యనారాయణ మూర్తి మంగళవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసులను అక్రమంగా పోలీసులు

తరువాయి 6లో..

# రత్నాచల్ ఎక్స్ ప్రెస్ రైలు దగ్ధం కేసులో నిందితులకు ఊరట

- కోర్టు తీర్పు పై హర్షం వ్యక్తం చేసిన కాపు సద్భావన సంఘం
- వాసిరెడ్డి ఏసుదాసు ను ఘనంగా సత్కరించిన కాపు సద్భావన సంఘం



**కాకినాడ రూరల్, మే 2 (ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా తుని వద్ద సంచలనం సృష్టించిన రత్నాచల్ ఎక్స్ ప్రెస్ రైలు దగ్ధం కేసు సరైన ఆధారాలు లేకపోవడంతో నిందితులకు ఊరట లభించింది. విజయవాడ రైల్వే కోర్టు 2016 జనవరి 31 న జరిగిన "కాపు ఐక్య గర్జన" కాపు రిజర్వేషన్ ఉద్యమంలో భాగంగా రత్నాచల్ ఎక్స్ ప్రెస్ రైలు దగ్ధం చేసిన ఘటనలో కేసు నమోదు చేయగా దానిని కొట్టి వేస్తూ రైల్వే కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల ఆంధ్ర కాపు సద్భావన సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఆధ్వర్యంలో తుని లో భారీ బహిరంగ సభకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో తుని సభకు తరలివచ్చిన ఆందోళనకారులు రత్నాచల్ ఎక్స్ ప్రెస్ ను దగ్ధం చేశారు. సభకు పిలుపునిచ్చిన ముద్రగడ పద్మనాభం తో సహా 41 మందిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఆ కేసు పై సరైన ఆధారాలు లేకపోవడంతో అక్రమ కేసుగా పరిగణించి కేసు కొట్టివేస్తూ విజయవాడ రైల్వే కోర్టు లో వెలువడిన తీర్పు పట్ల కాకినాడ ఆంధ్ర కాపు సద్భావన సంఘం మంగళవారం శుభం కాపు కళ్యాణ మండపంలో ఆంధ్రా కాపు సద్భావన సంఘం ఉపాధ్యక్షులు చిట్నీడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కాపు జేఏసీ కన్వీనర్, అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు ను దుస్సాలువ తో ఘనంగా సత్కరించి బుకేలను అందజేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం

తరువాయి 6లో..



# మూడు నెలల్లో నాలుగు వేలు టిడ్కో ప్లాట్లు అందిస్తాం

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**మండపేట మే2 (ప్రభాతవార్త):** గత ప్రభుత్వంలో చేసిన పొరపాట్లు నేడు టిడ్కో గృహ లబ్ధిదారులకు శాపాలుగా మారాయని శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు అన్నారు. షేర్ వాల్ టెక్నాలజీ అని చెప్పి ఒకరిపై ఒకరిని నివాసముంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. రెండవ దశలో అందించే మండపేట గొల్లపుంతలోని టిడ్కో అపార్ట్మెంట్లను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు , ఎస్ ఈ శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ టి. రామకుమార్ , కౌన్సిలర్లు ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. రెండవ దశలో ఎంతమందికి ప్లాట్లు అందజేస్తున్నారు తదితర

తరువాయి 6లో..

# 215 కోట్లతో నియోజకవర్గానికి గోదావరి జలాలు

- ఎమ్మెల్యేకు పాలాభిషేకాలు



**సీతానగరం మే 2 ప్రభాతవార్త :** నియోజకవర్గ వ్యాప్తంగా గోదావరి జలాలను త్రాగునీరుగా అందించేందుకు 215 కోట్ల రూపాయలు మంజూరైనట్లు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వాటర్ గ్రిడ్ పథకానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పురుషోత్తపట్నం వద్ద వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా 215 కోట్ల రూపాయలతో 3. 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తామని ఈ ట్యాంకుల ద్వారా శుద్ధిచేసి గోదావరి జలాలను నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు అందించనున్నామని, సీతానగరం మండలంలో 83 కిలోమీటర్ల పైప్ లైన్ల ద్వారా 32 గ్రామాలకు త్రాగునీరు అందిస్తామని అక్కడి నుంచి అవసరమైనచోట్ల భారీ సంపుల నిర్మాణం చేపట్టి కోరుకొండ రాజానగరం

తరువాయి 6లో..



## అది రెడ్డి అప్పారావు, వాసులను సెంట్రల్ జైల్లో పరామర్శించిన టిడిపి నేతలు

**ఏ వన్ ముద్దాయి జగన్ రెడ్డి పరిపాలనలో ప్రజాస్వామ్యం కూని అవుతుంది జ్యోతుల నెహ్రూ**

**రాజమండ్రి బ్యూరో మే2 (ప్రభాతవార్త):** రాజమండ్రి సెంటర్ జైల్లో రిమాండ్ లో ఉన్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి యువనేత ఆదిరెడ్డి వాసులను సెంటర్ జైల్లో పరామర్శించి ములాకత్ చేసిన

తరువాయి 6లో..

# మహిళ హత్య ఉదంతంలో వీడిన మిస్టరీ

- కడ తేర్చిన అక్రమ సంబంధం
- ప్రియుడే హంతకుడు

**కొత్తపేట, మే 02 (ప్రభాతవార్త) :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి ఇందిరా నగర్ కు చెందిన పాము లక్ష్మి హత్య కేసు మిస్టరీ వీడింది. కొత్తపేట పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కె.వి.రమణ వివరాలు వెల్లడించారు. గత నెల 15వ తేదీ నుంచి కనిపించకుండా పోయిన పాము లక్ష్మి మృతదేహం 22వ తేదీన బోరుబావిలో లభించిన విషయం తెలిసిందే. దీనిపై భర్త



పాము కాసు ఫిర్యాదు మేరకు ఎస్సై మణికుమార్ కేసు నమోదు చేసారు. దర్యాప్తు చేపట్టిన

తరువాయి 6లో..

# భూములు స్వాధీనం

వర్షిణి మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామానికి చెందిన మద్దిపాటి రాజా చౌదరి కి చెందిన మధురపూడి గ్రామంలో ఎ.19 .72.1/2 సెంట్లు, మునగాల ఎ. 10. 12 సెంట్ల , మిర్తిపాడు ఎ.12.74 సెంట్లు మరియు సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామానికి చెందిన మద్దిపాటి జోగేంద్ర నాథ్ చౌదరి కి చెందిన మధురపూడి గ్రామంలో ఎ.19 .72. 1/2 సెంట్లు, మునగాల ఎ. 7.98 సెంట్ల , మిర్తిపాడు ఎ.5.07 సెంట్లు భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

## మూడు నెలల్లో నాలుగు వేలు టిడ్కో ప్లాట్లు అందిస్తాం..

వాటిని ఎమ్మెల్సీ పరిశీలించి ఎస్ఈని అడిగారు. మరో మూడు నెలల్లో సుమారు నాలుగు వేల మందికి ప్లాట్లు అందించడం జరుగుతుందని చెప్పారు. వీటికి సంబంధించి పనులన్నీ పూర్తి కావాలని ప్లాట్లలోకి వెళ్లిన వారికి ఎవరికీ అసౌకర్యంగా ఉండకూడదని ఎమ్మెల్సీ అధికారులకు తెలియజేశారు. అలాగే మొదటి దశలో ఇచ్చిన 2000 ప్లాట్లలో లబ్ధిదారులు నీటి సౌకర్యం, బట్టలు ఉతుక్కోవడానికి సరైన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, కొన్నిచోట్ల పైప్ లైన్ లీకేజీ అవుతున్నాయని తెలియజేయగా వాటిపై ఎమ్మెల్సీ త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ సమస్యలన్నింటినీ అధికారులు దశలు వారీగా పరిష్కరించి ఎవరికీ అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. గత ప్రభుత్వంలో చేపట్టిన అపార్ట్మెంట్లు పనులు ఏ విధంగా ఉన్నాయో లబ్ధిదారులు గమనించాలన్నారు. వాటన్నింటినీ నేడు సరి చేయవలసి వస్తుందని వివరించారు. చిన్న చిన్న సమస్యలు ఉంటున్నాయని వాటన్నింటినీ పరిష్కరించుకుంటూ వస్తున్నామన్నారు. ద్వారపూడిలో ఎవరికి వారికి వ్యక్తిగతంగా స్థలాలు ఇవ్వడం జరిగిందని ఎవరి ఇల్లు నిర్మించుకున్నా ఏ సమస్య ఉండదన్నారు. ఇక్కడ అపార్ట్మెంట్ల సంస్కృతితో లబ్ధిదారులు కొంత ఇబ్బందులు పాలు అవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గనేశ్వరారావు, కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, సయ్యద్ రబ్బాని, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కౌన్సిలర్లు మారిశెట్టి సత్యనారాయణ, గ్రంథి శ్రీనివాస్, వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, వైఎస్సార్సీపీ నాయకులు కుడిపూడి రాంబాబు, శెట్టిబలి సంఘం మాజీ అధ్యక్షుడు పెంకే గంగాధర్, యరమాటి వెంకన్నబాబు, అధికారి శ్రీనివాస్, సాధనాల శివ, జొన్నపల్లి సత్తిబాబు, అడబాల వీరబాబు, శెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దేశపూర్వకంగానే ఆదిరెడ్డి అక్రమ అరెస్టులు

అరెస్టు చేశారన్నారు. న్యాయబద్ధంగా వ్యాపారం చేసుకునే వారిని అరెస్టు చేయడం దారుణమన్నారు. రాజమండ్రిలో బీసీ వర్గానికి చెందిన ఆదిరెడ్డి కుటుంబీకులు రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారన్నారు. దీనిని తట్టుకోలేకే వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయించిందని ఆరోపించారు. ఇదే రీతిలో బీసీ నేతలైన అచ్చన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్నపాత్రుడులను ఇబ్బందులకు గురిచేసారన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు.ఆదిరెడ్డి కుటుంబీకులకు టిడిపి అండగా ఉంటుందని చెప్పారు. ఏది ఏమైనా న్యాయస్థానంలో తేల్చుకుంటామన్నారు.

## అది రెడ్డి అప్పారావు, వాసులను సెంట్రల్ జైల్లో పరామర్శించిన టిడిపి నేతలు

టిడిపి నేతలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, మాజీ మంత్రి కే ఎస్ జోవ హార్, పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, గన్ని కృష్ణ, తణుకు మాజీ శాసనసభ్యులు అడుసుమిల్లి రాధాకృష్ణ, తదితరులు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు తో ఏ తప్పు చెయ్యని, చిటఫండ్ సభ్యుల నుండి ఏ పిర్యాదు లేని, నిజాయితీ గా వ్యాపారం చేస్తున్న మాజీ ఎమ్మెల్సి ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర టీడీపీ నాయకులు ఆదిరెడ్డి శ్రీనివాస్ లను సిఐడి పోలీసులు మొన్న రాజమండ్రి లో అక్రమ అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బీసీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టు చేయటం చాలా అన్యాయమని అన్నారు. లక్షల కోట్లు దోచుకున్న 16 నెలలు జైలు శిక్ష చేసిన ముఖ్యమంత్రి జగన్ పరిపాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ప్రశ్నించిన బీసీ, ఎస్సీ వర్గాలను టార్గెట్ చేస్తూ అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు.

## ఫ్రీ టైమ్ సర్వీస్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**అమలాపురం,మే2,ప్రభాతవార్త** : రాజమండ్రి కి చెందిన చాపల సునీంద్ర, దీపిక దంపతులుకి గత నెల ఒక మగ బిడ్డ పు జన్మించాడు.పుట్టిన బాబు స్పృహ లేకుండా అనారోగ్యం తో జన్మించడంతో డాక్టర్స్ కష్టం అని చెప్పారు.వైద్యం చేయించాలంటే దిక్కుతోచని స్థితి భార్య భర్తలు ఇద్దరు కష్ట పడితే కాని నెల గడవని పరిస్థితి.బాబుకి చికిత్స కు రెండు లక్షలు పైన ఖర్చు అవుతుంది అని డాక్టర్స్ చెప్పటం తో హాస్పిటల్ బిల్ కూడా కట్టలేని పరిస్థితి లో వున్న ఆ కుటుంబం వివిధ సామాజిక మధ్యమాలో సహాయం అందించాలని కోరారు. అమలాపురం కి చెందిన ఫ్రీ టైమ్ సర్వీస్ ఫౌండేషన్ యొక్క సేవ కార్యక్రమాలు చూసి సహాయం కోరగా బాబు యొక్క పరిస్థితి ని చూసి ఫ్రీ టైమ్ సర్వీస్ ఫౌండేషన్ వివిధ సామాజిక మాధ్యమాలు ద్వారా 45వేల రూపాయలు,ఫౌండేషన్ తరుపున ఐదువేల రూపాయిలు మొత్తం ఏభైవేల రూపాయిలను సమకూర్చారు. అనపూర్ణ పేట లో ఉంటున్న బాబు తండ్రి చాపల సునీంద్ర ఇంటికి వెళ్లి ఫౌండేషన్ ఫౌండర్ తులా రాంబాబు, రాజమండ్రి కి చెందిన పెద్దలు బేతిరెడ్డి ఆదిత్య కలిసి చెక్ ని అందించారు. డాక్టర్స్ ప్రత్యేక చికిత్స అందించి మరల ఆ పసి బిడ్డ కి ప్రాణం పోయటంతో ఆ తల్లి దండ్రుల ఆనందానికి అవధులు లేవు.ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు కాశీన ఫణింద్ర, తులా సతీష్,అక్కిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.




# సి.ఎం. కొవ్వూరు పర్యటన మే 24కి వాయిదా

మొదటి పేజీ తరువాయి

వందనం' కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు నగదు పురస్కారాల ప్రదానం మే 24న కొవ్వూరులో నిర్వహిస్తామన్నారు.కొవ్వూరులో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నియోజకవర్గంలోని సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్స్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులతో మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం హోంమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశనం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, అందరి సమిష్టి కృషితో ముఖ్యమంత్రి సభను విజయవంతం చేస్తామని ఆమె తెలిపారు. 'ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలు అందిస్తున్న వాలంటీర్లకు పురస్కారాలను అందించడానికి తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవార్గానికి ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వస్తుండటం సంతోషకర విషయమన్నారు. ముఖ్యమంత్రి సభ ఎప్పుడు నిర్వహించినా గ్రాండ్ సక్సెస్ చేయడానికి ప్రతి ఒక్క అభిమాని, కార్యకర్త ఉత్సాహంగా ఉన్నారని హోంమంత్రి తానేటి వనిత తెలిపారు.

# రైతు సంక్షేమం వైసిపి ప్రభుత్వంతోనే..

పార్టీకి అంకితభావంతో సేవలు అందించిన కార్యకర్తలకు వారి శక్తి సామర్థ్యాలను బట్టి పదవులు లభిస్తాయన్నారు. తన నియోజకవర్గ పరిధిలో ఉన్న సొసైటీలకు చైర్మన్లుగా ఐదు కాపులకు, ఐదు క్షత్రియులకు, 10 బిసీలకు, ఒక ఎస్సీకి, ఒక వైశ్యాకు కేటాయించామన్నారు. నూతన పాలకవర్గం సొసైటీ అభివృద్ధికి కృషి చేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్ లు మాట్లాడుతూ దళారుల దోపిడి లేకుండా రైతులకు సహకార వ్యవస్థ ద్వారా న్యాయం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు పాటుపడుతూ కార్పొరేట్ శక్తులకు దాసోహం కాకుండా నేరుగా రైతుల ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. కోనసీమ ప్రాంతంలోని మేజర్, మైనర్ డ్రైన్ లు ఆధునీకరణపై ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు.రాష్ట్ర దృశ్య కళల చైర్ పర్సన్ కుడుపూడి శైలజ, అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణిలు మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. తొలుతసొసైటీ చైర్మన్ దొమ్మేటి సత్యమోహన్, సభ్యులుగా నందెపు సూరిబాబు, గోసంగి గంగిశెట్టిలచే ఎమ్మెల్యే చిట్టిబాబు ప్రమాణ స్వీకరణ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే చిట్టిబాబును, సొసైటీ చైర్మన్ సత్యమోహన్ ను ఘనంగా సత్కరించారు. అంతకుముందు మాచవరం నుండి అంబాజీపేట సొసైటీ కార్యాలయం వరకు భారీ ఊరేగింపుగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, అయినవిల్లి జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు పేరి శ్రీనివాస్,చెల్లుబోయిన శ్రీనివాస్, వైసీపీ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజు,ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, కుడుపూడి భరత్,ఎం.ఎం.శెట్టి,విత్తనాల శేఖర్ మైలా ఆనందరావు, సొసైటీ సీఈఓ కుంపట్ల అయ్యప్ప నాయుడు, గంగలకుర్రు, ఇరుసుమండ, ముక్కామల, చిరుతపూడి సొసైటీల అధ్యక్షులు మట్టపర్తి చంద్రశేఖర్, నాగాబత్తుల సత్యానందరావు,వాసంశెట్టి రాంబాబు, బొంతు శ్రీనివాస్, ఎంపీటీసీలు, వైఎస్సార్సీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రత్నాచల్ ఎక్స్ ప్రెస్ రైలు దగ్ధం కేసులో నిందితులకు ఊరట

కాపు జాతి ప్రయోజనాల కోసమే ఉద్యమం చేశారని, ఆ ఉద్యమం లో 15లక్షల మంది కాపులు పాల్గొన్నారని, ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా అంత మంది ప్రజానీకం రావడం కాపు ఉద్యమానికే చెందిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న సుమారు కోటిన్నర కాపు తెలగ బలిజ ఒంటరి సామాజిక వర్గీయులకు అండగా ఉంటామన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు కాపులను తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారన్నారు. కాపులందరూ ఐక్యంగా ఉండి జాతి ప్రయోజనం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సద్భావన సంఘం గౌరవ అధ్యక్షులు బసవ ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులు సేతు మాధవరావు, సభ్యులు మాధవరపు పట్టాభిరామయ్య, అడపా ప్రకాష్ నాయుడు, సిద్దు నూకరాజు మూర్తి, రంగనాయకులు ,పేపకాయల నానాజీ, పెద్దిరెడ్డి రామలక్ష్మి, అడ్డాల శ్రీలక్ష్మి, మాధవరపు తిరుమలరావు, వాసిరెడ్డి జ్యోతి కుమార్, బిందాన సురేష్, అడబాల సత్యనారాయణ, రేడ్నం రాజా, కోమర్తి కోటేశ్వరరావు, జంక్షన్ బాబ్జి, తుమ్మలపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు సాదించేవరకూ ఉద్యమం..పోరాట సమితి వ్యవస్థాపకులు నల్లా

**అమలాపురం,మే2,ప్రభాతవార్త** : కాపు,తెలగ,బలిజ,వంటరి కులాలకు రిజర్వేషన్లు సాదించేవరకూ ఉద్యమం కొనసాగుతుందని కాపు రిజర్వేషన్ పోరాట సమతి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా విష్ణు మూర్తి తెలిపారు.తుని రైల్వే కేసు కొట్టివేసిన సందర్భంగా అమలాపురం లో ఏఐసీసీ సభ్యుడు బిఆర్కె నాయుడు స్వగృహంలో జరిగిన కాపునేతల సమావేశంలో నల్లా మాట్లాడుతూ తుని కేసు కొట్టివేసిన న్యాయ వ్యవస్థ కి ధన్యవాదాలు తెలిపారు.విజయవాడ రైల్వే కోర్టు నందు 2016 లో రైల్వే వారు పెట్టిన అక్రమ కేసులను న్యాయ స్తానం ఇది నిరాధారమైన కేసులని ఈనెల1వతేదిన కొట్టివేసిందని ఈ సందర్భంగా నాయకులందరూ న్యాయనికి న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేసారు.ఈ పోరాట సమితికి అండగా నిలిచి సహకరించిన కాపు నాయకులకు ఇతర కుల సంఘాల నాయకులకు కాపు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కాపు రిజర్వేషన్ ఉద్యమం రిజర్వేషన్ సాధించడమే లక్ష్యం అని విష్ణు మూర్తి తెలిపారు.అలాగే తమకు అండగా నిలిచి మద్దతు పలికిన ఇతరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.నల్లా ను శాలువా కప్పి సత్కరించారు.



ఈ సమావేశంలో అమలాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంటెద్దు బాబి,కాపు నాయకులు అడపా వెంకటేశ్వరావు (దత్తుడు), రంకిరెడ్డి రామ లింగేశ్వర్రావు, అరిగెల నాని,పెద్దిరెడ్డి రాంబాబు, నాయకులు ఎస్సీ డిపార్టుమెంటు స్టేట్ కన్వీనర్ దేవర పల్లి రాజేంద్ర బాబు, చిలకపాటి శ్రీధర్, ఎస్సీ స్టేట్ వైస్ చైర్మన్ డిజె ప్రభాకరావు, అయితాబత్తుల కుమార్ సింగ్, అర్లపల్లి ముత్యాం,బసవా సింహాద్రి,పోలిశెట్టి దొరబాబు, అయ్యల బాషా,నగు నరేష్,బిఎల్ నర్సింహారావు,కనకాల దొరబాబు, గనిశెట్టి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించండి.ఆర్డిఓ ముక్కంటి



**ఆలమూరు మే 2,ప్రభాత వార్త:** చొప్పెల్ల మహాలక్ష్మి చెరువు గట్టు వద్దనుండి పిల్లకాలువ వరకు రైతులు ఆక్రమించుకున్న రెవెన్యూ భూములో గల ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించండని కొత్తపేట ఆర్డిఓ ముక్కంటి హెచ్చరించారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చొప్పెల్ల గ్రామంలోని నీరు బయటకు పోయేందుకు మార్గం లేకపోవడంతో ఊరు ముంపుకు గురవుతుందని ఆ గ్రామస్తులు ఆర్డీవోకు ఫిర్యాదు చేయడంతో ఆయన హుటాహుటిన గ్రామానికి చేరుకొని మహాలక్ష్మి చెరువు గట్టు వద్ద నుండి పిల్ల కాలువ వరకు గల రెవెన్యూ భూమిని పరిశీలించారు. ఆ భూములో పలువురు రైతులు ఆక్రమించుకుని ఇటుక బట్టీలు పంట పొలాలు నిర్వహిస్తున్నారని గుర్తించారు. అలాగే పూర్తిస్థాయిలో సర్వే చేసి వాటిని తక్షణం తొలగించి మురుగునీరు పోయేందుకు కాలువను తవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని మురుగు నీరు చెరువు వద్ద ఎక్కువ శాతంలో నిలువ ఉండడంతో చొప్పెల నుండి దుళ్ళ వెల్లే రోడ్డుపైకి రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవడంతో పాటు అంటు రోగాలు సోకే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు. వీటన్నిటిని పరిశీలించిన మీదట యుద్ధ ప్రాతిపదికపై బోదును తవ్వించాలని తాసిల్దార్ ఐపి శెట్టి, ఎండిఓ జాన్ లింకన్ ను ఆదేశించారు. ఆర్డిఓ వెంట నాయకులు దంగేటి బాపనయ్య, మండల బిజెపి అధ్యక్షుడు నాగిరెడ్డి స్వామి, వీఆర్వోలు, వీఆర్ఏలు ఉన్నారు.

## ఇదేం కర్మ మన రాష్ట్రానికి - టిడిపి

**అమలాపురం టౌన్, మే 02 ప్రభాతవార్త** : అమలాపురం పట్టణం 27వ వార్డులో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు , రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు పాల్గొన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన వలన ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయాలని చూస్తున్నారని, పెరిగిన ధరల వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి అనేది కుంటి పడిందని, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాలని ఇంటింటి తిరుగుతూ కరపత్రాలు పంచారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో బీసీలపై కక్ష సాధిస్తుందని అచ్చన్న నాయుడు, ఇతర బిసి నాయకులని హింసలకు గురు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాడ సోంబాబు,పెచ్చెట్టి విజయలక్ష్మి, చిల్లా జగదీశ్వరి,అనురాజేశ్వరి, నల్లా స్వామి, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్,తిక్కరెడ్డి నేతాజీ,భాస్కర్ల రామకృష్ణ, గంధం శ్రీను, వలవల శివరావు, ఆవుపాటి గోపాల్, కాట్రూ శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.



# 215 కోట్లతో నియోజకవర్గానికి గోదావరి జలాలు

మండలాలకు గోదావరి జలాలను తాగునీరుగా అందిస్తామని అన్నారు. గోదావరి నది పక్కనే ఉన్న గోదావరి జలాలు తాగునీటిగా అందించడంలో గత ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. ఈ పథకం ప్రజలకు అందుబాటులోకి రావడం ద్వారా త్రాగునీటి సమస్య ఏ గ్రామంలోనూ ఉండదని ఎమ్మెల్యే తెలిపారు. పాలాభిషేకాలు: నియోజకవర్గ వ్యాప్తంగా మూడు మండలాలలో పలు గ్రామాలకు సచివాలయాలు పార్టీ కార్యాలయాల వద్ద శాసనసభ్యుని చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించారు. 215 కోట్ల రూపాయలతో గోదావరి జిల్లాలను తాగునీరుగా అందించడంలో కృషిచేసిన శాసనసభ్యులు రాజాకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. సీతానగరం మండలంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి రమేష్ బాబు, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, సీతానగరం సర్పంచ్ కాండ్రపు ముత్యాలు, మండల కన్వీనర్ గంటా శ్రీను, సీతానగరం ఉపసర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, సలాది వాసు తదితరులు ఎమ్మెల్యే రాజాకు కృతజ్ఞతలు తెలిపారు

## రైతులకు ఎల్లవేళలా సహాయక చర్యలు అందిచాలి


రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించారు. జగన్నాథగిరి, తర్లంపూడి గ్రామాల్లో సందర్శించి వ్యవసాయ అధికారులు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది నుంచి మండలంలోని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వర్షాల నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. కళ్లాల్లోని ధాన్యం తడవకుండా అవసరమైన సహాయం అందించాలన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆర్బీకేల ద్వారా చేస్తున్న ధాన్యం కొనుగోలు విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరం మేరకు ఆర్బీకే స్థాయిలో గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయన్నారు. అదే విధంగా ఇన్ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ.. జగన్నాథగిరిలోని రఘురామ రైస్ మిల్లును సందర్శించారు. ఇన్ఛార్జ్ కలెక్టర్ వెంట కాజూలూరు తహసీల్దార్ బి.సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ తదితరులు ఉన్నారు

## మహిళ హత్య ఉదంతంలో వీడిన మిస్టరీ

రావులపాలెం సిఐ ఎన్. రజనీకుమార్ అనుమానితుడైన వాడపాలెంకు చెందిన మీసాల యేసును అరెస్టు చేసి విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. యేసు గత పది సంవత్సరాలుగా పాము లక్ష్మితో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. లక్ష్మి కుటుంబాన్ని ఆర్థికంగా కూడా ఆదుకుంటున్న యేసు ఇటీవల లక్ష్మి వేరే వ్యక్తితో ఎక్కువగా ఫోన్లు మాట్లాడుతూ చనువుగా ఉండటంతో పాటు తనను పట్టించుకోకపోవడంతో అనుమానం పెంచుకున్నాడు. ఒక పథకం ప్రకారం గత నెల 15వ తేదీ మధ్యాహ్నం తన గేదెల పాక వద్ద ఉన్న తోటకు రప్పించుకుని తాడుతో మెడ నులిమి చంపేశాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా అదే రాత్రి మృతదేహాన్ని స్థానిక బండారు గంగరాజు బోరు బావిలో పడేసి పైన సిమెంట్ మూత వేసేసాడు. ఈ కేసులో హత్యకు ఉపయోగించిన తాడును స్వాధీనం చేసుకుని నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్టు డీఎస్పీ రమణ తెలిపారు. త్వరితగతిన ఈ కేసు పరిష్కరించిన సీఐ రజనీకుమార్, కొత్తపేట ఎస్సై మణికుమార్, సిబ్బందిని ఆయన అభినందించారు.

## రైలు దగ్ధం కేసును కొట్టివేయటం హర్షనీయం..

కాపు రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు తాతాజీ..



**అంబాజీపేట, మే 02, ప్రభాతవార్త** : తుని రైలు దగ్ధం కేసును విజయవాడ రైల్వేకోర్టు కొట్టివేస్తూ తీర్పు ఇవ్వటం హర్షనీయమని కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు కల్వకొలను తాతాజీ అన్నారు.అంబాజీపేట మండలం ఇసుకపూడిలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కాసేపు మాట్లాడారు.2016 జనవరి 31న కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ అనంతరం జరిగిన అల్లర్ల ఘటనలో రైలు దహనం జరిగింది. దీంతో నల్లా విష్ణుమూర్తితో పాటు 41 మందిపై రైల్వేపోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారని ఆయన వివరించారు. 24 మంది సాక్షుల్లో 20 మందిని విచారించిన కోర్టు అనంతరం కేసును కొట్టివేస్తున్నట్టు ప్రకటించిందన్నారు. రైల్వే కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఆర్థిక, విద్య,ఉద్యోగ పరంగా వెనకబడి ఉన్న కాపులను బీసీలో చేర్చాలని ఆనాడు తునిలో చేపట్టిన భారీ బహిరంగ సభలో జరిగిన అల్లర్లలో తమపై అన్యాయంగా కేసులు నమోదు చేశారన్నారు. ఏడేళ్ల అనంతరం కాపు ఉద్యమ నాయకులకు న్యాయం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కాపుసంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ములగపూడిలో ఘనంగా వేములమ్మ తల్లి పండగ

**రౌతులపూడి, మే 2 ( ప్రభాతవార్త ):** ములగపూడి గ్రామ దేవత అయిన వేములమ్మ తల్లి పండుగను గ్రామస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారు మొక్కలు తీర్చుకొనుటకు దేవాలయం వద్ద బారులు తీరారు. గంధమా వస్య ను పురస్కరించుకుని నెలరోజుల పాటు అమ్మవారి ఉత్సవం చేపడతారు. పండగ ముందు రోజే అంగరంగ వైభవంగా జాతర నిర్వహించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలంకరణ చేశారు. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోటనందూరు ఎస్సై స్వామి నాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

**జగ్గంపేట మే 2 ప్రభాతవార్త :** జగ్గంపేట మండలం మామిడాడ గ్రామానికి చెందిన కాళ్ళ వీరగణేష్ (28) అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. హైదరాబాద్ ఫస్ట్ అమెరికా కంపెనీలో డేటా ఆపరేటర్ గా పని చేస్తున్న వీర గణేష్ ప్రస్తుతం మామిడాడ గ్రామంలో వర్క్ ఫ్రం హెూమ్ చేస్తున్నాడు. ఏప్రిల్ 27న ఇంటి నుంచి బయటకు వెళ్లిన తన తమ్ముడు ఇంటికి చేరుకోలేదని గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలుపారు. ఆచూకీ తెలిసినవారు జగ్గంపేట ఎస్సై 9440796579 జగ్గంపేట పోలీస్ స్టేషన్ 08852 233033 నెంబర్లకు సంప్రదించాలని ఎస్సై కోరారు.



## ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన ర్యాలీ

**రాజమండ్రి బ్యూరో మే2 (ప్రభాతవార్త):** ప్లాస్టిక్ వాడకం ప్లాస్టిక్ వల్ల అనర్ధాలపై మంగళవారం రాజమండ్రి రూరల్ మండలం తొర్రేడు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.చిన్నారులు పాఠశాల విద్యార్థులు ప్లకార్డులతో చేతపట్టి ప్లాస్టిక్ వాడటం వల్ల ఎదుర్కొనే ఇబ్బందులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నివారిద్దాం.. ఆరోగ్యాన్ని కాపాడుదాం... ప్లాస్టిక్ నిషేదించండి.. పర్యావరణం కాపాడండి.. అని నినాదాలు చేశారు. ఈ నెలలో జరగబోవు ఓనువులమ్మ జాతరలో అందరూ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి ఆరోగ్యవంతమైన జీవనానికి బాటలు వేయాలని కోరారు. కాతేరుకు చెందిన గారపాటి వనజ ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమం తరపున జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామం అంతా ర్యాలీ నిర్వహించి అందరికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ నిషేధించినప్పుడు గ్రామం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో కాతేరు, తొర్రేడు గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నెల్లిపూడిలో వినాయక విగ్రహ ప్రతిష్ట పూజలు

**నేడు విగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వరుపుల**

**శంఖవరం మే 2 ప్రభాత వార్త** : మండలంలోని నెల్లిపూడిలో వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ట ను పురస్కరించుకుని పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నెల్లిపూడి గ్రామంలో బుధవారం ఉదయం 7 గంటల 16 నిమిషాలకు స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టనున్నారు దీనిలో భాగంగా మంగళవారం పురోహితులు ద్వివేదుల నాని ఆధ్వర్యంలో విగ్నేశ్వర పూజ రక్షాబంధన రుత్విక్ వరుణ పంచ గ్రావ్యప్రాసన, స్వామివారిని ధాన్యాధివాసం జలాధివాసం పుష్పాదివాసం, హెూమాలు నిర్వహించారు. అనంతరం మంత్రపుష్ప నీరాజనం చేపట్టారు. వెలుగుల ప్రసాద్ వెలుగుల రవి దంపతుల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు పూజా కార్యక్రమంలో పాల్గొనిదంపతులను ఆశీర్వదించారు విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకుని బుధవారం గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు సహకారంతో భారీ అన్నదానం నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారినీ దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించాలని వారు కోరారు



## సీఎం జగన్ రాక్షస పాలనను అంతమొందించాలి

**రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**రాజమహేంద్రవరం, మే 2, ప్రభాతవార్త** : సీఎం జగన్ అవినీతి, రాక్షస పాలనను అంతమొందించాల్సిన అవసరం ప్రజలపై ఉందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో గోరంట్ల మాట్లాడారు. ఈరోజు రాష్ట్రంలో ఏ వన్ ఖైదీగా ఉన్న సీఎం జగన్ పరిపాలించడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో విచ్చల వారీగా జరుగుతున్న అక్రమాలు, భూమాఫియా, లిక్కర్ మాఫియా, మైనింగ్ మాఫియాలపై సీఎం జగన్ సహాయ సహకారాలు అందుతున్నాయని ఘాటుగా విమర్శించారు. 21 కేసుల్లో ముద్దాయిగా ఉన్న సీఎం జగన్ విశాఖపట్నంలో భూకబ్జాకు పాల్పడి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు మట్పేటి ప్రసాద్, మార్నింగ్ వాసుదేవరావు, నున్న కృష్ణ, కారుకూరి కిషోర్, బొప్పన నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల ఇకేవైసి అత్యవసరం

**సబ్ ట్రెజరీ అధికారి రంగారావు**

**అమలాపురం,మే2,ప్రభాతవార్త :**

స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోషియేషన్,డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సబ్ ట్రెజరీ పరిధిలో ఇప్పటికింకా ఈకేవైసీ పూర్తి చేసుకోని సర్వీసు,ఫేమలీ పెన్షనర్లు దాదాపు 1380మంది ఉన్నారని వారంతా డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ వారి మౌఖిక ఆదేశాలమేరకు ఈ నెల 10వ తేదిలోపుల ఈకెవైసీ పూర్తి చేసుకోవాలని సబ్ ట్రెజరీ అధికారి రంగారావు తెలియచేసారు. పెన్షనర్స్ అసోషియేషన్ జిల్లా బ్రాంచ్ అద్యక్షుడు యం సాయివరప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి కెకెవి నాయుడు, ట్రెజరర్ జయంతి సోమేశ్వర శర్మ,ఉపాధ్యక్షులు కలిగినీడి ఉదయభాష్కర్ తదితరులు అమలాపురం ఏటివో రంగారావుని కలసి పెన్షనర్లకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఏటివో మాట్లాడుతూ పెన్షనర్లు వారి ఆండ్రాయిడ్ ఫోన్ లో హెర్బ్ యాప్ డౌన్లోడ్ చేసుకొని స్వయంగా చేసుకొవచ్చని,లేదా పెన్షనర్స్ ఎస్టివో కార్యాలయంకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5లోపు వచ్చి ఈకేవైసీ ఉచిత సేవలు పొందవచ్చనన్నారు. పెన్షనర్లు తమవెంట వారి పిపివో, ఆధార్,బ్యాంకు అక్కౌంట్ వివరాలు,సియప్ యంస్ నెంబరు, ఆధార్ సిఏఫ్ఎంఎస్ లింక్ సెల్ తీసుకురావలసి ఉంటుందని చెప్పారు. సబ్ ట్రెజరీ పరిధిలో 2600 మంది పెన్షనర్లకు గాను ఏప్రిల్ నెలాఖరుకు 271మంది వారివారి జీవన ధృవీకరణ పత్రములు ఆన్లైన్ లోగాని మేన్యువల్ గా గాని ఇవ్వనందున సిఏఫ్ఎంఎస్ లో వారికి ఏప్రియల్ పెన్షన్ స్లిప్స్ జనరేట్ కాలేదని వారు వారి జీవనధృవీకరణ పత్రాలను నేరుగా తమ కార్యాలయానికి వచ్చి అందించేంత వరకు పెన్షన్ చెల్లింపులు జరగవన్నారు. అందుచే వెంటనే జీవనధృవీకరణ పత్రాలను పూర్తిచేసి ట్రెజరీ పరిధిలో గల ఏదేని గెజిటెడ్ అధికారిచే ధృవీకరణ చేయించి నేరుగా తమను కలసి ఫిజికల్ వెరిఫికేషన్ చేయించుకోవాలని పెన్షనర్స్ బృందానికి తెలియ చేసారు.ఇటీవల మరణించిన కొందరు సర్వీసు పెన్సనర్స్ కుటుంబ సభ్యులకు ఫేమలీ పెన్షన్ మంజూరు,ప్యునరల్ చార్జీల చెల్లింపులు ,70 సంవత్సరాలు పూర్తయిన పెన్షనర్లకు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ మంజూరు వంటి అంశాలను చర్చించారు.

# కిర్లంపూడిలో కాపునేతల కోలాహలం

**ముద్రగడ రాజకీయాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వాలని నినాదాలు**





**కిర్లంపూడి (గండేపల్లి) మే2 (ప్రభాతవార్త):** తుని సమీపంలో రత్నాచల్ ఎక్స్ ప్రెస్ రైలు దగ్ధం చేసిన సంఘటనలో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఆయనతో పాటు సహ నిందితులుగా పేర్కొన్న 40 మందికి ఎలాంటి సంబంధం లేదని అందరూ నిర్దోషులేననీ విజయవాడ రైల్వే కోర్ట్ ఇలా తీర్పు ఇచ్చిందో లేదో అలా జన సముద్రం వెల్లువలా కిర్లంపూడిలోని ముద్రగడ ఇంటికి వచ్చి ఆయనను ఉక్కిరి బిక్కిరి చేసేంతగా శుభాకాంక్షలతో ముంచెత్తారు. మంగళవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లోని పలు నియోజకవర్గాల నుంచి అభిమానులు తరలి వచ్చారు. "సత్యమేవ వజయతే" అనే ఆర్యోక్తి నిలకడ మీద రుజువయిందంటూ నినాదాలు చేశారు.కాపు సామాజిక వర్గానికి చెందిన శ్రేయోభిలాషులు పెద్దఎత్తున హాజరై కేక్ ను కట్ చేసి ముద్రగడతో తినిపిచారు. చంద్రబాబు 2014 ఎన్నికలలో హామీ ఇచ్చినట్టు ఇచ్చి మోసం చేశారని, అందుకే కాపు రిజర్వేషన్ అమలు కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తే సహించలేక ముద్రగడ కుటుంబాన్ని హింసించి రాక్షస ప్రవృత్తి చాటుకున్నారంటూ దుమ్మెత్తి పోశారు. ముద్రగడ అసలైన మహా "విజేత" అంటూ కీర్తిస్తూ, ప్రదర్శన నిర్వహించి, తిరిగి ముద్రగడ ఇంటికి చేరుకుని రాజకీయరంగ ప్రవేశం చేయాలని ముద్రగడ"ను ముక్తకంఠంతో కోరారు. పిఠాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట, పెద్దాపురం నియోజకవర్గాలకు చెందిన ముద్రగడ అభిమానులు పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి చేరుకుని న్యాయమే గెలిచిందంటూ పూలదండలతో బొకేలతో అభినందించారు.

# 200ఎకరాల్లో తడిసి ముద్దయిన ధాన్యం

- పట్టించుకోని అధికార యంత్రాంగం
- పలకరించని ప్రజాప్రతినిధులు
- ఆవేదన చెందుతున్న రైతన్నలు



**ఆలమూరు మే 2, ప్రభాత వార్త** : అకాల వర్షం అన్నదాతలను కుదేలు చేసింది. చేతులదాక వచ్చిన పంట నాశనం అయిపోయింది. ఆదుకోవాల్సిన అధికార యంత్రాంగం కన్నెత్తి చూడలేదు. ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో సుమారు 12 వందల ఎకరాల్లో రైతులు రబీ సాగు చేశారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి సుమారు 200 ఎకరాల్లో ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. మంగళవారం ఉదయం నుంచి కాస్త ఎండ కాయడంతో రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసుకుంటున్నారు. కన్నీళ్లు కారుస్తూ ధాన్యం రాశులను గట్ల పైకి చేరవేస్తున్నారు. ఇంతలా నష్టం వాటిల్లినా అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గాని కన్నెత్తి చూడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం బస్తా ధాన్యానికి 1530 రూపాయలకు పైగా మద్దతు ధర ప్రకటించింది. అయితే ఇదే అదునుగా చూస్తున్న రైసు మిల్లర్లు తడిసి ముద్దయిన ధాన్యాన్ని 1100 వందల రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతులు అంటున్నారు. ఎకరానికి సుమారు 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన తాము తక్కువ ధరకు అమ్మితే భారీగా నష్టపోతామని కలత చెందుతున్నారు. ఇదిలా ఉంటే ఇంతలా తాము నష్టపోయినా అధికారులు ఎవరూ తమ గ్రామానికి రాలేదని ఆరోపిస్తున్నారు. కనీసం ప్రజాప్రతినిధులైనా తమను పలకరించలేదని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు తీర్మానం


**హితకారిణి సమాజం ఛైర్మన్ కాశి ముని కుమారి**



**రాజమహేంద్రవరం సిటీ, మే 2, ప్రభాతవార్త :** సంఘసంస్కర్త, సాహితీవేత్త కందుకూరి వీరేశలింగం స్థాపించిన విద్యాసంస్థలన్నింటిని కలిపి శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని హితకారిణి సమాజం ఛైర్మన్ కాశి బాల ముని కుమారి మంగళవారం బోర్డు సమావేశంలో తీర్మానం చేశారు. ఆమె అధ్యక్షతన మంగళవారం ఉదయం హితకారిణి సమాజం ఛైర్మన్, అసిస్టెంట్ కమిషనర్, ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లతో ఏర్పాటుచేసిన ఈ బోర్డు సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముని కుమారి మాట్లాడారు. కందుకూరి వీరేశలింగం భార్య కందుకూరి రాజ్యలక్ష్మి వారి యావధాస్తిని సమాజ హితం కోసం, మహిళా అభ్యున్నతి కోసం త్యాగం చేశారన్నారు. విద్యా సంస్థలను నిర్వహించలేని పక్షంలో వాటన్నింటినీ ప్రభుత్వంలో విలీనం చేసి అభివృద్ధి చేయాలని ముందుచూపుతో ఆయన స్వయంగా వీలునామా రాయించారని అన్నారు. ఎస్ కే వి టి డిగ్రీ కళాశాల, శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాలలను సీఎం జగన్ ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు. హితకారిణి సమాజం పరిధిలో మిగిలి ఉన్న కందుకూరి రాజ్యలక్ష్మి ఎంబీఏ, డి ఈ డి మహిళా కళాశాలలను కూడా కలుపుకొని కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా విశ్వవిద్యాలయంగా మార్చాలని తీర్మానం చేసి సీఎం జగన్ కు నివేదిక పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో హితకారిణి సమాజం బోర్డు డైరెక్టర్లు దేవులపల్లి సరితారాణి, గుడాల ఆదిలక్ష్మి, దూ నబోయిన అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పాపారాయుడు

**కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్స**



**మండపేట మే2 (ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైసీపీ రంపచోడవరం నియోజక వర్గ పరిశీలకుడు కర్రి పాపారాయుడు గాయపడ్డారు. కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ లో వైద్య చికిత్స పొందుతున్నారు. తెల్లవారు జామున కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని తన పామాయిల్ తోట వద్దకు వెళుతుండగా పెద్దాపురం మండలం దివిలి వద్ద కారు కల్వర్టును ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పాపారాయుడుకు కాలర్ బోన్ వద్ద నడుం వద్ద ఎముకలకు ఫ్రాక్చర్ కావడంతో కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్లో చేర్చారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు హాస్పటల్ కి చేరుకుని హాస్పిటల్ వైద్యులను మంచి వైద్య సేవలు అందించాలని ఏ సహాయ సహకారాలు కావాలన్నా తాను అందిస్తానని తెలియజేయడంతో పాపారాయుడుని ఐసీయూలో పెట్టి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ యువజన విభాగం నాయకులు తోట పృధ్వీరాజ్ తదితరులు కాకినాడ వెళ్లి పాపారాయుడును పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేటట్లు చూడాలని అక్కడ వైద్యులను కోరారు.

## వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ

**డిఎల్ఎస్ఏ కార్యదర్శి ప్రత్యూష కుమారీ**



**రాజమండ్రి బ్యూరో మే2 (ప్రభాతవార్త) :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి పట్టణంలోని పలు సంక్షేమ వసతి గృహాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రకాష్ నగర్ లోని కె.వి. స్టేట్ హెూం ను సందర్శించి అక్కడ వసతులని పరిశీలించారు. అనంతరం బాల సదనమును సందర్శించి చిన్నారులతో మాట్లాడారు. వారికి అక్కడ అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉద్యోగినుల వసతి గృహమును సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. బాలుర పర్యవేక్షణ గృహమును సందర్శించిన న్యాయమూర్తి అక్కడి వసతులను పరిశీలించి బాలురుతో కాసేపు మాట్లాడారు. శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. న్యాయ మార్గాన్ని అనుసరిస్తే జీవితంలో ప్రశాంతత, గౌరవం లభిస్తాయని లేదంటే జీవితం దుర్బలం అవుతుందని వివరించారు. వారికి ఎలాంటి న్యాయ సేవలు కావాలన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థకి తెలియజేయాలన్నారు.

## ప్రజల ఆప్యాయతలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా

**బత్తుల వెంకటలక్ష్మి**



**కోరుకొండ ఏప్రిల్ మే 2 (ప్రభాతవార్త) :** ప్రజల ఆప్యాయతలకు తమ కుటుంబం ఎప్పుడు రుణపడి ఉంటామని జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అభిమానం వ్యక్తంచేశారు. ఆమె జన్మదిన వేడుకలను కోరుకొండ పార్టీ ఆఫీస్ ఆవరణలోఅంబరాన్నంటినంత ఘనంగా నిర్వహిం చారు.జన్మదిన వేడుకలకు రాజానగరం నియోజకవర్గం నలుమూలల నుండి జనసేన నాయకులు, జనసైనికులు,వీరమ హిళలు అధిక సంఖ్యలో పాల్గొనిబత్తుల వెంకటలక్ష్మి కి సాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గ ప్రజలు తమపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయతలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తెలియజేశారు.
జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి జనసేన నాయకులకు, జనసైనికులకు, వీర మహిళలకు, నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదములుతెలియజేశారు.

## గోకవరం ఏపీఎస్ఆర్టీసీ డిపో నుండి అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాట్లు



**గోకవరం మే 2 ప్రభాత వార్త :** గోకవరం. పుణ్యక్షేత్రల సందర్శించడానికి ఏపీఎస్ ఆర్టీసీ గోకవరం డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాట్లు చేస్తున్నారు పౌర్ణమి సందర్భంగా పుణ్యక్షేత్రాలు దర్శించుకోవడానికి ప్రయాణికులకు బస్సుల సౌకర్యం కల్పించారు మే 4 వ తేదీ నుండి బయలుదేరి 5వ తేది గురు పౌర్ణమి రోజు అరుణాచలంలో గిరి ప్రదక్షిణను జరుగును . శ్రీకాళహస్తి కాంచీపురం విజయవాడ 7వ తేదీ వరకు ఈ నాలుగు ఊర్లు ఆలయాలు దర్శించుకోవడానికి మూడు రోజులకి టికెట్ కేవలం 3200కె నడుపుతామని డిపో మేనేజర్ రామన్నదార తెలిపారు ముందుగా టిక్కెట్లు బుకింగ్ చేసుకోవడానికి మా ఆఫీస్ నంబర్లు 73829 10258 7382910321 ఫోన్ చేసి టికెట్లు బుక్ చేసుకోవాల్సిందిగా ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు మా సేవలను మీరు వినియోగించవలసిందిగా ప్రయాణికులును కోరారు.

## జననేత భాస్కరుడికి ఘన నివాళి



**పెదపూడి, మే 2, ప్రభాతవార్త** : పెదపూడి మండల కేంద్రమైన పెదపూడిలో దివంగత నేత మాజీ ఎమ్మెల్యే బొడ్డు భాస్కర రామారావు ద్వితీయ వర్ధంతి నిర్వహించారు. పెదపూడి తెలుగు యువత ఆధ్వర్యంలో సంతాప సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రెండు నిమిషాలు మౌనం పాటించి బొడ్డు భాస్కర రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి బొడ్డు అనంత వెంకటరమణ చౌదరి విచ్చేసి పాత్రికేయులతో మాట్లాడారు. దివంగత నేత భాస్కర రామారావు లేని లోటు కనిపిస్తుందని, పెదపూడి మండలానికి ఇది ఎంతో తీరని లోటని అభిప్రాయపడ్డారు. ఆయన ఓ వ్యక్తిలా కాకుండా శక్తిగా ఎన్నో రాజకీయ పదవులు అధిరోహించి తన జీవితాన్ని ప్రజా సంక్షేమం కోసం అంకితం చేసిన మహోన్నత వ్యక్తి భాస్కర రాముడని కొనియాడారు. కార్యక్రమంలో పెదపూడి గ్రామ సర్పంచ్ కలవల కృష్ణమూర్తి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పుట్టా గంగాధర్ చౌదరి, పెదపూడి తెలుగు యువత గ్రామ కన్వీనర్ ఆరిమిల్లి అమ్మన్న చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ మూవీ నిర్మాతకు కత్తిపూడి లో ఘన సన్మానం



**శంకవరం మే 2, ప్రభాతవార్త** : ఆర్ఆర్ సినిమా నిర్మాత కోటిపల్లి బుజ్జిని కత్తిపూడిలో ఘనంగా సత్కరించారు . శంకవరం మండలంలోని కత్తిపూడి లో గల సత్యనారాయణ థియేటర్లో పరిసర గ్రామాల ప్రజల కోరిక మేరకు ఆర్ఆర్ మూవీ రి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా థియేటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మాత బుజ్జి మాట్లాడుతూ సినిమా రంగం అంటే తనకు ఆసక్తి ఎక్కువ అని చిన్నప్పుడు నుండి చలన చిత్రాల్లో నటించాలని ఎన్నో ప్రయత్నాలు చేశానని అవి సఫలం కాలేదని నాలాగే అసక్తి ఉన్న కళాకారులను టెక్నీషియన్లను ప్రోత్సహించాలని ఈ రంగంలోకి వచ్చాను అన్నారు సాధారణ కుటుంబంలో పుట్టి వెండితెర పైకి రావాలని పట్టుదలతో వెన్నెలొచ్చి గోదారమ్మ పాటతో షార్ట్ ఫిలిం చేపట్టి అందరి మన్ననలు పొందామని అదే స్ఫూర్తితో. సుమారు 2 ఏళ్లపాటు కష్టపడి గ్రామీణ ప్రాంతాల లో ఈ చిత్రం చిత్రీకరించామన్నారు మహిళల యొక్క గొప్పతనాన్ని పలువురి మహిళల విజయాలను సమాజ పరిస్థితులకు మహిళలను ఏ విధంగా అణిచివేస్తున్నారు వంటి అనేక సందేశాత్మక దృశ్యాలను చిత్రీకరించమన్నారు. ఈ చిత్రంలో నా తో పాటు మొగిలి శివ కథానాయక దివ్య రాజ్ నటించడం జరిగిందన్నారు. ప్రజలు అభిమానులు ఆదరిస్తారని కొత్త కళాకారులు సాంకేతిక నిపుణులను ముందుకు ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు. అనంతరం స్థానిక టిడిపి నేత శివ నిర్మాతకు సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాబు కృష్ణ సాధనాల లక్ష్మీ బాబు నక్క శీను, కంచిబోయిన శ్రీను,మచ్చ కొండ,కొయ్య రమణ తదితరులు పాల్గొన్నారు

## ఆదిత్య ఫార్మసీ విద్యార్థులు గ్రీన్ పార్క్ సందర్శన



**గండేపల్లి మే2 (ప్రభాతవార్త)** : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కాలేజీ నందు తృతీయసంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాఠ్యాంశంలో భాగంగా యానాం గ్రీన్ పార్క్ బయో సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించారు. కంపెనీ ప్రతినిధి మనోజ్ విద్యార్థిని విద్యార్థులకు కంపెనీ రోజువారీ ఉత్పత్తి, క్వాలిటీ కి సంబంధించిన అంశాలను వివరించారు.ఈ ఇండస్ట్రియల్ సందర్శనకు సంబంధించిన విషయాలు అనుభవపూర్వకంగా తెలుసుకోగలిగాము అని సంతోషాన్ని వ్యక్తపరిచారు. సబ్జెక్టు లో బోధించిన అంశాలు ఈ ఇండస్ట్రియల్ సందర్శన లో ప్రదర్శించి చూపించడం ద్వారా సరైన అవగాహన కలిగింది అని, అందుకు గాను ఆదిత్య యాజమాన్యానికి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సతీష్ కుమార్, గ్రీన్ పార్క్ బయో సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని విద్యార్థులు ఆనందంగా తెలిపారు.

## శర్మను అభినందించిన పరిపాలనాధికారి మునిస్వామి




**యానాం మే 2,ప్రభాత వార్త**:యానాం నియోజకవర్గం యానాం గోపాల్ నగర్ కు చెందిన ఇంటర్ విద్యార్థి కెఎస్-ఎస్ఎస్ శర్మను యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి అభినందించారు.శర్మ కాకినాడ నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసీ చదువుతున్నాడు.ఇటీవల విడుదలైన పరీక్షా ఫలితాలలో శర్మ సీనియర్ బైపిసిలో అత్యధికంగా 981 మార్కులు సాధించాడు.ఈమేరకు మంగళవారం పరిపాలనాధికారి మునిస్వామిని విద్యార్థి అలాగే తల్లిదండ్రులు కలిశారు.ఈ సందర్భంగా శర్మను పరిపాలనాధికారి మునిస్వామి శాలువాతో సత్కరించి అభినందించారు.

# ముసురేసింది..ముంచేసింది



**అయినవిల్లి,మే 2 ( ప్రభాత వార్త )** : ఎన్నో ఆశలతో విత్తు నాటారు... అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు... కంటికి రెప్పలా పంటను కాపాడారు... దిగుబడి చేతికి అందితే కష్టాలన్నీ తీరుతాయని సంబరపడ్డారు... అయితే ఆ సంతోషం అన్నదాతల్లో ఎంతోకాలం నిలవలేదు...తెగుళ్ళతో అధిక భారం... వాతావరణంలో వచ్చిన మార్పుతో అకాల వర్షాలు నిండా ముంచేశాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.అతి కొద్ది రోజుల్లో పంట చేతికందే పరిస్థితుల్లో వాతావరణంలో మార్పులు తీవ్ర నష్టాలకు గురిచేస్తున్నాయి.అసలే ప్రభుత్వం నుంచి సాయం అందక అవస్థలు పడుతుంటే ... భారీగా కురిసిన వర్షాలు వరి సాగు చేసే రైతులను మరింత దెబ్బ తీస్తాయి.పి.గన్నవరం నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు చేతికందాల్సిన వరి పంట నీట మునిగింది.అయినవిల్లి మండలంలో 8112 హెక్టార్లలో వరి పంట సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వై శోభ తెలిపారు.కాగా ఇప్పటి వరకు 25 శాతం వరి కోతలు కోసారన్నారు.కాగా 2వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు వద్ద కొనుగోలు చేసి మిల్లులకు తరలించామని తెలిపారు.గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న అడపాదడపా వర్షాలకు పెద్దగా నష్టం ఏమీ లేదన్నారు.చేలల్లో వేసిన రాశులు కిందికి వర్షం నీరు చేరినా , తడిసిన ధాన్యాన్ని ఎండబెటట్టితే సరిపోతుందన్నారు.చేలల్లో వరి పనులు లేవన్నారు.వర్షం కారణంగా వారి కోత మిషన్ చేలల్లో దిగుబడి పోవడంతో మిగిలిన వరి కోతలు మరో నాలుగు రోజుల్లో మొదలుపెట్టనున్నట్లు ఆమె తెలిపారు.చేలల్లో నీటిని బయటకు తీస్తూ పంటను రక్షించుకునేందుకు అన్నదాతలు నానా తంటాలు పడుతున్నారు.వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు.ఇప్పటికే వరుస కష్టాలతో ఇబ్బందులు పడుతున్నామని మరో భారీ హెచ్చరికలతో కంటి మీద కునుకు లేకుండా జీవిస్తున్నామని రైతులు వాపోతున్నారు.ఇంతలో మరో వాయుగుండం ముందుకు వస్తుందన్న సమాచారంతో రైతులు మరింత కలవరపడుతున్నారు.అన్నదాతను వర్షాలు నిండా ముంచుతున్నాయి...తేరుకోకుండా చేస్తున్నాయి... పంటను ఇంటికి చేరకుండా దెబ్బతీస్తున్నాయి.వరితో పాటు కొత్తిమీర , బొబ్బాయి , కూరగాయ పంటలకు నష్టం వాటిల్లింది.ఆ నష్టం నుంచి తేరుకోకముందే మళ్ళీ రెండు రోజుల నుంచి వర్షాలు పడుతున్నాయి.దీంతో వరి పంట అంతా వర్షార్పణం అవుతోంది. కొద్దోగొప్పో కాపాడుకుందామనుకుంటే తాజాగా మరో వాయుగుండం పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు . దీంతో రైతుల గుండెల్లో అలజడి రేగుతోంది.ఈదురుగాలులు తోడైతే మరింత నష్టం తప్పదేమోనని బెంగతో గడుపుతున్నారు.గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు పొలాల్లో చేరిన నీరు అలానే ఉంది.తాజాగా మరో తుపాన్ తో వర్షాలు మొదలయ్యాయి.మొత్తంగా ఈఏడాది వరి పంటకు ప్రతికూలంగా మారిపోయింది.కోతలు మొదలు పెట్టి పంటను ఇంటికి చేర్చుకుందామనుకున్న సమయంలో వర్షాలు పడుతున్నాయి.ఎకరాకు రూ.15 నుంచి రూ.20వేలు వరకు పెట్టుబడి పెట్టిన రైతులు నేలవాలిన పంట చేలను చూసి తీవ్ర నిరాశకు లోనయ్యారు.పంట పూర్తిగా నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు.పంట నష్టపోతున్న తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు.

# తల్లికి చెల్లికి న్యాయం చేయలేని అసమర్ధ నాయకుడు సీఎం జగన్



**పి.గన్నవరం మే 2 ప్రభాతవార్త** : తన గెలుపు కోసం కష్టపడిన తల్లికి చెల్లికి న్యాయం చేయలేని అసమర్ధ నాయకుడు సీఎం జగన్ అని పి. గన్నవరం నియోజకవర్గ టిడిపి కో కన్వీనర్ నామన రాంబాబు ఆరోపించారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరంలో విలేకరులతో మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన సూత్రధారి సీఎం జగనేనని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, సీఎం జగన్ పాల్పడుతున్న నేరాలను ప్రజలందరికీ వివరించేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. సీఎం జగన్ నేరాలను, వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల పై వైకాపా ప్రభుత్వం అణిచివేత ధోరణికి పాల్పడుతుందన్నారు. ఈ క్రమంలోనే రాజమహేంద్రవరం కు చెందిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర నాయకుడు ఆదిరెడ్డి శ్రీనివాసులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. వైకాపా ప్రభుత్వం చేపడుతున్న నిరంకుశ పాలనకు ప్రజలందరూ 2024 ఎన్నికలలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, టిడిపి మండల అధ్యక్షులు తోలేటి సత్తిబాబు, మొల్లేటి శ్రీనివాస్, నెలపూడి దామోదర్, మట్టపర్తి రామకృష్ణ, సంసాని పెద్ది రాజు, గణపతి రాఘవులు, బోనం బాబు, బోంతు పెదబాబు, శేరు శ్రీను, గుమ్మడి వెంకటేశ్వరరావు, బోండాడ నాగమణి, చిన్నం బాల విజయ రావు, నక్క వీర వెంకట సత్యనారాయణ, ముచ్చర్ల సాయి సత్యనారాయణ, ఆరుమిల్లి లాల్ బాబు, అయ్యగారి సూరి బాబు, కొక్కిరీ లక్ష్మి, పులపర్తి చిన్న వెంకటలక్ష్మి, చుట్టగుళ్ల కిషోర్, యాండ్రా శ్రీను, నారిన సత్తి పండు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గ్రామ గ్రామాన జక్కంపూడి చిత్రపటానికి పాలాభిషేకాలు



**కోరుకొండ మే 2 (ప్రభాతవార్త)** : కోరుకొండ మండలంలో గ్రామ గ్రామాన రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజాచిత్రపటానికికార్యకర్తలు, నాయకులు, అభిమానులు,పాలాభిషేకాలునిర్వహించారు. నియోజవర్గంలోని ప్రజలకు త్రాగునీరు అందించే దిశగా గోదావరి జలాలను త్రాగునీటిగాప్రతి ఇంటికి అందించే విధంగా వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా 215 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించుకున్న ఘనతను సాధించిన సందర్భంగా రాజా చిత్రపటానికి గ్రామ గ్రామాన పాలాభిషేకాలు నిర్వహించారు. అలాగే ఆయనకు గ్రామాలలోని ప్రజలు అభినందనలు తెలిపారు.

# కాపు ఉద్యమానికి ఊపిరిపోసిన మహా నేత స్వామినాయుడు

- స్వామినాయుడు వర్ధంతి సభలో నివలర్పించిన కాపు నేతలు



**కొత్తపేట మే2 (ప్రభాత వార్త)** : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాపు రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు సలాది స్వామి నాయుడు(అబ్బాయి కాపు)19వ వర్ధంతి సందర్భంగా కొత్తపేట మండలంలోని పలుచోట్ల కాపు నేతలు,రాజకీయ నాయకులు ఘన నివాళులర్పించారు.స్థానిక సంతోష్ నగర్ వద్ద స్వామినాయుడు విగ్రహాన్ని ఆయన కుమారుడు సలాది రామకృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.అనంతరం పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులర్పించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గం స్థాయిలో కాపు ఉద్యమ నేతలు రాజకీయ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాపు ఉద్యమానికి ఊపిరిపోసిన మహా నేత స్వామినాయుడని, ఉమ్మడి రాష్ట్రంలో కాపు రిజర్వేషన్ పోరాట సమితి నాయకులుగా సలాది కీలక పాత్ర పోషించారని అన్నారు.ఆయన మండల పరిషత్ అధ్యక్షులుగా, గ్రామ సర్పంచ్ గా పనిచేసి అభివృద్ధికి కృషి చేసిన ఘనత స్వామి నాయుడు కే చెందుతుందని పలువురు గర్తు చేశారు. కులాలకు అతీతంగా ఉంటూ అన్ని వర్గాల వారితో కలిసి మెలిసి ఎవరికి ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి కృషి చేసేవారని కొనియాడారు. నియోజకవర్గం స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించి పార్టీలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణ,అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజ్, ఎంపీపీ మార్గన గంగాధర్ రావు, గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు,జడ్పిటిసి గూడపాటి రమాదేవి ప్రవీణ్,ఎంపీటీసీ పేపకాయల బ్రహ్మానందం,పినపల్ల గ్రామ సర్పంచ్ సంగీత సుభాష్, కాపు జేఏసీ నేత సలాది రామ్మోహన్ రావు,ధరణాల రామకృష్ణ,కంఠంశెట్టి శ్రీనివాస్, చిక్కం శివాజీ నాయుడు అడపా ఆనంద్ గుబ్బల మూర్తి,మహదశ బాబులు,తులా రాజు,సలాది బ్రహ్మాజీ,పేపకాయలు సుబ్బారావు,సంపతి కనకేశ్వర రావు పాయసం సతీష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**రౌతులపూడి, మే 2 ( ప్రభాతవార్త )**: మండలంలోని ఎన్. ఎన్ పట్టణానికి చెందిన ఏ సతీష్ కు మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. పాయకరావుపేట లో ఉన్న డెక్కన్ క్రానికల్ కంపెనీలో ఉద్యోగం ముగించుకుని ఎన్. ఎన్.పట్నం సూరవరం రోడ్లో ఇంటికి వస్తుండగా మామిడికాయలతో ఎదురుగా వస్తున్న లారీని డీ కొట్టారు. దీంతో బలమైన గాయాలయ్యాయి. వెంటనే 108 సిబ్బంది వచ్చి తుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మామిడాడలో ఈత శిక్షణ ప్రారంభం



**పెదపూడి, మే 2, ప్రభాతవార్త** : పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంలో జి ఆర్ ఎస్ ఏ ( ది ఫ్యామిలీ హెల్త్ క్లబ్) ఆధ్వర్యంలో వేసవి ఈత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ ముఖ్య సలహాదారుడు మండ రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడారు . వేసవి సెలవుల్లో పిల్లలకు ఉల్లాసం, ఉత్సాహాలతో గడపడానికి శరీర ఆరోగ్యం కోసం ప్రశాంత వాతావరణంలో ఈత శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలకు సెల్యులర్ ఫోను ల బారిన పడకుండా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు రఘురామ చంద్రారెడ్డి, కోశాధికారి పడాల గంగాధర రెడ్డి, మాజీ అధ్యక్షుడు అప్పారెడ్డి, కార్యవర్గ సభ్యులు సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘాల ఆసరా డబ్బులు ఎక్కడ?

### మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి




**పెదపూడి, మే 2, ప్రభాతవార్త** : ఆరంభ సూరత్వంగా సీఎం జగన్ బటన్ నొక్కి విడుదల చేసిన డ్వాక్రా సంఘాల ఆసరా డబ్బులు ఎక్కడ అని అనపర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. పెదపూడి మండలం గొల్లలమామిడాడలో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. డ్వాక్రా మహిళలకు ఆసరా పేరిట ఈ ఏడాది విడుదల చేసిన వడ్డీ డబ్బులు నెలరోజులు గడుస్తున్నప్పటికీ బ్యాంకు ఖాతాలో ఇంకా జమ కాలేదని ఆయన ఆరోపించారు. వైయస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమం ప్రారంభించిన మొత్తం 6419.89 కోట్లు ఈ విడత జమ అని తెలిపారు. కానీ ఏలూరు జిల్లా దెందులూరు పర్యటనలో భాగంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం మార్చి 25 నుంచి ఏప్రిల్ 5 వరకు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పిన ఆయన నెలరోజులు పూర్తవుతున్నా ఆసరా సొమ్ములు జమ చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. నవరత్నాల అమలులో సీఎం జగన్ అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని నల్లమిల్లి విమర్శించారు.

## వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

### ... ఎన్ జే పీ పార్టీ డిమాండ్

**అమలాపురం టౌన్, మే 02 ప్రభాతవార్త** : రాష్ట్ర ఎన్ జే పీ పార్టీ పిలుపు మేరకు జిల్లా ఎన్ జే పి పార్టీ అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి కేంద్ర ప్రభుత్వము ఇటీవల పెంచిన గృహ ఉపయోగకర గ్యాస్ ధరలను తగ్గించాలని, చమురు సంస్థలు వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై ధరనుతగ్గించడం హాస్యా అని, గృహ వినియోగదారులఉపయోగించుకుంటున్న గ్యాస్ ధరను తగ్గించకపోవడం బాధాకరమని, ఇప్పటికే అధిక ధరలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు గ్యాస్ ధర గృహ వినియోగదారులకు అధికంగా ఉన్నదని, కేంద్ర ప్రభుత్వం చమురు సంస్థ తీసుకున్న నిర్ణయం గృహ ఉపయోగదారుల గ్యాస్ ధరను తగ్గించాలని ఎన్ జే పీ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవాదుల డిమాండ్ చేశారు.



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఊబకాయాన్ని తరిమేస్తుంది..



అన్ని కాలాల్లో, అన్ని చోట్లా దొరికే పండంటే.. అరటిపండే కదూ! అందుకే మండే ఎండల్లోనూ దీనికి కొరత ఉండదు. దీని ఖరీదు కూడా అందరికీ అందుబాటులో ఉంటుంది. పైగా ఇదెంతో ఆరోగ్యకరమైంది. ముఖ్యంగా మన ఆడవాళ్లు అలక్ష్యం చేయడానికి వీల్లేనిది. ఇంతకీ ఇందులో మేలు చేసే గుణాలేమున్నాయి. ఎందుకు తినాలి అనేగా మీ సందేహం! ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే...

- అరటిపండులో పిండిపదార్థాలు, పీచు, విటమిన్లు, రైబోఫ్లెవిన్, ఫోలేట్, నియాసిన్, కాపర్, పొటాషియం, మాంగనీస్, సోడియం, కాల్షియం, భాస్వరం, మెగ్నీషియంలు ఉన్నందున మంచి పోషకాహారం.
- రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది.
- గుండె, మూత్రపిండాలు, ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొన్ని రకాల అలర్జీలను తగ్గిస్తుంది. శరీరం ఐరన్‌ను గ్రహించడంలో ఇది తోడ్పడుతుంది.
- అరటిపండులోని యాంటీఆక్సిడెంట్లు అనారోగ్యాలను దరిచేరనివ్వవు. ఈ పండుని తింటే త్వరగా ఆకలి తీరినట్లుంటుంది. దీంతో అధిక ఆహారం తీసుకోవడం, ఊబకాయం రావడం లాంటి అవస్థలకు చోటుండదు. అరటిలోని పోషకాలు ఎర్ర రక్త కణాలను వృద్ధిపరుస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచడమే కాదు కంటి చూపు మెరుగుపరుస్తాయి.
- శరీరంలో హానికరమైన రసాయనాలను తొలగిస్తుంది.
- ఈ పండు త్వరగా అరిగి, తక్షణ శక్తినీ ఇస్తుంది. రోజుకొక అరిపండు తింటే వేసవి తాపం నుంచి బయటపడొచ్చు. కస్టర్డ్, ఫ్రైట్ సలాడ్ రూపాల్లో మరింత రుచిగా ఉంటుంది. ❑

# అతి కొద్ది కాలంలోనే అచిర కీర్తి..





**చేతిరాతతోనే ప్రత్యేకత సాధించింది. అలాగని ఆమెవి ముత్యాల్లాంటి అక్షరాలో, మెరుపుల్లాంటి వాక్యాలో కాదు. అక్షరాలను తిరగేసి రాయడంతో దిట్ట అనిపించుకుని, అనేక అవార్డులూ అందుకుంది మామిడి రమ్య. అతి కొద్ది కాలంలోనే అచిర కీర్తి ఎలా సాధ్యమైందో ఆమె మాటల్లోనే..**

మాది అల్లూరి సీతారామరాజు జిల్లా పెదవలస గ్రామం. అమ్మ మీనాక్షి. నాన్న మోహన్‌రావు కిరాణాకొట్టు నడుపుతారు. మేం నలుగురు ఆడపిల్లలమైనా నిర్లక్ష్యం చేయకుండా అందరినీ చదివించారు. స్కూల్లో సరదాగా స్నేహితులు, కుటుంబసభ్యుల పేర్లు తిరగరాసి అద్దంలో చూపిస్తే అంతా మెచ్చుకునేవాళ్లు. కానీ అదే గుర్తింపు తెస్తుందని అప్పుడు తెలీదు. చదువైపోయేదాకా మిర్రర్ రైటింగ్ జోలికి వెల్లలేదు. గతేడాది డిప్లొమా అయ్యాక ఏదైనా భిన్నంగా చేయాలనుకుని మా టీచర్‌ను కలిశాను. ఆయన మిర్రర్ రైటింగ్‌ను ప్రస్తావించడంతో గూగుల్లో వెతికాను. వివిధ భాషల్లో వేగంగా తిరగ రాసేవారికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని తెలిసింది. అది నాకు చేతనైన విద్యే. దాన్ని ప్రొఫెషనల్‌గా ఎలా మార్చుకోవాలో శోధించాను. అందాకా తెలుగు, ఆంగ్లాలు మాత్రమే రాసే నేను అంతర్జాలం సాయంతో హిందీ, గుజరాతీ, తమిళం, మలయాళం, నేపాలీ తదితర భాషలు నేర్చుకున్నాను. వాటన్నిటినీ, అంకెలనూ కూడా తిరగేసి రాయడంలో పట్టు సాధించాను. అనేక భాషల్లో ప్రావీణ్యం.. నా ప్రతిభకు బాగానే గుర్తింపు వచ్చింది. వందేమాతర గీతాన్ని తెలుగులో 90 క్షణాల్లో తిరగేసి రాసినందుకు, ఆంగ్లంలో తెలుగు, ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో వందేమాతర గీతాల మిర్ర్ రైటింగ్‌కు పురస్కారాలు వచ్చాయి. తెలుగులో రామయాణం, ఆంగ్లంలో అంబేద్కర్ చరిత్ర, హిందీలో రంజాన్ పండుగ



చరిత్ర, తమిళ, మలయాళ, నేపాలీ, గుజరాతీ తదితర భాషల్లో వందేమాతర గీతాన్ని రాసినందుకు ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు లభించింది. గతేడాది డిసెంబరులో కలాం వరల్డ్ రికార్డు కూడా వచ్చింది. ఒకే ఏడాది 5 ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నందుకు నాకంటే ఎక్కువ అమ్మానాన్నలు సంతోషించారు. మరింత ప్రగతి సాధించేందుకు మరో 40 బాషలు నేర్చుకుంటున్నాను.

**గిన్నిస్‌బుక్‌లో స్థానం సాధిస్తా...** ఏదైనా దక్కించుకోవాలంటే నిత్యశోధన, పట్టుదల ఉండాలని టీచర్లు చెప్పేవారు. అందుకే మిర్రర్ రైటింగ్‌లో కష్టపడి సాధన చేశాను. అమ్మానాన్నలకు మంచి పేరు తేవాలని పట్టుదలతో శ్రమించాను. జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు ఆనందాన్నిస్తోంది. కానీ ఆర్థిక వనరులు లేక ఇబ్బంది పడుతున్నాను. విదేశాల నుంచి వచ్చే అవార్డులను విడిపించుకోవడానికి డెలివరీ చార్జీలకే వేలకొద్దీ ఖర్చవుతోంది. ఆర్థిక ప్రోత్సాహం లభిస్తే గిన్నిస్‌బుక్‌లో కూడా స్థానం సంపాదించగలననే నమ్మకం నాకుంది. ❑

# వేసవిలో జాగ్రత్తలు అవసరం

గర్భం దాల్చిన మహిళల శరీరంలో వచ్చే మార్పుల వారికి కొంత ఇబ్బంది కలిగిస్తాయి. వేసవిలో ఎండలు గర్భిణులను మరింత అసౌకర్యానికి గురిచేస్తాయి. అయితే 'ఆహారం నుంచి దుస్తుల వరకు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వేసవిలోనూ హుషారుగా ఉండొచ్చు.



**హైడ్రేషన్ :** రోజుకు కనీసం మూడు లీటర్ల నీళ్లు తాగాలి. కొబ్బరి నీళ్లు లేదా తాజా పండ్ల రసాలు తాగుతూ ఉండాలి. ఒంట్లో నీటి శాతం తగ్గకుండా చూసుకుంటే ఎండ వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఆహారం :** ఆకుకూరలు, మొలకెత్తిన విత్తనాలతో చేసిన సలాడ్స్, పండ్లు ఆహారంలో ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. పెరుగు, మజ్జిగ కూడా చల్లదనాన్ని ఇస్తాయి. ఎక్కువగా నూనె, నెయ్యి, మసాలా, ఉప్పు ఉన్న ఆహారాన్ని చాలా వరకు తగ్గించాలి.

**వ్యాయామం:** తేలికైన వ్యాయామాలు చేయాలి. ఎక్కువ సమయం నిల్చోవడం, కూర్చోవడం వల్ల కాళ్ల మీద ఒత్తిడి పడుతుంది. అప్పుడు కాళ్లను కొంచెం ఎత్తులో ఉంచాలి.

**దుస్తులు, చెప్పలు:** వదులుగా, తెలుపు రంగులో ఉన్న దుస్తులు ధరించాలి. గర్భం దాల్చిన తరువాత పాదాలు వాపులు వస్తుంటాయి. పాదాలకు సౌకర్యంగా ఉండే చెప్పులు వేసుకుంటే ఏ ఇబ్బంది ఉండదు.

**నిద్ర :** బయట ఎండలు ఎక్కువగా ఉండే ఈ సమయంలో మధ్యాహ్నం కూడా కనీసం అరగంట నిద్రపోయేలా ప్రణాళిక వేసుకోవాలి. ❑

# మ్యాంగో కుల్ఫీ

కావలసినవి : పాలు-500 ఎంఎల్, కండెన్స్‌డ్ మిల్క్- 100 ఎంఎల్, మామిడిపండు గుజ్జు - 100గ్రా, పంచదార-50గ్రా, కోవా-50గ్రా.



**తయారీ విధానం :** స్టవ్ ఒక పాత్రను పెట్టి పాలు పోసి, పంచదార వేసి కలుపుకోవాలి. తరువాత కోవా వేసి చిన్నమంటపై ఉడికించాలి. స్టవ్‌పై నుంచి దింపి చల్లారిన తరువాత అందులో మామిడిపండు గుజ్జు వేసి బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కుల్ఫీ మౌల్డ్‌లో పోసుకోవాలి. 6 నుంచి 8 గంటపాటు డీప్ ఫ్రిజ్‌లో పెట్టాలి. చల్లచల్లని మ్యాంగో కుల్ఫీని సర్వ్ చేసుకోవాలి. ❑

# పిల్లల స్విమ్మింగ్ ఫూల్ శుభ్రపరుస్తున్నారా?

స్విమ్మింగ్ ఫూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీఫూల్‌ని ఉపయోగిస్తుంటారు. వేసవికాలంలో పిల్లలు వేడి నుంచి తట్టుకోవడానికి రకరకాల ఆటలు ఆడుకొని సేదతీరడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ క్రమంలో నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా ఫూల్స్‌ని శుభ్రం చేయడం చాలా అవసరం. లేదంటే ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపుతాయి.



ఫూల్ శుభ్రం చేయకపోతే అందులో ఉండే క్రిములు, బ్యాక్టీరియా, నీటిలో ఉండే పాచి, చెత్త, దోమ గుడ్లు.. మొదలైనవి పిల్లల ఆరోగ్యానికి హాని కలుగజేస్తాయి. అంతేకాకుండా చంటిపిల్లలు విసర్జించే వాటివల్ల కిడ్డీఫూల్ అపరిశుభ్రంగా తయారవ్వుతంది. కాబట్టి ఫూల్‌ని క్రమ తప్పకుండా శుభ్రం చేయాలి.



**బ్లీచ్‌తో క్రిములు నాశనం ...**

కిడ్డీఫూల్‌ని బ్లీచ్, బోరాక్స్‌తో శుభ్రం చేయవచ్చు. బ్లీచ్ దుస్తులపై ఉండే జిడ్డు మరకల్ని పోగొట్టి వాటిని తెల్లగా చేస్తుంది. దీన్ని బాత్‌రూమ్స్, కిచెన్‌ని కడగడానికి కూడా ఉపయోగిస్తారు. బ్లీచ్‌లో బలమైన బ్యాక్టీరిసైడల్ ధర్మాలుంటాయి. ఇవి కిడ్డీఫూల్‌లో ఉండే హానికరమైన క్రిములను నాశనం చేస్తాయి. అవసరమైతే క్లోరిన్, ఆల్గేసైడ్ మొదలైనవి కలపచ్చు. ప్రతివారం కిడ్డీఫూల్ శుభ్రపరచి, ఎండబెట్టి, తిరిగి నీరు నింపాలి. పెద్ద కిడ్డీఫూల్స్‌ల్లో అయితే.. నీరు నింపడానికి వాటి అవసరాన్ని బట్టి ఒక పంపు, ఫిల్టర్‌ను ఏర్పాటు చేయవచ్చు. ❑

# బిడియాన్ని తగ్గించేయండిలా..

కొంత మంది పిల్లలు గడపదాటి బయటికి వెళ్లడానికి జంకుతారు. భయంతో బిగుసుకుపోతారు. ఎవరితోనైనా మాట్లాడాల్సి వస్తే బిడియం. స్కూల్లో స్టేజీపై ప్రదర్శనలంటే ఇక అంతే సంగతులు. ఈ భయాన్ని చిన్నప్పుడే పోగొట్టి ధైర్యాన్ని నింపకపోతే పెద్దయ్యాక కూడా ఇలానే ఉండొచ్చని హెచ్చరిస్తున్నారు నిపుణులు.



- ముందుగా పిల్లల్లోని చిన్న చిన్న భయాల్ని అర్థం చేసుకోవాలి. ఏ సమస్య వచ్చినా.. వెంట మీరున్నారనే భద్రత కల్పించాలి. ఇంట్లోవారితో, చుట్టుపక్కలవారితోనూ స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితుల్ని కల్పించాలి.
- ఏ చిన్న పని చేసినా కొందరు విమర్శిస్తూనే ఉంటారు. మీ పిల్లల విషయంలో ఆ తీరుకి దూరంగా ఉండండి. ఇలా చేయి, అలా మాట్లాడు అంటూ సలహాలు ఇచ్చేయకండి. అలానే, ఏదైనా పనిలో విఫలమైతే నీవల్ల కాదన నిరుత్సాపరచకండి. ఎందుకంటే ఆలోచనలూ, ఆచరణలకూ కొంత స్వేచ్ఛ ఇచ్చినప్పుడే వారు భయాల్ని పోగొట్టుకుని చక్కగా వ్యక్తీకరించగలరు. లేదంటే అన్నింటిపైనా నిరాసక్త పెంచుకునే ప్రమాదం ఉంది.
- పిల్లలకు సానుకూలంగా ఆలోచించడం నేర్పాలి. నేను చేయలేనేమో, నాకు రాదేమో అన్న భయాల్ని దూరం చేయడానికి వీలైనంత ఎక్కువగా సాధన చేయించాలి. తమపై తమకు నమ్మకాన్ని పెంచాలి. ఒకవేళ ఓడిపోయినా తప్పేంలేదనీ, అది మరోసారి.. విజయానికి దగ్గర చేస్తుందనీ ధైర్యాన్ని నింపాలి. ❑

### చెలి చిట్కా

వయసు పైబడే కొద్దీ చర్మం ముడతపడుతుంది. కొంతమంది వయసు కన్నా పెద్దగా కనిపిస్తారు. కరిగించిన చాక్లెట్‌లో రెండు, మూడు చుక్కల లావెండర్ ఆయిల్, పెసరపెండి కలిపి పేస్ట్ చేసి చర్మంపై రక్తప్రసరణ జరిగేలా మసాజ్ చేయాలి. దీంతో చర్మం నిర్జీవంగా కాంతివంతంగా ఉంటుంది. ❑

# నాగమహాశయులు



**శ్రీరామకృష్ణ పరమహంసకు** ఎంతో సన్నితంగా వున్న వారు నాగమహాశయులు. నీన్ను గూర్చి, నిజమైన భక్తి మనిషిని ఎలా మార్చివేస్తుందో చుశావా, ఇలాంటి మరోవ్యక్తిని చూడలేం అని అంటాడు వివేకానందస్వామి. నాగమహాశయులు జీవితంలోని ఒక సంఘటనను చూద్దాం. ఒకసారి ఆయన ఎక్కడికో వెళుతున్నాడు. త్రోవప్రక్కన ఒకడు బుట్టనిండా చేపలు తెచ్చి, రండి, రండి, తాజాచేపలు, మంచిరకం చేపలు, సజీవంగా వున్న చేపలు, అని అరుస్తున్నాడు. ఆ చేపలను చూసి నాగమహాశయులకు దుఃఖం కల్గింది. ఎలాగైనా వాటిని కాపాడాలనుకొన్నాడు. ఇంకా ఎవరూ ఇతరులు వాటిని కొనకముందే గబ గబ ఆ చేపలమ్మే వ్యక్తి కడకువెళ్ళి అన్ని చేపలనూ నేనుకొంటాను. మొత్తం ఆ బుట్ట చేపల ఖరీదు ఎంతో చెప్ప వయ్యా! అన్నాడు. ఆ వ్యక్తి ఎంతో చెప్పాడు. నాగ మహాశయుడు తన జేబులోనుంచి పైకాన్ని తీసి ఆ వ్యాపారికిచ్చాడు. అంత సులభంగా అన్ని చేపలు అమ్ముడు పోయినందుకు వానికి ఎంతో సంతోషం కల్గింది. అంతకంటే ఎక్కువ సంతోషం నాగమహాశయులకు కల్గింది. అక్కడ చుట్టూవున్న వారందరికీ ఎంతో ఆశ్చర్యం కల్గింది. ఇన్ని చేపలను కొని ఈయన ఏమి చేసుకొంటడబ్బ! అన్నిటిని తిండాడా? ఇంకా ఎక్కువ లాభానికి అమ్ముకొంటాడా? ఏమి చేస్తాడో చూద్దాం అనుకొన్నారు. నాగమహాశయులు ఆ చేపల బుట్టను తన తలపై పెట్టుకొని నడవటం మొదలుపెట్టాడు. జనులు అతని వెనకే వెళ్ళారు. నాగమహాశయులు నది దగ్గరకు వెళ్ళి బుట్టలోని చేపల్ని అన్నిటిని నదిలోకి కుమ్మరించాడు. అందరికీ అతని అమాయకత్వంచూసి నవ్వు వచ్చింది. అతన్ని హేళన చేస్తున్న వారినందరినీ చూస్తూ, వారి మధ్యలో నుంచి నాగమహాశయులు ఆనందంగా వెళ్ళి పోయారు.

ఈ సంఘటన ఒక్కటే చాలు నాగమహాశయుల హృదయం ఎలాంటిదో తెల్పటానికి. భక్తి అంటే పూజలు, పునస్కారాలు చేయటం కాదు, కరుణతో నిండిన హృదయం కల్గి ఉండటం, జ్ఞాన మంటే శ్లోకాలు వల్లించటం కాదు, ప్రాణుల న్నిటిలో పరమాత్మను దర్శించటం.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

# వెజ్ కోఫ్తా బిర్యానీ

**కావలసిన పదార్థాలు :...** కోఫ్తా కోసం, పనీరు తురుము - కప్పు, ఆలుగడ్డలు, రెండు (ఉడికించినవి), అల్లం వెల్లుల్లి పేస్టు - అర స్పూను, పిచ్చి మిర్చి - ఒకటి, కారం పొడి - అర స్పూను, గరం మసాలా - అర స్పూను, శెనగ పిండి - పావు స్పూను, ఉప్పు, నూనె, నీళ్లు - తగినంత

**కర్రీ కోసం :** నెయ్యి-రెండు స్పూను, ఉల్లి - ఒకటి, అల్లం, వెల్లుల్లి పేస్టు - స్పూను, టిమాటో - ఒకటి, పెరుగు- కప్పు, పుదీనా, కొత్తిమీర తరుగు- రెండు స్పూన్లు, ఉప్పు, నీళ్లు - తగినంత.



**అన్నం కోసం :** బాస్మతి బియ్యం - కప్పున్నర , నీళ్లు - ఎనిమిది కప్పులు, బిర్యానీ ఆకులు, దాల్చిన చెక్క-రెండు, జీరా-స్పూను, లవంగాలు-అయిదు, నూనె-తగినంత, కుంకుమ పువ్వు నీళ్లు - స్పూను.

**తయారు చేసే విధానం :** బాస్మతి బియ్యాన్ని ఇరవై నిమిషాల పాటు నానబెట్టాలి. ఓ మందపాటి పాన్‌లో ఎనిమిది గ్లాసుల నీళ్లు పోసి, దాల్చిన చెక్క, బిర్యానీ ఆకులు, జీలకర్ర, లవంగాలు, యాలకులు వేసి వేడిచేయాలి. నీళ్ల వేడి కాగానే బాస్మతి బియ్యం, స్పూను నూనె వేసి బాగా కలిపి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించాలి. ఓ మోస్తరు ఉడికిన బియ్యాన్ని జల్లెడ గట్టి,చల్లనీళ్లతో కడగాలి. ఓ పెద్ద పాన్‌లో నెయ్యి వేసి బిర్యానీ ఆకు, యాలకులు, దాల్చిన చెక్క, లవంగాలు, జీలకర్ర చిటపటలాడించాలి. ఇందులో ఉల్లి, మిర్చి ముక్కలు, అల్లంవెల్లుల్లి పేస్టు వేసి కలపాలి. ఉల్లి రంగు మారాక, టొమాటో ముక్కలు వేసి కాస్త మగ్గించాలి. కారం, బిర్యానీ మసాలా, ఉప్పు వేసి తక్కువ మంట మీద ఉడికించాలి. పెరుగు కూడా జత చేయాలి. పుదీనా, కొత్తిమీర తరుగు, నీళ్లు వేయాలి. కాస్త దగ్గరకి అయ్యాక కోఫ్తా బాల్స్‌ని వేసి రెండు నిమిషాలు ఉడికించిస్టవ్ కట్టేయాలి. ఓ వెడల్పాటి పాన్ అడుగున పూర్తిగా కోఫ్తా కర్రీని వేసి కాస్త పక్కకు తీసిపెట్టాలి. దీని మీద ఉడికించిన బాస్మతి అన్నంవేయాలి. దీని పైన మిగిలన కోఫ్తా కర్రీవేసి ఆపై మరో పొరగా బాస్మతి అన్నం వేసి పైన పుదీనా, కొత్తిమీర, వేయించిన ఉల్లిముక్కలు, బిర్యానీ మసాలా, కుంకుమ పువ్వు నీళ్లు, ఓ అర గ్లాస్ మంచి నీళ్లు వేసి మూత పెట్టాలి. తక్కువ మంట మీద పావుగంట ఉడికిస్తే వెజ్ కోఫ్తా బిర్యానీ రెడీ. ❑

# దీంతో ఒత్తిడి దూరం..



**బరువు తగ్గాలనుకునే** వారికి చూయింగ్ గమ్ ఎంతగానో ఉపయోగపడుతుందట. ఆకలిగా ఉన్న వారు చూయింగ్‌గమ్‌ను తింటే ఆకలి చచ్చిపోతుందట. ఈ విషయం ఇటీవల నిర్వహిం చిన ఓ అధ్యయనంలో తేలింది. చూయింగ్ గమ్‌ను తినడం వల్ల ఒత్తిడి తగ్గుతుందన్న విషయం గతంలో నిర్వహిం చిన పలు పరిశోధనల్లో స్పష్టమైంది. టెన్షన్, ఆందోళన, ఒత్తిడిగా ఉన్న సయంలో చూయింగ్‌గమ్‌ను తింటే వెంటనే ఆ పరిస్థితి నుంచి బయట పడవచ్చని పరిశోధకులు అంటున్నారు. చూయింగ్ గమ్‌లను తినడం వల్ల మెదడు పనితీరు పెరుగుతుందనీ, ఏకాగ్రతగా పనిచేస్తారని 2004లో చేసిన పరిశో ధనల్లో వెల్ల డైంది. అలాగే ఆకలిగా ఉన్న సమ యంలో చూయింగ్ గమ్‌ను తింటే ఆకలి చచ్చి పోతుందట. అందువల్ల ఆహారం తక్కువగా తీసుకుంటారు. ఫలితంగా శరీరానికి అందే క్యాలరీలు కూడా తగ్గుతాయి. దీంతో అధిక బరువు తగ్గుతారు కాకపోతే ఈ విషయం మీద ఇంకా పరిశోధనల్లో వెల్లడైంది. అలా గు ఆకలిగా ఉన్న సమయంలో చూయింగ్ గమ్ము తింటే ఆకలి చచ్చిపోతుందట. అందు వల్ల ఆహారం తక్కువగా తీసుకుంటారు. ఫలితంగా శరీరానికి అందే క్యాలరీలు కూడా తగ్గుతాయి. దీంతో అధిక బరువు తగ్గుతారు.కాకపోతే ఈ విషయం మీద ఇంకా పరిశో ధనలు నిర్వహించాల్సి ఉందని పరిశోధకులు చెబుతున్నారు. ❑

# ఉగ్రరూపం చూడబోతున్నారు: 'అల్లరి' నరేష్

నాంది మూవీతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన హీరో అల్లరి నరేష్.. డైరెక్టర్ విజయ్ కనకమేడల మరో యూనిక్ ఇంటెన్స్ చిత్రం ఉగ్రంతో రాబోతున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించారు.. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటించింది.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ఉగ్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఈచిత్రం తనకు 60వ సినిమా అన్నారు. ఈజర్నీలో చాలా మంది దర్శకులు, రచయితలు, నిర్మాతలు ఉన్నారని తెలిపారు . అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. నాందికి పనిచేసిన టీం దాదాపుగా ఈచిత్రానికి పనిచేసిందన్నారు. విజయ్ నేను ఈ సినిమా అనుకున్నపుడే నాందికి మించి ఉండాలని భావించామని, ఆ అంచనాలను అందుకోవటానికి నాతోపాటు విజయ్, సిద్, అబ్బూరి రవి, శ్రీచరణ్ అందరూ కష్టపడి పనిచేశామన్నారు. మిర్నా




చక్కగా నటించిందన్నారు. మా నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా చేశారని అన్నారు. ఈచిత్రం కోసం దాదాపు 73 రోజులు రోజుకి దాదాపు 16 గంటలు పనిచేశామని అన్నారు. ఇప్పటి వరకు కితకితలు పెట్టాను. కొన్నిసార్లు ఎమోషన్ చేశానని, కానీ ఇపుడు ఉగ్ర రూపం చూడబోతున్నారని అన్నారు. ఈసినిమాను అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో గెస్ట్‌గా వచ్చిన నిఖిల్ మాట్లాడుతూ, ఈచిత్రం బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు.. అడివి శేష్ మాట్లాడుతూ, ఈచిత్రం యూనిట్ ఉగ్రంతో మరో హిట్ కొట్టబోతోందని అన్నారు. కార్యక్రమంలో సందీప్ కిషన్, విశ్వక్‌సేన్, హరీష్ శంకర్, అనిల్ రావిపూడి, చిత్ర దర్శకుడు విజయ్ కనకమేడల, నిర్మాత హరీష్ పెద్ది, నిర్మాత సాహు గారపాటి, మిర్నా మీనన్, వశిష్ట, రాజేష్ దండా, శివ నిర్వాణ, విఐ

# 'దాసరి ఫిల్మ్ అవార్డులు'

దివంగత దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి పురస్కరించుకుని ప్రసాద్‌ల్యాబ్స్‌లో దాసరి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ సభను పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.. తమ్మారెడ్డి భరద్వాజ, ముత్యాల సుబ్బయ్య, వివి వినాయక్, సి.కల్యాణ్, ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్ వల్లభనేని, ఆలీ, టిఎస్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, ధవళ సత్యం, రేలంగి నరసింహారావు, రాజా వన్నెంరెడ్డి, డాక్టర్ రఘునాథ్ బాబు (దాసరిగారి అల్లుడు), రైటర్ రాజేంద్రకుమార్, తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ, శతాధిక చిత్ర కథానాయకుడు శ్రీకాంత్, డాక్టర్ బ్రహ్మానందం, బలగం నిర్మాత హర్షిత్‌రెడ్డి, వంశీ



రామరాజు, కళా జనార్ధన్, వైజాగ్ డిస్ట్రిబ్యూటర్ గౌరీశంకర్, దివాకర్, పబ్లిసిటీ డిజైనర్ రాంబాబు, విఎఫ్ఎక్స్ చందు, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు ప్రభు, దీరజ అప్పాజీ, కవిరత్న చింతల శ్రీనివాస్ తదితరులు దాసరి ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, వాసవీ ఫిల్మ్ అవార్డ్సు వ్యవస్థాపకులు కొత్త వెంకటేశ్వరరావు, ముడిపడిగి రాజు ముఖ్యసలహాదారులు బండారు సుబ్బారావు, షబ్బతి వెంకట రవికుమార్ సారథ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ వేడుకలో ఆంధ్ర, తెలంగాణలో పలు భాషల్లో విశేష కృషిచేస్తున్న ప్రతిభావంతులకు కూడ ఈ పురస్కారాలు అందజేశారు.

# 'ది స్టోరీ ఆఫ్ బ్యూటిఫుల్ గర్ల్'

వైవిధ్యమైన కథలకు తెరతీసిన తెలుగు ఇండస్ట్రీ మరో వినూత్నమైన కథతో ' ది స్టోరీ ఆఫ్ ఏ బ్యూటిఫుల్ గర్ల్' సినిమాతో ప్రేక్షకులను అలరించటానికి వస్తుంది.. తెలుగు బ్యూటిఫుల్ హీరోయిన్ చార్మికౌర్‌తో జెన్ నెక్స్ట్ మూవీస్ బ్యానర్ తెరకెక్కించిన మంత్ర సినిమా పెద్ద సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది.. ఆసినిమాతో చార్మి కెరీర్ ఓ మలుపు తిరిగిన విషయం విదితమే.. తర్వాత ఇదే బ్యానర్‌లో మళయాళ గ్లామరస్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌తో బట్టర్ ఫ్లై చిత్రాన్ని తెరకెక్కించింది.. ఈసినిమా అనుపమ కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌గా నిలిచింది.. దీంతో జెన్ నెక్స్ట్ మూవీస్ బ్యానర్‌తో అనుపమకు ప్రత్యేక అనుబంధం ఏర్పడింది.. అలాంటి హిట్ చిత్రాలను తెరకెక్కించిన



ఈసంస్థ ఇపుడు ఈచిత్రానిన మే12న ప్రపంచ వ్యాప్తంగా రిలయెన్స్ సంస్థ ద్వారా విడుదలకు సిద్ధంమైంది.. ఇప్పటికే విడుదలచేసిన ఈ మూవీ టీజర్ ఆకట్టుకుంటోంది.. లవ్, యాక్షన్‌తోపాటు క్రైమ్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ టీజర్ చాలా ఆసక్తికరంగా సాగాఇంది.. ఓ మర్డర్ కేసును సాల్వ్‌చేసే ప్రాసెస్‌లో అన్ని కోణాల్లో జర్నలిస్టులు, పోలీసులు ఇన్వెస్ట్‌గేషన్ చేసే నేపథ్యంల ఈ కథ సాగుతుందని తెలిసింది. రవిప్రకాష్ బోడపాటి రచన, దర్శకత్వంలో ప్రసాద్ తిరువల్లూరి, పుష్యమి ధవళేశ్వరరావు సంయుక్తంగా కలిసి నిర్మిస్తుననఆనరు.. నిహాల్ కోఆటి హీరోగా, దృషికా చందర్ హీరోయిన్‌లతో పాటు సీనియర్ నటుడు మధునందన్, భార్గవ పోలుదాసు, భావన దుర్గం, సమర్థ యుగ్ అలాగే ప్రముఖ జర్నలిస్టు దేవి నాగావల్లీ, మెహర్ శ్రీరామ్ తదితరులు నటిస్తున్నారు. వైవిధ్యమైన కథతో నేటితరం యువతకు నచ్చేలా ఈచిత్రాన్ని తెరకెక్కించామని యువతకు కావాల్సిన అన్ని అంశాలతోపాటు ఓ మంచి సందేశం ఈసినిమాలో ఉంటుందని తెలిపారు.



న్యూ ఫోటో లుక్: రష్మిక మందన్న

# ఓటిటిలో నేరుగా స్ట్రీమింగ్ : 'ఎయిర్'



బెన్ ఎప్లెక్ నటించిన ఎయిర్ చిత్రం డిజిటల్ ప్రీమి యర్ అందించబోతున్నట్టు ప్రేమ్ వీడియో ప్రకటిం చింది. అమెజాన్ స్టూడియోస్, స్కైడ్యాన్స్ స్పోర్ట్స్, ఆర్టిస్ట్స్ ఈక్విటీ , మాండలే పిక్చర్స్ రూపొందించి విమర్శకుల ప్రశంసలు పొందిన 'ఎయిర్'. మే 12 నుంచి ఇది ప్రపంచ వ్యాప్తంగా 240కి పూఇగా దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో స్ట్రీమ్ కానుంది.. ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన ఎయిర్ ప్రస్తుతం టమోటో మీటర్ నుంచి 92శాతం సర్టిఫైడ్ ఫ్రెష్ రేటింగ్ అందుకుంది.. అలాగే రొటీన్ టామాటోస్ నుంచి 98శాతం వెరిఫైడ్ ఆడియెన్స్ స్కోర్, సినిమా స్కోర్ నుంచి ఎ పొందిందని తెలిపారు. దర్శకుడు బెన్ ఎప్లెక్ దర్శకత్వం వహించిన ఎయిర్ చిత్ర కథ ఎయిర్ జోర్డన్ బ్రాండ్తఓ ప్రపంచ క్రీడలను సమకాలీన సంస్కృతిలోవిప్లవాత్మక మార్పులు తెచ్చిన నైకీకి చెందిన అప్పటి బాస్కెట్ బాల్ డివిజన్‌కు చెందిన మైకేల్ జోర్డన్‌కు చెందిన నమ్మశక్యం కాని ఆటను మలుపు తిప్పిన భాగస్వామ్యాన్ని వెల్లడిస్తుంది.. తనకుమారుడిలో ఉన్న అద్భుత నైపుణ్యం గురించి ఏమాత్రం రాజీపడని తల్లి. చరిత్రలో నిలిచిపోయిన దిగ్గజ బాస్కెట్ బాల్ ఆటగాడి కథ ఇది..

# 'గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూమ్ -3

'గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూమ్ -3 ఈవారం విడుదల కానుంది.. అందుకే అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు స్థాయికి చేరుకుంది.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిఒక్కరూ ముఖ్యంగా భారతీయ అభిమానులు తమ అభిమాన గ్రూట్ కోసం ఎదురు చూస్తున్నారు. అందులో మన సూపర్ స్టార్ సల్మాన్‌ఖాన్ కూడ ఒకరు.. గ్రూట్ ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది అభిమానుల హృద యాల్లో తన ముద్ర వేసుకున్నాడు. సల్మాన్ ఖాన్ తక్కువ మాటలు మాట్లాడే వ్యక్తి.. ఈసందర్భంగా విడుదల చేసిన వీడియోలో సల్మాన్ తన రోజువారీ సినిమా ప్రమోషన్లలో లాగే హాస్యభరితమైన టేక్‌తో గ్రూట్ స్టైల్‌లో ఉన్నారు. మే 5న ఈచిత్రం విడుదల కానుంది..



మార్వెల్ స్టూడియోస్ వారి గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూం-3 ఈ శుక్రవారం హిందీ, తమిళ, తెలుగు, ఇంగ్లీషు భాషల్లో విడుదల కానుంది.

# 'అయ్యో పాపం' నుంచి పాట విడుదల




సమాజంలో, కుటుంబాల్లో జరుగుతున్న అనుమానాస్పద సమస్యలను, మంచి చెడులను ఎత్తిచూపుతూ, అట్టి సమస్యలను ఎలా అరికట్టాల అనే దానిపై చిత్రీకరించిన మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రం 'అయ్యో పాపం'.. బాలా క్రియేషన్స్ పతాకంపై రజనీకుమార్, జీవన్ కుమార్ సఫాన్స్ హీరో, హీరోయిన్లుగా నటించారు.. దర్శకుడిగా కొర్ర శంకర్ నాయక్ ముప్పలను పరిచయం చేస్తున్నారు. ప్రసాద్ రాజు నిర్మిస్తున్నారు.. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. ఈసందర్భంగా హైదరా బాద్‌లో ఫిలింఛాంబర్‌లో చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. టిఎఫ్‌సిసి ప్రెసిడెంట్ ప్రతాని రామకృష్ణగౌడ్ లయన్ సాయివెంకట్, ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్, సాంగ్‌ను విడుదల చేశారు. ప్రతాని మాట్లాడుతూ, నేటి సమాజంలో జరుగుతున్న పరిణామాలపై మంచి కాన్సెప్ట్ ఉన్న కథను ఎంచుకుని తీసిన ఈచిత్రంలోని సాంగ్ చాలా బాగుందన్నారు. ఈ పాటలాగే సినిమాకూడ బిగ్ హిట్ అవ్వాలని కోరుకుంటన్నానని అన్నారు. లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో మంచి కథతో సినిమా తీస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని చాలా సినిమాలు రుజువు చేశాయన్నారు. ఈచిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు కొర్ర శంకర్ నాయక్, హీరో రజినీ కుమార్, సంగీత దర్శకుడు భాను, గిరిబాబు తనయుడు బోసుబాబు, జబర్దస్త్ షేకింగ్ శేషు తదితరులు మాట్లాడారు.

# శ్రీనివాస్ బెల్లంకొండ 'చత్రపతి' యాక్షన్ ధమాకా 'ధార్' ట్రైలర్

డైనమిక్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్‌లో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ ఫిల్మ్ 'చత్రపతి'తో బాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. రాజమౌళి బ్లాక్ బస్టర్‌న చత్రపతికి రీమేక్‌గా అదే టైటిల్‌తో ఈచిత్రాన్ని గ్రాండ్‌గా తెరకెక్కించారు. స్టార్ డైరెక్టర్ వివి వినాయక్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం ఈనెల 12న విడుదల కానుంది.. ఈ సినిమా పవర్‌ప్యాక్డ్ టీజర్ భారీ బజ్‌ను క్రియేట్ చేసింది. మేకర్స్ తాజాగా మంగళవారం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరో పొరుగుదేశంలో అల్లర్ల తర్వాత పాకిస్థాన్ నుంచి



భారతదేశ్యానికి వలన వచ్చిన తన తల్లి, తమ్ముడి కోసం వెతుకుతుంటాడు.. అతను తన ప్రజల హక్కుల కోసం పోరాటానికి పవర్‌ఫుల్ వ్యక్తులకు వ్యతిరేకరంగా వెళ్తాడు. తల్లి తుపాకీతో కథానాయకుడిని కాల్చి చంపటంతో ట్రైలర్ పూర్తయింది. కాగా సినిమా బ్యాక్‌డ్రాప్‌ను మార్చి దర్శకుడు వివి వినాయక్ చత్రపతిని యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించారు. యాక్షన్ ధమాకా దార్ ట్రైలర్ మాస్‌కు పండుగలా ఉంది. టైటిల్ రోల్‌లో శ్రీనివాస్ బెల్లంకొండ రగ్డ్ అండ్ మాస్‌గా కన్పించారు.. తన పాత్రని చాలా యీజ్‌తో చేశారు. ఎమోషన్ సీన్స్‌లోఅద్భుతంగా నటించారు. నుష్రత్ భరుచ్చా హీరయిన్ పాత్రలో గ్లామరస్‌గా కన్పించింది. పెన్ స్టూడియోస్ పతాకంపై డాక్టర్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. పెనన మరుధర్ సినీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు ధవల్ జయంతిలాల్ గడా , అక్షయ్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# ఆర్య-గౌతమ్ కార్తీక్ 'మిస్టర్ ఎక్స్'

ప్రిన్స్ పిక్చర్స్ ఆర్య, గౌతమ్ కార్తీక్ ప్రధాన పాత్రల్లో మిస్టర్ ఎక్స్ అనే కొత్త ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించారు. అనౌన్స్‌మెంట్‌తో విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్, మోషన్ పోస్టర్లకు మంచిస్పందన వస్తోంది. ఆర్య హీరోగా నటిస్తున్న ఈచిత్రంలో గౌతమ్ కార్తీక్ విలన్‌గా నటిస్తున్నారు. ఈచిత్రానికి ఎఫ్ఐఆర్ సినిమా ఫేం మను ఆనంద్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇది యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది.. ఈ చిత్రంలో ఉగాండా, సెర్బియాలో చిత్రీకరించబడే హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలుంటాయి.. ప్రిన్స్ పిక్చర్స్ ఎస్ లక్ష్మణ్‌కుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల



వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ కన్నడ, మలయాళ, హిందాఈ భాషల్లో విడుదల చేయనున్నారు.

# 'యాద్గిరి అండ్ సన్స్' ట్రైలర్

శ్రీ వెంకటేశ్వరక్రియేటివ్ వర్క్స్ పతాకంపై అనిరుధ్, యశస్విని జంటగా భిక్షపతి రాజు పందిరి దర్శకత్వంలో చంద్రకళ పందిరి నిర్మించిన రియల్ ఇన్సిడెంట్ బేస్డ్‌స్టోరీ యాద్గిరి అండ్ సన్స్.. అన్ని హంగులు పూర్తిచేసుకుని మే 5న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. తాజాగా ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లోఘనంగా నిర్వహించారు.. బీమ్లానాయక్ దర్శకుడు సగర్ కె.చంద్ర ఈచిత్రం




ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. ట్రైలర్ చూశానని, చాలా ఇన్నోవేటివ్‌గా ఉందన్నారు. ఏంటి ఇందులో కథ అని దర్శకుడిని అడిగి తెలుసుకున్నానని తెలిపారు. రియల్ ఇన్సిడెంట్స్‌తో ఇలాంటి సినిమాను రూపొందంచటం గ్రేట్ అన్నారు. చాలా మంచి అటెంప్ట్ చేశారన్నారు. మంచి కంటెంట్‌ను సపోర్ట్‌చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనిరుద్ ,రోహిత్ చాలా బాగా చేశారన్నారు.. ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో అనిరుధ్, విలన్‌గా చేసిన రోహిత్, సంగీత దర్శకుడు విజయ్ కురాకుల, దర్శకుడు భిక్షపతిరాజు మాట్లాడారు.

# 'అంతం కాదిది ఆరంభం'



క్రసెంట్ సినిమాస్, కృష్ణ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నూతన దర్శకుడు ఇషాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం అంతం కాదిది ఆరంభం... పవర్‌ఫుల్ టైటిల్‌తో ఈచిత్రాన్ని ప్రభు పాల్‌రాజ్, సిరాజ్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం టైటిల్ లుక్ పోస్టర్‌ను టాలెంటెడ్ యాక్టర్ జెడి చక్రవర్తి విడుదలచేసి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త టీం అంతా కలిసి చేసిన ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈసందర్భంగా నిర్మాతలు మాటాడుతూ, త్వరలో ఈచిత్రానికి సంబంధించి ఇతర వివరాలను తెలియజేస్తామన్నారు. ఇషాన్, ప్రణాళి, రాకెట్ రాఘవ, ప్రవీణ్, కరాటే కల్యాణి, గీతాసింగ్,నాగమహేష్ తదితరులు నటిస్తున్నారు.



# అనవసర చట్టాలన్నింటినీ రద్దు చేస్తాం

## బజరంగ్‌దళ్, పిఎఫ్ఐలను నిషేధిస్తాం

### కేబినెట్ మొదటిసమావేశంలోనే హామీలన్నింటి అమలుకు సంతకం

### కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదలచేసిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే

**బెంగళూరు, మే 2:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని అసహజ చట్టాలను, ప్రజావ్యతిరేక చట్టాలన్నింటినీ రద్దుచేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వెల్లడించింది. మంగళవారం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదలచేసారు. వ్యక్తులు,సంస్థలపై విద్వేషప్రసంగాలుచేసేవారిపైనా చర్యలు తీసుకుంటుందని, కులం, మతం ఆధారంగా కాదని మేనిఫెస్టోలో రూపొందించారు. భజరంగ్‌దళ్, పాపులర్‌ఫ్రంట్ ఆఫ్ ఇండియా వంటి మతపరమైన సంస్థలను నిషేధిస్తామని ప్రకటించింది. చట్టం, రాజ్యాంగాన్ని ఎవ్వరూ అతిక్రమించేందుకు వీలులేదని, భజరంగ్‌దళ్, పిఎఫ్ఐ లేదా ఇతర విద్వేషప్రచార సంస్థలపై ఆంక్షలు విధించాల్సిన అవసరం ఉందన్నారు. మెజార్టీ, లేదా మైనార్టీ మతాల్లో ఏసంస్థలయినా విద్వేషప్రచారంచేస్తే నిషేధానికి గురవుతాయని హెచ్చరించారు. ఎన్నికల్లో గెలిస్తే గృహజ్యోతి, గృహలక్ష్మి, అన్నభాగ్య, యువనిధి,యువశక్తి, మహిళాశక్తి పథకాలుకొనసాగిస్తామని ప్రకటించింది. మేనిఫెస్టోను సర్వజనగడ శాంతీయ తోట అంటే అన్ని మతాలకు శాంతియుత ఉద్యానవనంగా వెల్లడించింది. శక్తి పథకం కింద మహిళలందరికీ రాష్ట్రంలో కెఎస్ఆర్టీసి, బిఎంటిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని గృహలక్ష్మి స్కీం కింద ప్రతి మహిళకు కుటుంబలో ఒకరికి నెలకు రెండువేల ఆర్థికసాయం అందుతుందన్నారు. ప్రభుత్వం పాలనకు వచ్చిన మొదటి కేబినెట్‌సమావేశంలో, ప్రభుత్వం ఏర్పాటయిన మొదటిరోజునే అమలుకు తీసుకువస్తామని ఖర్గే చెప్పారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య, కెపిసిసి అధ్యక్షుడు డికెశివకకుమార్, ప్రతినిధి పవన్‌ఖేరాలు ఈ



కార్యక్రమంలో పాల్గొన్నారు. 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, నిరుద్యోగభృతి మూడువేల రూపాయలు పట్టభద్రులు, 1500 డిప్లొమా హోల్డర్లకుఇస్తామన్నారు.
పదికిలోల ఉచిత బియ్యం, మహిళలకు రెండువేల సాయం, మహిళలకు ఉచిత బస్‌ప్రయాణం వంటివి కీలకంగా హామీలిచ్చింది.

# భారీ హిమపాతంతో కేదార్‌నాథ్ యాత్రకు బ్రేక్



**డెహ్రాడూన్, మే 2:** చార్‌ధామ్ యాత్రకు ప్రతికూల వాతావరణం ఆటంకం కలిగిస్తోంది. రాబోయే రెండు మూడు రోజుల్లో ఉత్తరాఖండ్‌లోని భారీ హిమపాతం, వర్షాలు కురవనున్నట్లు భారత వాతావరణశాఖ హెచ్చరించింది. ముఖ్యంగా కేదార్‌ఘాట్‌లో ఈ వారంలో వాతావరణం ప్రతికూలంగా ఉంటుందని హెచ్చరికలు చేసింది. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం అప్రమత్తమయింది. హిమాలయాల్లో భారీ వర్షంతో పాటు మంచు కురిసే అవకాశం ఉన్నందున రానున్న రెండు మూడు రోజుల్లో కేదార్‌నాథ్ ధామ్ సందర్శనకు వచ్చే యాత్రికులు జాగ్రత్తలు తీసుకోవాలిన రుద్రప్రయాగ్ జిల్లా మెజిస్ట్రేట్ మయూర్ దీక్షిత్ కోరారు. ప్రస్తుతం కేదార్‌నాథ్ ధామ్‌లో విపరీతంగా మంచు కురుస్తోందని, దీంతో సోన్‌ప్రయాగ్ నుంచి కేదార్‌నాథ్ వెళ్లేందుకు ప్రయాణికులకు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రయాణికులందరు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం జారీ చేసిన సూచనలు పాటించాలి అని సూచించారు. అటు, కేదార్‌నాథ్‌సందర్శనకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్లను నిలిపివేసింది. భారీ హిమపాతం, వర్షం కారణంగా బద్రీనాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల చుట్టూ సూచికలు ఏర్పాటు చేయాలని, రోడ్డుపై అడ్డంకులు వీలైనంత త్వరగా క్లియర్ అయ్యేలా తగిన సంఖ్యలో యంత్రాలను, కూలీలను ఏర్పాటు చేయాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఉత్తరాఖండ్ ప్రభుత్వం కోరింది. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లో సైతం రాబోయే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి హెచ్చరించింది. భారీ వర్షాలు, హిమపాతం సంభవిస్తాయని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గత 24 గంటల్లో హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. కాంగ్రా జిల్లాలో అత్యధికంగా 58 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3318, మృతులు 10

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,52,996

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3318 కేసులు నమోదయ్యాయి. మృతి 10 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,52,996కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,77,257మంది కోలుకోగా 44,175 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,564చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,66,068కి చేరగా,80,13,621మంది వరకు కోలుకున్నారు.1,48,515మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,96,152కి చేరింది. అందులో 68,14,192మంది కోలుకున్నారు. 71,838మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,86,446కి చేరింది.అందులో 40,45,003మంది కోలుకున్నారు.40,349మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,08,892కి చేరింది.అందులో 35,68,324మంది కోలుకున్నారు. 38,070మంది మరణించారు.



## మహాత్మాగాంధీ మనుమడు అరుణ్‌గాంధీ కన్నుమూత

**కొల్హాపూర్, మే 2:** మహాత్మాగాంధీ మనుమడు అరుణ్‌గాంధీ 89వ ఏట పరమపదించారు. నవలారచయితగాను, సామాజిక రాజకీయ కార్యకర్తగాను పనిచేసిన అరుణ్‌గాంధీ అంత్యక్రియలను కూడా మంగళవారమే జరపించాలనినిర్ణయించారు. అరుణ్‌గాంధీ కుమారుడు తుషార్‌గాంధీ అరుణ్‌గాంధీ మరణవార్తను ధృవీకరించారు. 1934 ఏప్రిల్ 14వ తేదీ దక్షిణాఫ్రికాలోని దర్బన్‌లో మోనిలాల్‌గాంధీ, సుశీలా మష్రువాలాలకు జన్మించారు. స్వాతంత్ర్య సంగ్రామం పరంగా ఆయన తాత అడుగుజాడల్లోనే అరుణ్‌గాంధీ నడిచారు. కస్తూర్‌బా ది ఫర్గాటెన్ వుమన్, గ్రాండ్‌ఫాదర్ గాంధీ వంటి పుస్తకాలను కూడా ఆయన రచించారు. అరుణ్‌గాంధీకి కుమారుడు తుషార్‌గాంధీ, కుమార్తె అర్చనలతోపాటు నలుగురు మనుమలు కూడా ఉన్నారు. అలాగే మరో ఐదుగురు మునిమనుమలు కూడా గాంధీ కుటుంబలో ఉన్నారు. కొల్హాపూర్‌లోనే ఆయన అంత్యక్రియలను ఈరోజే నిర్వహిస్తున్నట్లు తుషార్‌గాంధీ తెలిపారు.

## విడాకులను వేడుకగా చేసుకున్న మహిళ!

**న్యూఢిల్లీ, మే 2:** ఓ విషాదకర వివాహ బంధాన్ని విడిచి పెట్టేందుకు విచారించక్కర్లేదు. ఎందుకంటే సంతోషంగా ఉండడానికి మీరు అర్హులు. మీ జీవితంపై నియంత్రణను మీ చేతుల్లోకి తీసుకోండి. మీకు మీ పిల్లల మెరుగైన భవిష్యత్తుకు కావాల్సిన మార్పులు తీసుకురండి. విడాకులు వైఫల్యం కానే కాదు! మీ జీవితాన్ని మలుపు తిప్పేది. మీ జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చేది. వైవాహిక బంధాన్ని వదిలి పెట్టి ఒంటరిగా ప్రయాణించేందుకు ఎంతో సాహసం కావాలి. కావున ధైర్యవంతులైన మహిళలు అందరికీ నేను దీన్ని అంకితం చేస్తున్నాను అంటూ పెళ్లయి ఒంటరి జీవితాన్ని ఎంపిక చేసుకున్న షాలిని అనే మహిళ ఇతర మహిళలకు ఇచ్చిన సందేశం ఇది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఈ మేరకు ఓ పోస్ట్ పెట్టింది. విడాకులను ఓ వేడుకలా జరుపుకుని అందుకు సంబంధించి ఫొటో షూట్ చేయించుకుంది. ఆ ఫొటోలతో ఇన్‌స్టా ఖాతాను నింపేసింది. తనకు 99 సమస్యలు ఉన్నాయంటూ, వాటిల్లో భర్త కూడా ఒక సమస్య కాకూడదని ఆమె కొటేషన్ పెట్టింది. ఎర్రటి డ్రెస్ ధరించి డైవర్స్‌డ్ అనే లెటర్స్‌ను పట్టుకుని దిగిన ఫొటోను షేర్ చేసింది. తన పెళ్లి సమయంలో భర్తతో దిగిన ఫొటోను మధ్యకు చింపేస్తూ మరో ఫొటోని షేర్ చేసింది. భర్త ఫొటోని కాలి కింద తొక్కి తనలో తానే ఆనందాన్ని అనుభవించింది. మొత్తానికి వైవాహిక బంధాన్ని తెంపుకోవాల్సి వస్తే విచారించడం వల్ల లాభం లేదని దాన్ని సంతోషంగా స్వీకరించడంటూ ఆమె సందేశాన్ని పంచింది.



## తండ్రి పేరు పాస్‌పోర్టులో అవసరం లేదు

## ఒంటరి మహిళ కేసులో ఢిల్లీ హైకోర్టు తీర్పు

**న్యూఢిల్లీ, మే 2:** బిడ్డ జన్మించకముందే వదిలి వెళ్లిపోయిన తండ్రి పేరును పాస్‌పోర్టులో చేర్చాల్సిన అవసరం లేదని ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఒక ఒంటరి మహిళ చేసుకున్న అభ్యర్థనను పరిశీలించిన కోర్టు ఈమేరకు పాస్‌పోర్టు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అమె మైనర్ కుమారుడి పాస్‌పోర్టులో నుంచి తండ్రి పేరును తొలగించాలని స్పష్టం చేసింది. బిడ్డ కడుపులో ఉండగానే తనను భర్త విడిచి వెళ్లిన కేసులో ఓ మహిళ ఢిల్లీ హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. తన మైనర్ కుమారుడి పాస్‌పోర్టులో తండ్రిపేరు అవసరం లేదని, ఆమేరకు పాస్‌పోర్టు అధికారులను ఆదేశించాలని ఆమె కోర్టును అభ్యర్థించారు. తన కొడుకు పెంపకం బాధ్యతలు పూర్తిగా తానే చూసుకున్నానని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, అప్పటికే తన కుమారుడికిరీ చేసిన పాస్‌పోర్టులో తన భర్త పేరు ఉండటంతో..దానిని తొలగించి కొత్తది జారీ చేసేలా ఆదేశాలివ్వాలని ఆమె కోరారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన జస్టిస్ ప్రతిభా ఎం సింగ్ ఈమేరకు తీర్పు ఇచ్చారు. 'తండ్రి బిడ్డను పూర్తిగా వదిలివెళ్లిన కేసు ఇది.మైనర్ కుమారుడి పాస్‌పోర్టు నుంచి తండ్రి పేరు తొలగించి కొత్తది జారీ చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాం. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో తండ్రి పేరును తొలగించడంతోపాటు ఇంటిపేరునూ మార్చుకోవచ్చు అని కోర్టు ఆదేశించింది.

## దివాలా ప్రక్రియకు 'గోఫస్ట్' ఎయిర్‌లైన్స్

**న్యూఢిల్లీ, మే 2:** దేశీయ విమానసేవలు అందించే గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ దివాలాప్రక్రియకు చేరుకుంది. విమానసేవలన్నింటినీ బంద్‌చేయడంతో సుమారు 60వేలమంది ప్రయాణీకులపై ప్రభావంపడుతోంది. నిధుల కొరత ఎదుర్కొంటున్నట్లు వెల్లడించిన గోఫస్ట్ ఈనెల 3,4 తేదీల్లో అన్ని విమానసర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఈ రెండురోజుల్లోనే సుమారు 60వేలమంది ప్రయాణీకులకు ఎఫెక్ట్‌పడిందని మార్కెట్ వర్గాలుచెపుతున్నాయి. వాడియా గ్రూప్‌కు చెందిన ప్రముఖ ఎయిర్‌లైన్స్ గోఫస్ట్ నిధుల కొరతతో ఉంది. ఈ సమస్య తీవ్రతరం కావడంతో మే 3,4 తేదీల్లో సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించి జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ వద్ద స్వచ్ఛంద దివాలాపరిష్కారంకోసం దరఖాస్తుచేసినట్లు ఎయిర్‌లైన్స్ సిఇఒ కౌశిక్‌ఖోనా వెల్లడించారు. ప్రాట్ అండ్ విట్నీసంస్థనుంచి ఇంజన్ల సరఫరాలో జాప్యం కారణంగా సమస్యలు వచ్చాయని, నిధులకొరతకు అదే కారణమని సిఇఒ వెల్లడించారు. గోఫస్ట్‌వద్ద ఉన్న ఎ320 నియో విమానాలన్నీ ప్రాట్ అండ్ విట్నీ ఇంజన్లతోనే ఉన్నాయి. ఇండిగోవద్ద మాత్రం ఇతర కంపెనీల ఇంజన్లు ఉన్నాయి. అందువల్లనే సమస్యలు లేవని తెలుస్తోంది. నిధులకొరతకారణంగా 28 విమానాలు నిలిచిపోయాయయని కౌశిక్ తెలిపారు. సంస్థ ప్రయోజనాలమేరకే దివాలా ప్రక్రియకువెళ్లాల్సివచ్చిందని సిఇఒ తెలిపారు. గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ ఈ ఏడాది మార్చినెలలో 8.95 లక్షలమందిప్రయాణీకులను వివిధ రూట్లలో తీసుకువెళ్లింది. ఏప్రిల్ డేటా ఇంకా రాలేదు. ఇపుడు రెండురోజులపాటు విమానాలు నిలిపివేస్తే సుమారు 60వేలమంది ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురవుతాయి.వేసవిలో ప్రతిరోజు 220 విమానసర్వీసులు నడిపేందుకు గోఫస్ట్‌కు అనుమతులున్నాయి. రద్దయినసేవల్లో టికెట్లు బుక్‌చేసుకున్నవారికి సంస్థనుంచి సందేశాలు వస్తాయి. ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటుచేస్తుంది. డిజిసిఎ నిబంధనలప్రకారం ఫ్లైట్ రద్దుచేస్తే టికెట్ వాపసుచేయాలి.



## కర్ణాటక కాంగ్రెస్ సభలో శివరాజ్‌కుమార్!

**బెంగళూరు, మే 2:** కన్నడ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. సీనియర్ హీరో శివరాజ్‌కుమార్ కాంగ్రెస్ సభలో దర్శనమిచ్చారు. చిత్రదుర్గలో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో శివరాజ్‌కుమార్ పాల్గొన్నారు. తాను రాహుల్ గాంధీ అభిమానిగా ఈ రోజు ఇక్కడికి వచ్చానని చెప్పారు. రాహుల్ ఇటీవల భారత్ జోడో యాత్రతో దేశవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారని, ఈ యాత్ర తనను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. కాంగ్రెస్ సభలో శివరాజ్‌కుమార్ కనిపించడానికి ఒక కారణముంది. ఆయన భార్య గీత మూడు రోజుల కిందట కాంగ్రెస్ పార్టీలో చేరారు. గీతా రాజ్‌కుమార్ సోదరుడు మధు బంగారప్ప ప్రస్తుతం సోరబ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బిజెపి తరఫున వీరి సోదరుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే కుమార్ బంగారప్ప బరిలో నిలవడం గమనార్హం. వీరంతా మాజీ ముఖ్యమంత్రి సారెకొప్ప బంగారప్ప పిల్లలు కావడం విశేషం. ఇక కర్ణాటక ఎన్నికల ప్రచార పర్వం క్లైమాక్స్‌కు చేరింది. ప్రధాన పార్టీల తరఫున అగ్రనేతలు, స్టార్ క్యాంపెయినర్లు సుడిగాలి ప్రచారంతో రాష్ట్రాన్ని చుట్టేస్తున్నారు. బిజెపి తరఫున చాలా రోజులుగా ప్రముఖ హీరో కిచ్చా సుదీప్ ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున రాజ్‌కుమార్ రంగంలోకి దిగారు.



## తీహార్ జైలులోనే గ్యాంగ్‌స్టర్ టిల్లు హత్య

**న్యూఢిల్లీ, మే 2:** దేశరాజధానిని ఒకప్పుడు ఏలిన టాప్ గ్యాంగ్‌స్టర్ సునిల్ అలియాస్ టిల్లు తజ్‌పూరియాను తీహార్‌జైలులో ఆతని ప్రత్యర్థులు పొడిచి హత్యచేసారు. మంగళవారం ఉదయం టిల్లు హత్య జరిగినట్లు జైలు అధికారులు నిర్ధారించారు. ప్రత్యర్థి గ్యాంగ్ స్టర్ జితేందర్ మాన్ అలియాస్ గోగి హత్య కేసులో ప్రధాన నిందితుడు. రోహిణి కోర్టు కాంప్లెక్స్‌లో 2021 సెప్టెంబరులో గోగిని దారుణంగా కాల్పులుజరిపిన హత్యచేసిన కేసులో టిల్లు ప్రధాననిందితుడుగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. గడచిన 15 రోజుల్లో తీహార్‌జైలులో రెండో గ్యాంగ్‌వార్ సంఘటన జరిగింది. గతనెల 14వ తేదీ ప్రమాదకరమైన గ్యాంగ్‌స్టర్‌ప్రిన్స్ తెవాటియాను ఆతని సహచర ఖైదీలే తీహార్‌జైలులో హత్యచేసారు. తేవాటియా గతంలో 16 కేసుల్లో నిందితుడు. హత్య, హత్యాయత్నం వాయవ్య ఢిల్లీలో సంచలనం కలిగించిన మరొక కేసులో నిందితుడుగా ఉన్నాడు. జైలు అధికారుల వివరాలప్రకారం 33 ఏళ్ల తాజ్‌పురియా హైసెక్యూరిటీ జైలువార్డులోనే ఉంచినట్లు తెలిపారు. నలుగురుఖైదీలు ఆతనిపై దాడిచేసారని, అదే వార్డులో మొదటి అంతస్తులో వీరిని ఉంచినట్లు తెలిపారు. సునిల్ టిల్లును అధునాతన పదునైన ఆయుధంతో దాడిచేసారని తెలిపారు. ఇనుపగ్రిల్‌ను కోతకోసి మొదటి అంతస్తునుంచి కిందికి వచ్చి టిల్లును హత్యచేసినట్లు తెలిపారు. వారిని దీపక్ అలియాస్ టిటార్, యోగేష్ అలియాస్ తుండా, రాజేష్, రియాజ్‌ఖాన్‌లుగా గుర్తించారు. వీరంతా గోగి గ్యాంగ్ సభ్యులని తెలిపారు. మొదటి అంతస్తునుంచి వారికి ఇచ్చిన బెడ్‌షీట్లన్నింటినీ తాడుగాచేసుకుని కిందికి దూకి వచ్చారని అన్నారు. సంఘటన జరిగిన వెంటనే టిల్లును సమీపంలోని దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. డిడియు ఆసుపత్రిలో చికిత్సలో ఉండగానే మృతిచెందినట్లు తెలిపారు. మరో నిందితుడు రోహిత్‌కూడా చికిత్సపొందుతున్నాడని, ప్రమాదంలేదని తెలిపారు.



## డికె శివకుమార్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**బెంగళూరు, మే 2:** కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదం నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం కోంస ముళ్‌బాగల్ అనే ప్రాంతానికి వెళ్తుండగా ఆయన హెలికాప్టర్‌ను పక్షి ఢీకొట్టింది. దీంతో హెలికాప్టర్ అద్దం పగిలింది. దీంతో హెలికాప్టర్‌ను బెంగళూరు హెచ్ఎఎల్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేసినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఆయనతో పాటు ప్రయాణిస్తున్న ప్రయాణికుడితో పాటు పైలట్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై డికె శివకుమార్ ట్వీట్ చేశారు. ఎన్నికల ప్రచారం కోసం జక్కూరు నుంచి ముళ్‌బాగల్‌కు వెళ్తుండగా హెలికాప్టర్ టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే ప్రమాదం జరిగిందన్నారు. కన్నడ ప్రజల ఆశీర్వాదం వల్ల తాను ప్రమాదం నుంచి బయటపడ్డానని పేర్కొన్నారు. తనతో పాటు ప్రయాణిస్తున్న ప్రయాణికుడికి, పైలట్‌కు స్వల్ప గాయాలయ్యాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పైలట్ అప్రమత్తమై ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో సురక్షితంగా బయటపడ్డామని పేర్కొన్నారు. ప్రస్తుతం రోడ్డు మార్గంలో ఎన్నికల ప్రచారానికి వెళ్తున్నట్లు తెలిపారు.



## జెడ్డానుంచి అహ్మదాబాద్‌కు చేరిన సూడాన్ భారతీయులు

**అహ్మదాబాద్,మే 2:** సూడాన్‌లో కొనసాగుతున్న అంతర్గతపోరులో చిక్కుకున్న భారతీయులను దశలవారీగా స్వదేశానికి విదేశాంగ శాఖ తరలిస్తోంది. జెడ్డానుంచి బయలుదేరిన ప్రత్యేక విమానం 231 మంది భారతీయులతో అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరింది. వీరిలో 208 మంది గుజరాత్ వాసులే ఉన్నారు. కేంద్రం చేపట్టిన ఆపరేషన్‌కావేరి కింద వీరందరినీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుకు తీసుకువచ్చారు. గుజరాత్ హోంశాఖ సహాయ మంత్రి హర్ష్‌సంఘవి వీరందరికీ ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. ఆపరేషన్‌కావేరి కింద భారత్ ఇప్పటివరకూ వివిధ ఉద్రిక్తతలున్న జోన్లనుంచి భారతీయులను ఓడరేవులద్వారాను, విమానాల్లోను తరలిస్తోంది. ఖర్టూమ్ ఇతర ఘర్షణల ప్రాంతాల్లోని భారతీయులను పోర్ట్‌సూడాన్‌నుంచి జెడ్డాకు తరలించింది. ఆ తర్వాత వారిని భారతీయ నౌకలు, ఎయిర్‌ఫోర్స్ ప్రత్యేక విమానాల్లో తీసుకువస్తోంది. జెడ్డానుంచి వారందరినీ వాణిజ్యవిమానాలు లేదా ఎయిర్‌ఫోర్స్ విమానాల్లో తరలిస్తోంది. జెడ్డా, పోర్ట్‌సూడాన్‌లలో ప్రత్యేక కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటుచేసింది. ఢిల్లీలోని విదేశాంగశాఖ కార్యాలయాలతో ఖర్టూమ్ ఎంబసీ అదికారులు టచ్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు నివేదికలిస్తున్నారు. సూడాన్‌లో జరుగుతున్న ఆధిపత్యపోరులో ఇప్పటివరకూ 400 మందికిపైగా మరణించినట్లు తేలింది.



## ప్రపంచదేశాల్లో 68.72 కోట్లకుచేరిన వైరస్ కేసులు

## 68.66 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**జెనీవా, మే 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. కరోనా వేరియంట్లు, ఆపై ఉపవేరియంట్లతోపాటు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడాపెరుగుతుండటంతో తీరప్రాంత దేశాల వాసులు కలవరం వ్యక్తంచేస్తున్నారు. చప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.66 లక్షలమందిచనిపోయారు. మరో 39,389మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో కరోనా బాధితులు 24.88 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.52 లక్షలమందిచనిపోయారు. మరో 6417 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.41 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.62 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.29 లక్షలమందిచనిపోయారు. మరో 6536 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 21.66 కోట్లమందికి వైరస్‌సోకి 15.44 లక్షలమంది చనిపోయారు. మరో 15,657 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.85 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,142 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,57,189 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,719 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదయితే మరో 4,75,761మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 27,278 మందిచనిపోయారు. రికవరీలు 1.40 కోట్లకపైగా నమోదుకాగా మరో 1.35,186 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది.

## వలస కార్మికులవల్లనే గోవాలో పెరుగుతున్న నేరాలు!

### ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్

**పనాజి, మే 2:** గోవాలో 90శాతం నేరాలన్నీ వలసకార్మికులవల్లనే జరుగుతున్నాయని ముఖ్యమంత్రిప్రమోద్‌సావంత్ ప్రకటించారు. బీహార్, ఉత్తరప్రదేశ్ ఇతర ప్రాంతాలనుంచి వచ్చి, కార్మికుల వల్లనే నేరాలు పెరిగాయని, వీరిని నియమించుకునేముందు కాంట్రాక్టర్లు విధిగా లేబర్ కార్డు పొందాలని సూచించారు. పనాజిలో మేడే సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసిన సీఎం కేవలం వలసకార్మికులవల్లనే నేరాలు జోరుగా నమోదవుతున్నట్లు వెల్లడించారు. ఇకపై రాష్ట్రంలో పనిచేసే ప్రతి కార్మికుడు కార్మికశాఖ జారీచేసే లేబర్‌కార్డును విధిగా తీసుకోవాలనికోరారు. ప్రైవేటు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న పారిశ్రామిక కార్మికులందరికీ లేబర్‌కార్డులు ఇస్తున్నట్లుప్రకటించారు. అంతేకాకుండా ఈ కేటగిరీ కార్మికులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అమలవుతాయన్నారు. గోవాలో నేరాలుచేసిన వలసకార్మికులు వారి సొంతరాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని దీనివల్ల వారిని పట్టుకోవడం కూడా కష్టం అవుతున్నదన్నారు.




## క్వాడ్‌ను విస్తరించే యోచన లేదు : అమెరికా

## 24న కూటమి అధినేతల సమావేశం

**వాషింగ్టన్, మే 2:** క్వాడ్ కూటమిని విస్తరించే ఉద్దేశం లేదని అమెరికా అధ్యక్ష భవనం ప్రకటించింది. వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరీన్ జీన్‌పియర్ ఈ విషయాన్ని వెల్లడించారు. గత రెండేళ్ల నుంచి దేశాధినేతల స్థాయిలో క్వాడ్ సమావేశాలు నిర్వహించే సంప్రదాయం ప్రారంభమైంది. అందులో భాగంగా మే 24న క్వాడ్ దేశాధినేతల మూడో సదస్సు సిడ్నీలో జరగనున్నది. ఈ సదస్సులో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్, జపాన్ ప్రధాని ఫుమియోకిషిదా, భారత ప్రధాని నరేంద్రమోడీ పాల్గొంటారు. ఈ అంశంపై వైట్‌హౌస్ ప్రతినిధి కరీన్ మాట్లాడుతూ..ప్రస్తుతం క్వాడ్ కూటమిని విస్తరించే ఉద్దేశం లేదని, కేవలం కూటమి అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో పర్యావరణం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు లాంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కూటమిలో ఇతర దేశాలను చేర్చుకోకపోయినా. .ఇండోపసిఫిక్ భాగస్వాములతో కలిసి పని చేయడానికి లభించే అవకాశాలను స్వాగతిస్తా మన్నారు. ఇండోపసిఫిక్‌లో మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్‌పై అవగాహన కల్పించేందుకు ఇతర భాగస్వాములతో క్వాడ్ పని చేయాలను కుంటోందని ఆమె పేర్కొన్నారు.

## అభ్యంతరకర ట్వీట్‌పై భారత్‌కు ఉక్రెయిన్ క్షమాపణ

**కీవ్, మే 2:** కాళికాదేవిని కించపరుస్తూ చేసిన ట్వీట్‌పై ఉక్రెయిన్ క్షమాపణలు తెలిపింది. జరిగిన తప్పిదానికి చింతిస్తున్నామని ఉక్రెయిన్ విదేశాంగశాఖ ఉపమంత్రి ఎమిన్ జాపరోవా తెలిపారు. భారతీయ సంస్కృతిని ఉక్రెయిన్ ప్రజలు ఎల్లప్పుడూ గౌరవిస్తారని, భారత్ నుంచి ఉక్రెయిన్‌కు అందుతున్న మద్దతును అభినందిస్తున్నామని ట్వీట్ చేశారు. పరస్పర గౌరవం, స్నేహభావంతో భారత్‌తో సహకారాన్ని మరింత పెంచుకునేందుకు కట్టుబడి ఉన్నామని ఆమె పేర్కొన్నారు. పేలుడు పొగలో కాళీదేవత చిత్రాన్ని అభ్యంతరకరంగా ఎడిట్ చేసి ఉక్రెయిన్ రక్షణశాఖ ఓ ట్వీట్ చేసింది. దానిపై హిందూ సమాజం నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఇప్పటికే తమ ట్వీట్ల నుంచి ఆ చిత్రాన్ని తొలగించింది. గత నెలలో ఎమిన్ జాపరోవా భారత్‌లో పర్యటించారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తర్వాత ఆ దేశం నుంచి ప్రతినిధులు భారత్‌లో అధికారికంగా పర్యటించడం అదే తొలిసారి.



## వృద్ధులకు రాయితీ రద్దు వల్ల రైల్వేశాఖకు రూ.2242 కోట్ల అదనపు ఆదాయం

**న్యూఢిల్లీ, మే 2:** వయోవృద్ధులకు కల్పించిన రాయితీలు తొలగించడం వల్ల రైల్వేశాఖకు 2022..23 ఆర్థిక సంవత్సరంలో రూ.2242 కోట్లు అదనంగా సమకూరిందని అధికారులు పేర్కొన్నారు. దేశంలోకి కరోనా మహమ్మారి ప్రవేశించిన అనంతరం 2020 మార్చి నుంచి వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లకు గతంలో కల్పించిన రాయితీలను రైల్వేశాఖ రద్దు చేసింది.


**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
OPERATION CIRCLE : RAJAMAHENDRAVARAM
**e-TENDER NOTICE NO. 03 /2023-24 of SE/O/RMV**
e-tender is invited from the registered 33KV 'A' Grade electrical license Contractors in APEPDCL for "Franchising of total 17 No's 11KV feeders in Tribal areas of APEPDCL in Chinturu, Rampachodavaram & Rampachodavaram Rural sub-divisions of Rampachodvaram division **from Tribal Co-operative society (or) Tribal agency** by engaging of 46 Nos. qualified persons on work contract basis for attending Operation and Maintenance of 11KV franchising feeders for the period from 01-06-2023 to 31-03-2024 (10 Months)". For downloading detailed Tender Notice explore web site **www.apeasternpower.com** / **www.eprocurement.gov.in** or contact office of the Superintending Engineer, Operation, Rajamahendravaram. Last date for receipt of Tenders is **16-05-2023 at 13-00 Hrs.**
Ph : 9490610003, 9490610089 Advt-25 **Superintending Engineer**



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**
**అటవీశాఖ**
సంఖ్య:338/2022-కె1. **బహిరంగ వేలము ప్రకటన** తేది: 25.04.2023
జప్తుపరిచిన/పాడైపోయిన వాహనములను 16.05.2023 తేదీన అటవీశాఖాధికారి వారి కార్యాలయము, వైకుంఠపురం, డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ డివిజన్, అమలాపురం నందు మ.3.30గం. టెండర్-కమ్-బహిరంగ వేలము జరుపబడును. వాహనముల వివరములు: Van No.WB 25F 0542. టెండరు ఫారములు తేదీ: 15.05.2023 సా.5 గం.ల వరకు అమ్మబడును. ఫోన్ నెం. 9440810493.
సం/-. జిల్లా అటవీశాఖాధికారి, డా.బి.ఆర్.అంబేడ్కర్, కోనసీమ డివిజన్, అమలాపురం.
DIPR.No. 9347/CL/Advt/1/1/2022-23 తేదీ: 02.05.2023

ఆట

# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ టీమిండియా



**న్యూఢిల్లీ:** ఐసిసి తాజాగా ప్రకటించిన టెస్టు ర్యాంకింగ్స్ లో టీమిండియా నంబర్‌వన్‌స్థానంలోనిలిచింది. ఆస్ట్రేలియాను వెనక్కినెట్టిన భారత్‌అగ్రస్థానం సొంతంచేసుకుంది. మంగళవారం ఐసిసి ప్రకటించిన ర్యాంకింగ్స్ ప్రకారం రోహిత్‌సేన ఖాతాలో 121 రేటింగ్‌పాయింట్లు ఉండగా ప్యాట్‌కమిన్స్ టీమ్ 116 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయింది. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత్ 2:1 తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపొందిన సంగతి తెలిసిందే. ఈ విజయంతో రోహిత్‌సేన డబ్ల్యుటిసి ఫైనల్‌కు అర్హత సాధించడంతోపాటు ఆసీస్‌ను వెనక్కినెట్టి టెస్టుల్లో నంబర్‌వన్‌గా నిలిచింది. 2021:23 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఆస్ట్రేలియా తొలిస్థానంలో ఉండగా భారత్ రెండోస్థానంలో నిలిచింది. దీనితో వరుసగా రెండోసారి డబ్ల్యుటిసి ఫైనల్‌కు టీమిండియా అర్హత సాధించింది. తొలతి డబ్ల్యుటిసి ఫైనల్‌లో కోహ్లినాయకత్వంలోని భారత్‌న్యూజిలాండ్‌చేతిలతో ఓడిన సంగతి తెలిసిందే. జూన్ ఏడు 11 తేదీలమధ్య లండన్‌లోని ఓవల్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్ జరగనున్నది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే 2013 తర్వాత తొలిసారిగా ఐసిసిట్రోఫీని భారత్‌సొంతంచేసుకుంటుంది. తాజాగా ఐసిసి విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో టి20ల్లోనూ టీమిండియానే అగ్రస్థానంలో ఉంది. భారత్ ఖాతాలో 267 రేటింగ్ పాయింట్లు ఉండగా 2021లో టి20 ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్‌ఖాతాలో 259 పాయింట్లు ఉన్నాయి. ఇకవన్డేర్యాంకింగ్స్ పరంగాచూస్తే టీమిండియా మూడోస్థానంలో ఉంది. 113 పాయింట్లతో ఆస్ట్రేలియా మొదటిస్థానంలో ఉండగా రెండుమూడుస్థానాల్లో ఉన్న న్యూజిలాండ్‌భారత్ ఖాతాల్లోను 113 పాయింట్లే ఉన్నాయి. ఆటగాళ్లపరంగాచూస్తే నంబర్‌వన్ టి20 బ్యాటర్‌గా సూర్యకుమార్‌యాదవ ఉంటే నంబర్‌వన్ టెస్ట్ బౌలర్‌గా రవిచంద్రనన అశ్విన్, నంబర్‌వన్ టెస్ట్ ఆల్‌రౌండర్‌గా రవీంద్రజడేజాలున్నారు. టెస్టు ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా తర్వాతస్థానంలో అశ్విన్ ఉండగా నాలుగోస్థానంలో అక్షర్‌పటేల్ ఉన్నాడు. ఐసిసి టెస్ట్ బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టాప్10లో నలుగురు ఆసీస్ ఆటగాల్లున్నారు. లబుషానే నంబర్‌వన్‌లో ఉంటే స్టీవ్‌స్మిత్‌మూడోస్థానంలోను, ట్రావిస్ హెడ్ ఆరోస్థానంలోను, ఉస్మాన్‌ఖవాజా ఏడోస్థానంలోను ఉన్నారు. భారత్‌నుంచి రిషబ్‌పంత్‌మాత్రమే టాప్10లో ఉండగా రోహిత్ 12వ స్థానంలోను, కోహ్లి 13వ స్థానంలోను ఉన్నారు. టెస్ట్ స్పెషలిస్ట్ ఛతేశ్వర్‌పుజారా 25వ స్థానంలోను, జడేజా 39వ స్థానంలోను ఉన్నారు. రహానే 47, గిల్ 48వ స్థానాల్లో నిలిచారు.

## డేవిడ్ విల్లేకు కేదార్ జాదవ్ రీప్లేస్‌మెంట్!



**బెంగళూరు:** గాయం కారణంగా ఐపిఎల్‌నుంచి నిష్క్రమించి ఇగ్లండ్‌కు వెళ్లిపోయిన డేవిడ్ విల్లేస్థానంలో ఆర్సీబీ రీప్లేస్‌మెంట్‌గా కేదార్‌జాదవ్‌ను జట్టులోకి తీసుకుంది. టీమిండియా ఆల్‌రౌండర్ కేదార్‌జాదవ్‌ను తీసుకున్నట్లు ఆర్సీబీ ప్రకటించింది. బెంగళూరు తరపున 17 మ్యాచ్‌ల్లో కేదార్ ఆడిన అనుభవం ఉంది. 2016,2017సీజన్‌లలో ఆర్సీబీకే ఆడాడు. 2010లో ఐపిఎల్‌లోకి అడుగుపెట్టిన కేదార్ జాదవ్ సీఎస్కే, ఢిల్లీకేపిటల్స్, కొచ్చి టస్కర్స్, సన్‌రైజర్స్ జట్లకు ఆడాడు. 2022 వేలంలో జాదవ్‌ను ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. అన్‌సోల్డ్‌గా మిగిలాడు. విల్లేస్థానంలో కేదార్‌ను ఆర్సీబీ తీసుకోవడం తెలివైన నిర్ణయం. మిడిలార్డర్ బలహీనంగా ఉన్న స్థానాన్ని కేదార్ భర్తీచేస్తాడని అంచనా.



# కోహ్లి గంభీర్‌ల వాగ్వాదానికి సిరాజ్ బీజం!

**లక్నో:** ఐపిఎల్ 16వ సీజన్‌లో లక్నోసూపర్‌జెయింట్స్ ఆర్సీబీలమధ్య జరిగిన మ్యాచ్ వార్తల్లో నిలిచింది. సోమవారం మాచ్‌తర్వాత అర్థరాత్రినుంచి కోహ్లి గంభీర్‌ల వాగ్వాదం క్రికెట్‌ను కుదిపేస్తోంది. ఏ ఇద్దరు మాట్లాడుకున్నా ఈ అంశమే ప్రస్తావనకు వస్తోంది. నవీన్ ఉల్‌హక్ కారణంగా కోహ్లి గంభీర్‌లు గొడవపడ్డారన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే అసలు ఈ గొడవకు మూలకారణం వేరే ఉంది. మహ్మద్‌సిరాజ్‌పేరు ముందు బయటికి వచ్చింది. మ్యాచ్‌లో ఘర్షణ సిరాజ్‌తోనే ప్రారంభం అయింది. లక్నో బ్యాటింగ్ 17వ ఓవర్‌లో ఈపోరు ప్రారంభం అయింది. క్రీజులో అమిత్‌మిశ్రా, నవీన్‌ఉల్‌హక్‌ఉన్నారు. 16 ఓవర్లు ముగిసి ఎనిమిది వికెట్లనష్టానికి 79 పరుగులుచేసింది. 17వ ఓవర్‌వేసేందుకు మహ్మద్ సిరాజ్ వచ్చాడు. ఓవర్ తొలి ఐదు బంతుల్లో సిరాజ్ ఎనిమిది పరుగులిచ్చాడు. చివరి బంతికి ఫ్రీ హిట్ అయింది. ఫ్రీహిట్‌ను ఎదుర్కొనడంలో నవీన్ విఫలం కావడంతో అది డాట్‌బాల్ అయింద.ఇ సిరాజ్ బంతిని అందుకుని నవీన్‌వైపుచూసాడు. అంతేకాకుండా నవీన్‌క్రీజులో ఉన్నా బంతిని వికెట్‌కి విసిరాడు. ఇక్కడే నవీన్‌సిరాజ్‌లమధ్య వాగ్వాదం జరిగింది. అసలు ఇక్కడే బీజం పడింది. తర్వాత కోహ్లిజోక్యంచేసుకోడంతో గొడవ పెద్దదయింది. మధ్యలో మిశ్రా వచ్చి కోహ్లిని శాంతిపంచేసే ప్రయత్నంచేసాడు. కానీ కోహ్లి మిశ్రాపై విరుచుకుపడ్డాడు. తర్వాత అంపైర్‌కు వివరిస్తుండగా కోహ్లి సహనం కోల్పోయాడు. చివరిలో కోహ్లి తన షూడస్ట్‌ని నవీన్‌కి చూపించాడు. తర్వాతనుంచి ఇక రాద్ధాంతం అయింది. దీన్నిబట్టి గొడవకు సూత్రధారి సిరాజ్ అని తేల్చేసారు.

## వారిద్దరికీ భారీ జరిమానా!

**లక్నో:** ఆర్సీబీ లక్నో జట్లమధ్య జరిగినమ్యాచ్‌లోచోటుచేసుకున్న ఘటనలు క్రికెట్ అభిమానులను షాక్‌కు గురిచేసాయి. ముందురోజు రాత్రి మ్యాచ్‌ముగిసాక కోహ్లి లక్నో మెంటార్ గౌతమ్ గంభీర్ మధ్య తీవ్ర వాగ్వాదంజరిగింది. మైదానంలోనే ఇద్దరూ ఘర్షణపడగా ఇరుజట్ల ఆటగాళ్లు సిబ్బంది వారిని విడదీశారు. ఘటనకుగాను కోహ్లి గంభీర్‌కు భారీ జరిమానా పడింది. ఐపిఎల్‌ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఇబిసిసిఐ ఇద్దరికీ మ్యాచ్‌ఫీజులో 100శాతం కోతవిధించింది. ఇద్దరూ ఐపిఎల్ నియమావళి 2.21 అధికరణంకింద రెండోస్థాయి తప్పిదానికి పాల్పడ్డారని ఐపిఎల్ ఒక ప్రకటన విడుదలచేసింది. ఇద్దరితోపాటు లక్నో బౌలర్ నవీన్ ఉల్ హక్‌కు కూడా జరిమానా విధించింది. లెవల్‌వన్ తప్పిదానికి పాల్పడినందుకుగాను నవీన్‌కు మ్యాచ్‌పీజులో 50శాతం కోతవిధించారు. అసలు మ్యాచ్‌లో కోహ్లి గంభీర్‌మధ్య వాగ్వాదానికి కారణం ఒకటే. గతనెల 10న బెంగళూరు జట్టును సొంతగడ్డపై లక్నోజట్టు ఓడించినపుడు స్టేడియంలో బెంగళూరు ఫాన్స్‌వూపుచూస్తూ లక్నో మెంటార్ గంభీర్ నోటికి తాళాలు వేసుకోవాలనిసంజ్ఞులుచేసాడు. అదిమనసులోపెట్టుకున్న కోహ్లి లక్నో గడ్డపై ఎల్ఎస్‌జితో గెలుపు బాటలో సాగుతుండగా రెచ్చిపోయాడు. కృనాల్‌క్యాచ్‌ను అందుకున్నపుడు గంభీర్‌లా చేయకూడదని సూచిస్తూ ముద్దుపెడుతున్నట్లు సంజ్ఞచేయడమేకాక వికెట్‌పడ్డప్రతిసారి సంబరాలను పతాకస్థాయికి తీసుకెళ్లాడు. మ్యాచ్ ముగిసాక కోహ్లి గంభీర్‌లమధ్య తీవ్ర వాగ్వాదం జరగ్గా ఇరుజట్ల ఆటగాళ్లు సిబ్బంది వారిని విడదీసారు. అనంతరం రాహుల్‌వచ్చి కోహ్లితోమాట్లాడాడు.

### కోహ్లితో ఆఫ్గన్ క్రికెటర్

# సై అంటే సై!

**ముంబయి:** విరాట్ కోహ్లితో సైఅంటే సై అంటున్న ఈ ఆఫ్ఘన్ క్రికెటర్ నిన్నమొన్నటివరకూ ఎవ్వరికీ తెలియదు. నవీన్ ఉల్ హక్ లక్నోలో జరిగిన మ్యాచ్‌లో కోహ్లితో సై అనడంతో ఇపుడు వెలుగులోకి వచ్చాడు. కోహ్లి నవీన్‌లమధ్య గ్రౌండ్‌లో రెండుసార్లు వాగ్వాదంచోటుచేసుకుంది. లక్నో బ్యాటింగ్‌చేస్తుండగా ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో తొలిసారి ఇద్దరూ ఒకరికళ్లలోకి మరొకరు సూటిగాచూసుకున్నారు. ఇన్నింగ్స 17వ ఓవర్‌లో తొలిసారి ఇద్దరూ ఒకరి కళ్లలోకి మరొకరు సూటిగాచూసుకున్నారు. ఆర్సీబీ గెలిచాక ఆటగాళ్లు షేక్‌హ్యాండ్స్ ఇచ్చుకునే టైమ్‌లో మరోసారి ఇద్దరిమధ్య గొడవజరిగింది. తర్వాత కెఎల్‌రాహుల్ కోహ్లితో మాట్లాడుతూ ఇటురా మాట్లాడదాం అని నవీన్‌ను పిలవగా ఆతడు తల అడ్డంగా ఊపుతూ వాటర్ బాటిల్‌తో అక్కడినుంచి వెళ్లిపోయాడు. మైదానం వీడిన తర్వాత నవీన్ ఇన్‌స్టాలో కోహ్లిపై సెటైర్లువేసాడు. నీకేది అర్హత ఉందో దాన్నే పొందుతావ్ అది అలాగే ఉంటుంది అలాగే సాగుతుంది అని నవీన్ తన స్టోరీలో రాసాడు. సలహా తీసుకోడానికి ఎదుటి వ్యక్తులను గౌరవించేందుకు నేనెప్పుడూ సిద్ధం క్రికెట్ జెంటిల్మన్‌గేమ్. ఎవరైనా మీరంతా నాకాలి కింద ఉన్నారు అక్కడే ఉంటారంటే నాగురించేకాకుండా నావాళ్లగురించే మాట్లాడుతుంటే గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని అంటూ అంతకుముందు ఇన్‌స్టాస్టోరీపెట్టిననవీన్ తర్వాత డిలీట్‌చేసాడు. మరోపక్క కోహ్లి ఫ్యాన్స్ నవీన్‌పై అగ్రహం వ్యక్తంచేస్తూ మా అన్న చేసిన సెంచరీలంత లేదు నీ అనుభవం అంటూ పోస్టులు పెడుతున్నారు.

## మూడుసార్లు గోల్డెన్ డకౌట్ ఫిల్‌సాల్ట్‌కే సొంతం!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్‌కు ఏదీ కలిసిరావడం లేదు టాస్ గెలిచి మొదట బౌలింగ్‌ఎంచుకున్నా బ్యాటింగ్ ఎంచుకున్నా ఫలితం ప్రతికూలంగానే వస్తోంది. మంగళవారం గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు అనూహ్యషాక్ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఇన్నింగ్స్ తొలతి బంతికే ఔట్ అయ్యాడు. షమీ వేసిన ఇన్నింగ్స్ తొలతి ఓవర్ తొలి బంతిని కవర్స్‌దిశగా ఆడాడు. అక్కడే ఉన్న మిల్లర్ డైవ్‌చేసి అద్భుతంగా క్యాచ్‌తీసుకున్నాడు. దీనితో సాల్ట్ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. ఈక్రమంలో సాల్ట్ సీజన్‌లో అత్యంత చెత్తరికార్డునమోదుచేసాడు. ఇన్నింగ్స్ తొలిబంతికే గోల్డెన్ డకౌట్ అయిన మూడో ఆటగాడిగానిలిచాడు. అంతకుముందుఎస్‌ఆర్‌హెచ్‌తోమ్యాచ్‌లో ప్రబ్‌సిమ్రన్‌సింగ్; రాజస్థాన్‌రాయల్స్‌తోమ్యాచ్‌లో కోహ్లి గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగారు. కాగా ఫిల్‌సాల్ట్ తాను ఆడిన చివరి ఐదు మ్యాచ్‌ల్లో మూడు సార్లు గోల్డెన్‌డక్ అయ్యాడు. బంగ్లాదేశ్‌తో ఒక అంతర్జాతీయ టి20 ఒకటికాగా ఎస్‌ఆర్‌హెచ్‌తో రెండోసారి గోల్డెన్‌డక్ కాగా మూడోసారి గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ డక్‌ఔట్ అయ్యాడు. ఇంత దారుణంగా ఆడుతున్నా ఆతనికి అవకాశాలెందుకుఇస్తున్నారని ఫ్యాన్స్ మండిపడుతూ ఇలాంటిప్లేయర్ మనకు అవసరమా అని పేర్కొన్నాడు.

# వాణిజ్యం

## సెన్సెక్స్, నిఫ్టీలకు ఆర్థిక ఫలితాల బూస్ట్

### లాభాల్లో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు

**ముంబై, మే 2:** స్టాక్ మార్కెట్ల కీలక సూచీలు స్వల్పలాభాలతో ముగిసాయి. నిఫ్టీ 18,150 స్థాయికి దిగువన ముగిసింది. మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, ఐటి సూచీలు ముందుకు కదిలాయి. ఫార్మా, ఎఫ్ఎంసిజి, రియాల్టీ స్టాక్స్ క్షీణించాయి. మార్కెట్లు ముగిసే నాటికి గణాంకాల ప్రకారం ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ ఎనిమిదో సారి కూడా లాభాల్లోనే ముగిసింది. 242.27 పాయింట్లు లాభపడి 61,354.71 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచి 82.65 పాయింట్ల ఎగువన అంటే 18,147.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచి 0.74శాతం స్మాల్‌క్యాప్ సూచి 0.63శాతం క్షీణించింది. మార్కెట్ల ధోరణులు కొంత పటిష్టంగానే కనిపించాయి. బిఎస్‌ఇలో 2117 షేర్లు పెరిగితే 1515 షేర్లు క్షీణించాయి. మరో 184 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఎన్ఎస్‌ఇలో భారత్ వోలటాలిటీ సూచి విక్స్ 8.67శాతం పెరిగి 11.90శాతానికి పెరిగింది. ఒఎన్‌జిసి 3.43శాతం పెరిగింది. ఆయిల్ ఇండియా 1.16శాతం పెరిగితే రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.82శాతం పెరిగింది. ప్రభుత్వం ముడిచమురుపై టన్నుకు 4100కు తగ్గించడంతో కొంతమేర షేర్లు పెరిగాయి. ప్రభుత్వం విడ్‌ఫాల్ పన్ను పెట్రోలు, డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌నుపూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇక బ్యాంకింగ్ రంగంలో కోటక్ మహీంద్రా బ్యాంకు 1.02శాతం క్షీణించింది. అల్ట్రాటెక్ సిమెంట్ 1.28శాతం క్షీణించింది. అదానీ గ్రీన్ ఎనర్జీ 2.78శాతం, ఎస్‌బిఐ కార్డ్స్ పేమెంట్స్ సర్వీసెస్ 1.32శాతం చొప్పున పెరిగాయి. రైల్ వికాస్ నిగమ్ 10శాతం ఎగువన స్థిరపడింది. ఐడిఎఫ్‌సి బ్యాంకు 3.65శాతం పెరిగింది. ఐడిబిఐ బ్యాంకు కూడా 0.40 శాతం చొప్పున పెరిగాయి. ఎల్‌అండ్‌టి ఫైనాన్స్ హోల్డింగ్స్ 0.24శాతం లాభపడింది. గ్లోబల్ మార్కెట్ల పరంగాచూస్తే యూరోప్ మార్కెట్లు క్షీణిస్తే ఆసియా మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఇన్వెస్టర్లు అమెరికా ఫెడ్‌రిజర్వు తాజా మానిటరీ పాలసీ సమావేశం వివరాల కోసం ఎదురుచూసారు. యూరోజోన్‌లో ద్రవ్యోల్బణం గతనెలలో ఏడు శాతంగా ఉంది.



## ఉద్యోగులకు బదులుగా కృత్రిమ మేధ: ఐబిఎం!

**ముంబై, మే 2:** ఇన్నాళ్లుగా టెక్కీలు కట్టుకున్న కలల మేడలు కూలిపోయే సమయం ఆసన్నమైనట్లు కనిపిస్తోంది. తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించొచ్చని ఈ రంగంపై యువత ఎక్కువగా ఇన్నాళ్లు మొగ్గుచూపుతూ వ్చరు. కానీ ఇప్పుడు వారి కలలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవిరి చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీలు ఎక్కువగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగానికి మారుతున్నాయి. దీంతో సాంప్రదాయ టెక్ ఉద్యోగాలకు ఎసరు తప్పదని తెలుస్తోంది. మరోవైపు కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకునేందుకు కూడా ఈ ఆప్షన్లను ఎంచుకుంటున్నాయి. ఈ క్రమంలో అమెరికా టెక్ దిగ్గజం ఐబిఎం సంచలన నిర్ణయం తీసుకుంది. రానున్న సంవత్సరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో భర్తీ చేయవచ్చని భావిస్తున్న ఉద్యోగాల కోసం నియామకాలను నిలిపివేయాలని చూస్తోంది. ఈ ఉద్యోగాల నియామకాలను నిలిపివేయాలని భావిస్తున్నట్లు ఐబిఎం సిఇఒ వెల్లడించారు. ఇందులో భాగంగా హ్యూమన్ రిసోర్సెస్ వంటి బ్యాక్-ఆఫీస్ ఫంక్షన్లలో రిక్రూట్‌మెంట్స్ నిలిపివేయడం లేదా నెమ్మదిస్తాయని ఆయన వెల్లడించారు. నాన్ కస్టమర్ ఫేసింగ్ రోల్స్ కింద దాదాపు 26వేల మంది పనిచేస్తున్నట్లు సిఇఒ వెల్లడించారు. రానున్న ఐదేళ్ల కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ ద్వారా దాదాపు 7,800 ఉద్యోగాలు పోతాయని చెప్పకనే చెప్పారు. ప్రస్తుతం ఐబిఎం సంస్థ 2,60,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది. గత యేడాది కంటే ఇప్పుడు టాలెంటెడ్ ఉద్యోగుల లభ్యత మార్కెట్లో సులభతరమైందని కూడా ఆయన వెల్లడించారు.



## 7% పెరిగిన ఇళ్ల ధరలు!

**న్యూఢిల్లీ, మే 2:** దేశంలోని ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ముడిసరుకులు, కార్మికుల ఖర్చులు అధికం కావడం, కొవిడ్ తర్వాత ఇళ్ల కొనుగోళ్లకు ఊపందుకున్న డిమాండ్, ప్రభుత్వం ఈ యేడాది మార్చిలో ప్రభుత్వ సబ్సిడీ పథకాలను నిలిపివేయడం వంటి కారణాలతో ఈ యేడాది తొలి త్రైమాసికంలో ప్రధాన మార్కెట్లలోని ఇళ్ల ధరలు సగటున 7 శాతం పెరిగాయని ఒక నివేదిక తెలిపింది. అత్యధికంగా బెంగళూరులో ప్రాపర్టీల సగటు ధర పెరుగుదల గతేడాది కంటే 10శాతం పెరిగిందని, దీని తర్వాత పుణెలో 8శాతం, అహ్మదాబాద్‌లో 7శాతం పెరిగాయి. ఇప్పటికీ స్థిరాస్తి రంగం దీర్ఘకాలిక అత్యుత్తమ రాబడిని అందించే పెట్టుబడి సాధనంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, పెట్టుబడిదారులు, సొంత ఇళ్లను కొనేవారు మంచి సమయంగా భావించడం వల్లే ధరలు పుంజుకుంటున్నాయని కూడా ఆ నివేదిక తెలిపింది. తాజాగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్ల పెంపు విషయంలో విరామం తీసుకున్నప్పటికీ, ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలోనే ఉంది.తదుపరి సమావేశంలో ఆర్‌బిఐ మళ్లీ వడ్డీరేట్లు పెంచవచ్చు. దానివల్ల పెరిగే రుణ ఖర్చుల కారణంగా వినియోగదారులకు గృహ రుణాలు మరింత భారం కానున్నాయి. యేడాది ప్రాతిపదికన మిగిలిన ప్రధాన నగరాలైన ఢిల్లీ-ఎన్‌సిఆర్, కోల్‌కతాల్లో సగటున 6శాతం పెరిగాయని నివేదిక పేర్కొంది.



## రూ.14 లక్షల కోట్లకు పైబడిన యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, మే 2:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) లావాదేవీలు ఏప్రిల్‌లో రికార్డుస్థాయిలో 890 కోట్లకు చేరాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) వెల్లడించింది. ఈ లావాదేవీల విలువ రూ.14.07 లక్షల కోట్లని తెలిపింది. అంతకుముందు మార్చిలో విలువపరంగా రూ.14.05 లక్షల కోట్లు, సంఖ్యాపరంగా 870 కోట్లుగా నమోదయ్యాయి. వార్షిక ప్రాతిపదికన 2022, ఏప్రిల్‌తోత పోలిస్తే లావాదేవీలు సంఖ్యాపరంగా 59శాతం, విలువ పరంగా 44శాతం పెరిగాయి. గతేడా ది ఇదే నెలలో 558 కోట్ల లావా దేవీలు జరగ్గా, విలువపరంగా రూ.9.8 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది చివర్లో లావాదేవీలు ఊపందుకోవడం, ముఖ్యంగా పెట్టుబడులు, చిన్న మొత్తం కొనుగోళ్లు, ఆన్‌లైన్ చెల్లింపులు ఊపందుకోవడం వంటి అంశాలు యుపిఐ లావాదేవీల వృద్ధికి కారణమని ఎన్‌పిసిఐ వెల్లడించింది. గతంలో కంటే ఏప్రిల్ నెలలో డిజిటల్ చెల్లింపులుపెరిగినప్పటికీ, 2022 మార్చి కంటే ఐఎంపిఎస్ సేవలు స్వల్పంగా తగ్గాయి. గతేడాది మార్చిలో 49.7 కోట్ల లావాదేవీలతో రూ.5.46 లక్షల కోట్ల ఐఎంపిఎస్ చెల్లింపులు జరిగాయి. గత నెలలో 49.6 కోట్ల లావాదేవీలతో రూ.5.21 లక్షల కోట్ల ఐఎంపిఎస్ చెల్లింపులు నమోదైనట్లు ఎన్‌పిసిఐ పేర్కొంది.



## యుఎఇకి భారత్ ఎగుమతులు రూ.4 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, మే 2:** రానున్న రోజుల్లో భారత్-యుఎఇ మధ్య వాణిజ్యం మరింత బలోపేతమవుతుందని ప్రభుత్వ ఉన్నతాధికారి తెలిపారు. యుఎఇకి భారత ఎగుమతులు 2026-27 కల్లా 31.3 బిలియన్ డాలర్ల అంటే సుమారు రూ.2.56 లక్షల కోట్ల నుంచి 50బిలియన్ డాలర్లు అంటే రూ.4.08 లక్షల కోట్లకు చేరుకుంటాయని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ చెప్పారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా ఇది సాధ్యమేనని ఆయన పేర్కొన్నారు. గతేడాది మే 1న వాణిజ్య ఒప్పందం అమల్లోకి వచ్చినతర్వాత భారత్, యుఎఇల మధ్య వాణిజ్యం గణనీయంగా వృద్ధి చెందిందని సునీల్ స్పష్టం చేశారు. ఈయేడాది మార్చితో ముగిసిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి యుఎఇకి ఎగుమతులు 11.8 శాతం పెరిగి రూ.2.5 లక్షల కోట్లకు చేరుకుంది. అలాగే దిగుమతులు 18.8 శాతం వృద్ధి చెంది రూ.4.35 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2022లో అమలైన భారత్-యుఎఇ మధ్య వాణిజ్య ఒప్పందం ఈవృద్ధిని అత్యంత ప్రభావితంచేసిందని వెల్లడించారు.

## ఆర్థిక మాంద్యం తప్పదు: ఎలాన్‌మస్క్

**వాషింగ్టన్, మే 2:** అగ్రరాజ్యం అమెరికాలో వరుస బ్యాంకుల సంక్షోభం ప్రపంచాన్ని మరింత గడ్డు పరిస్థితుల్లోకి నెట్టివేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నిన్న, మొన్నటి వరకు ఆయా దిగ్గజ కంపెనీలు ఖర్చులు తగ్గించు కోవడానికి లేఆఫ్‌లు అంటూ ఉద్యోగులను తొలగిస్తూ మాంద్య సంకేతాలు పంపించాయి. కానీ ఇప్పుడు దాని కంటే ముందు అంతర్జాతీయంగా బ్యాంకింగ్ రంగం తీవ్ర ఒడుదుడుకులకు లోను కానున్నట్లు కూడా సమాచారం. బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆర్థిక మాంద్యం గురించి చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ మరింతగా వడ్డీరెట్లు పెంచుతుండడం తీవ్రమైన మాంద్యంను ప్రేరేపిస్తుందన్నారు. అందుకు సంకేతాలు కూడా కనిపిస్తున్నాయని ట్వీట్ చేశారు. దీనిపై యుఎస్ ట్రెజరీ మాజీ సెక్రటరీ లారెన్స్ సమ్మర్ స్పందించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఫెడ్ ఇదే చర్యలను కొనసాగిస్తే, మందగమనం వచ్చేఅవకాశం ఉందని పేర్కొన్నారు. వచ్చే యేడాదిలోపు ఎప్పుడైనా ఈ పరిస్థితి ఎదుర్కోవచ్చని భావిస్తున్నట్లు చెప్పారు. అందుకు 70శాతం ఛాన్స్ ఉందని వెల్లడించారు. "ఫెడ్ డేటా చాలా వెనుకబడి ఉంది. తేలికపాటి మాంద్యం ఇప్పటికే కొనసాగుతోంది. ఇది కేవలం ఒక్క సిలికాన్ వ్యాలీ బ్యాంకు కుప్పకూలడంతో మాత్రమే ఆగిపోదు. పరిశ్రమ దిగ్గజం క్రెడిట్ సూయిస్ కూడా సంక్షోభంలోకి జారుకుంది. దేశవ్యాప్తంగా పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి. మరిన్ని ఆర్థిక సంస్థలకు ముందు పొంచి ఉంది. ఇంకా రేట్లను పెంచడం తీవ్ర మాంద్యాన్ని ప్రేరేపిస్తుంది. నా మాటలను గుర్తుంచుకోండి" అని సమ్మర్ ట్వీట్‌కు ప్రతిగా మస్క్ స్పందించారు. ప్రస్తుత పరిస్థితులకు సంబంధించిన డేటా కాకుండా ఇప్పటికే ముగిసిన సమాచారాన్ని ఫెడ్ వినియోగించడం సరికాదని మస్క్ అభిప్రాయపడ్డారు. రేట్ల పెంపును నిర్ణయించడానికి ఫెడ్ ఉపయోగించే లెక్కలు కూడా ఇదే తరహాలోనివి. అంటే మార్చి నుంచి వచ్చే డేటా ఆధారంగా మేలో వడ్డీ రేట్లను ఫెడ్ పెంచాలని నిర్ణయించుకుంటే, ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల కంటే చాలా వెనుకబడి ఉన్నారని మస్క్ చెప్పినది నిజమే.



## ఆటోమేషన్‌తో తగ్గనున్న కొలువులు: డబ్ల్యూఇఎఫ్!

**న్యూఢిల్లీ, మే 2:** శతాబ్దానికి ఒకసారి వచ్చే మహమ్మారి, ఆటోమేషన్ వంటి పరిణామాల కారణంగా రానున్న ఉద్యోగాల తీరు గణనీయంగా మార్పులకు లోనవుతోందని ఓ నివేదిక అభిప్రాయపడింది. రాబోయే ఐదేళ్ల వరకు ఈ మార్పు కొనసాగుతుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఇఎఫ్) తెలిపింది. ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్-2023 పేరుతో రూపొందించిన నివేదిక ప్రకారం, వేగంగా జరుగుతున్న ఈ మార్పుల వల్ల మొత్తం ఉద్యోగాల కల్పన తగ్గనుంది. వచ్చే ఐదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా 23 శాతం ఉద్యోగాలు మారనున్నాయి. భారత్‌లో ఇది 22 శాతంగా ఉంటుందని నివేదిక వెల్లడించింది. 2023-2027 మధ్య కాలంలోసుమారు 6.9కోట్ల కొత్త ఉద్యోగాల సృష్టి జరగనుండగా, అదే సమయంలో ఇప్పుడున్న ఉద్యోగాల్లో 8.3కోట్ల ఉద్యోగాలు కనుమరుగవుతాయనిఅంచనా. ప్రధానంగా ఉద్యోగాల మార్పునకు గ్రీన్ ఎనర్జీ, ఎఐ, మెషిన్‌లెర్నింగ్, సరఫరా వ్యవస్థ స్థానికీకరణ, పర్యావరణ, సామాజిక, పాలనపరమైన అంశాలు దోహదపడనున్నాయి. మరోవైపు ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి నెమ్మదించడం, సరఫరా సమస్యలు ప్రధానంగా ఉండనున్నాయి. అత్యాధునిక సాంకేతికత, డిజిటలీకరణ ద్వారా ఎఐ, మెషిన్ లెర్నింగ్, డేటా విభాగాల్లో ఉద్యోగాలకు అవకాశాలు ఎక్కువగా ఉండనున్నాయి. దీనివల్ల దీర్ఘకాలంలో ఉద్యోగాల కల్పన మరింత మెరుగ్గా ఉంటుందని నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.